జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 30, ఏప్రిల్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



## బీజేపీ-జగన్..
# 'ధర్మ' పరి'రక్షణ'!

- కూటమిలో 'ధర్మారెడ్డి' కుంపటి
- టీటీడీ జేఈఓ ధర్మారెడ్డి డిప్యుటేషన్ పొడిగింపు
- వచ్చే నెల 11తో ముగియనున్న గడువు
- ధర్మారెడ్డి డిప్యుటేషన్ పొడిగించాలని కోరిన జగన్
- జగన్ అభ్యర్ధనను ఆగమేఘాలపై మన్నించిన కేంద్రం
- ధర్మారెడ్డిని బదిలీ చేయాలన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, భానుప్రకాష్‌రెడ్డి
- ఇప్పటికే ధర్మారెడ్డిపై కూటమి ఆరోపణల వర్షం
- అయినా ఖాయరు చేయని బీజేపీ సర్కారు
- బీజేపీ-వైసీపీ బంధం బట్టబయలు
- కూటమి ఏర్పాటు ఉత్తుత్తిదేనా?
- అందుకే డీజీపీ, సీఎస్‌పై వేటు వేయలేదా?
- బీజేపీకి టీడీపీ-జనసేన ఓట్లు బదిలీ అవుతాయా?
- బీజేపీ పక్షపాతంపై టీడీపీ-జనసేన అసంతృప్తి
- కూటమిలో ధర్మారెడ్డి 'డిప్యుటేషన్' కల్లోలంద







(మార్తి సుబ్రహ్మణ్యం)

- జగన్ ఒత్తిడి చేసినందుకే రఘురామకృష్ణంరాజుకు నర్సాపురం ఎంపీ టికెట్ ఇవ్వలేదట
- ఇది మొన్నటివరకూ వినిపించిన అనుమానాలు.
- ఎన్డీయే కూటమి ఉన్నప్పటికీ డీజీపీ-సీఎస్‌ను మార్చాలన్న ఫిర్యాదుపై ఈసీ ఎందుకు స్పందించడం లేదు?
- ఇది నిన్నటివరకూ జనంలో వినిపించిన అనుమానాలు
- టీటీడీ జేఈఓ ధర్మారెడ్డి డెప్యుటేషన్ పొగిడించవద్దని కూటమి స్వయంగా కోరినా, వాటిని బేఖాతరు చేసిన కేంద్రం ఆయనకు పొడిగింపు ఎలా ఇచ్చింది?
- ఇది ఇప్పుడు సర్వత్రా వినిపిస్తున్న అనుమానాలు.

బీజేపీ కూటమిలో ఉన్నప్పటికీ జగన్ సిఫార్సులు ఎలా అమలవుతున్నాయన్న ప్రశ్నలకు.. బీజేపీ-జగన్ బంధం కొనసాగుతోందన్న అనుమానాలకు, ధర్మారెడ్డి డిప్యుటేషన్ రూపంలో మరోసారి సమాధానం దొరికింది. ఇది బీజేపీ-జగన్ 'దత్త'బంధాన్ని మరోసారి బట్టబయలుచేసింది.

నిజానికి వచ్చే నెల 14తో ధర్మారెడ్డి డిప్యుటేషన్ ముగియనుంది. కేంద్ర సర్వీసులో ఉన్న అధికారులకు సహజంగా 7 సంవత్సరాలు, ఏ రాష్ట్రంలోనయినా డెప్యుటేషన్ అవకాశం ఉంటుంది. ఆ ప్రకారంగా ధర్మారెడ్డి డెప్యుటేషన్ ఏడేళ్ల గడువు 14వ తేదీతో ముగుస్తుంది. దానితో ఆయన కేంద్ర సర్వీసుకు తిరిగి వెళ్లిపోవలసి ఉంటుంది. గతంలో వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు కూడా, ఆయన ఒకసారి రాష్ట్ర సర్వీసులో పనిచేసి తిరిగి ఢిల్లీ వెళ్లిపోయారు. జగన్ సీఎం అయిన తర్వాత మళ్లీ రాష్ట్ర సర్వీసుకు వచ్చారు.

సాధారణ అధికారులయితే ఏడేళ్ల డిప్యుటేషన్ ముగిస్తే, మూటాముల్లె సర్దుకుని వెళ్లిపోతుంటారు. మిగతా.. 2లో



## బుగ్గన అప్పుల కోసం
# ఢిల్లీలోనే ఉంటారు

- వైఎస్ఆర్సీపీకి కాలం చెల్లింది
- గతంలో ఎప్పుడైనా ఇలాంటి పిచ్చోడిని చూశామా?
- ఐదేళ్లు సచివాలయానికి వెళ్లని సీఎం దేశంలో ఎక్కడైనా ఉన్నారా.?
- రాష్ట్రంలో జగన్ ఒక ప్రాజెక్టు కట్టాడా....ఒక ఉద్యోగం ఇచ్చాడా.?
- ప్రజల డబ్బులతో రంగులు వేసిన జగన్ కు...జనం రంగుపూసి ఇంటికి పంపాలి
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ప్రజల భూములు కొట్టేసేయత్నం.
- ఆరోగ్యశ్రీకి రూ.1500 కోట్లు బకాయిలు పెట్టి...ప్రజల ఆరోగ్యం తాకట్టు
- నేనొస్తే కరెంట్ ఛార్జీలు పెరగవు...కోతలుండవ్
- అధికారంలోకి రాగానే ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ
- హంద్రీనీవా నీరు డోన్‌కు తీసుకొచ్చి తాగు, సాగునీటి సమస్య పరిష్కరిస్తా
- పిట్ట కథల మంత్రికి, కట్టు కథల సీఎంకు ఇక రాజకీయ సన్యాసమే
- బుగ్గన డోన్‌లో ఉండరు..సచివాయంలో ఉండరు...అప్పుల కోసం ఢిల్లీలోనే ఉంటారు
- డోన్ ప్రజాగళం సభలో నారా చంద్రబాబు నాయుడు

డోన్,మహానాడు: రాష్ట్రంలో వైఎస్ఆర్సీపీకి కాలం చెల్లిందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఐదేళ్లుగా సచివాలయానికి రాని సీఎం దేశంలో ఎక్కడైనా ఉన్నారా అని ప్రశ్నించారు. నంద్యాల జిల్లా, డోన్‌లో సోమవారం ప్రజాగళం సభలో చంద్రబాబు ప్రసం గించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.... "డోన్ ఎమ్మెల్యేగా సూర్యప్రకాశ్ రెడ్డిని, ఎంపీగా శబరిని గెలిపించాలి. డోన్ సభ అదిరిపోయింది...జగన్ ముఠా సీన్ మారిపోయింది. పిట్ట కథల మంత్రి, కట్టు కథల నాయకుడికి రాజకీయ సన్యాసం తప్పదు. ఇక్కడున్న మంత్రి కథలు చెప్ప డంలో ధిట్ట. ఆ మంత్రి వల్ల నియోజక వర్గం ఏమైనా మిగతా.. 10లో



## మతప్రాతిపదికన
# రిజర్వేషన్లు ఇవ్వబోం...

- ఒక వర్గానికి మేలు చేసేందుకు కాంగ్రెస్ యత్నం
- అమిత్‌షాపై కల్పిత వీడియోతో దుష్ప్రచారం చేస్తోంది
- అవినీతిపరుల కూటమి కుంభకోణాలు దేశానికి తెలుసు
- సగం మంది జైలులో.. సగం మంది బెయిలుపై ఉన్నారు
- ప్రజల ఆస్తులు లాక్కోవడమే బీఆర్ఎస్, కాంగ్రెస్ ఉద్దేశం
- తెలంగాణ అభివృద్ధికి ఎంతో పాటుపడ్డాం
- ఎన్నికల ప్రచారంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డా

కొత్తగూడెం,మహబూబాబాద్, మహానాడు

ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణలోని కొత్తగూడెం, మహబూబాబాద్‌లలో పార్టీ నిర్వహించిన బహిరంగ సభలలో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా ప్రసంగించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతిని ఎండగడుతూ ఈ రెండు పార్టీలను లక్ష్యంగా చేసుకుని మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ఎత్తిచూపారు. మూడోసారి మోదీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు తెలంగాణతో పాటు యావత్ దేశం సంకల్పించింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి మాత్రమే జరిగిందని, రెండు పార్టీల ఉద్దేశాలు సరిగా లేవని, ఇప్పుడు ప్రజల ఆస్తులను లాక్కోవడమే వారి ఉద్దేశమన్నారు. అమిత్ షా కల్పిత మిగతా.. 2లో

## పోలవరం ప్రాజెక్టు కడతామని మోసగించారు

- పదేళ్లలో ఒక్క అడుగు ముందుకు పడలేదు
- ఒక్క ఎకరాకైనా పరిహారం ఇచ్చారా..జగన్?
- ప్రత్యేక హెూదా కోసం ఏనాడ్కెనా ఉద్యమించారా..
- బహిరంగ సభలో పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి

పోలవరం, మహానాడు: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం కొయ్యలగూడెంలో సోమవారం జరిగిన బహిరంగ సభలో పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి ప్రసంగించారు. జగన్ వచ్చి ఎన్నో హామీలు ఇచ్చారు. పోలవరం ముంపు బాధితులను ఆదుకుంటామన్నారు. ఎకరాకు రూ.10 లక్షల పరిహారం ఇస్తామని చెప్పారు. ఒక్క ఎకరానికైనా ఇచ్చారా? అని ప్రశ్నించారు. ఎకరం ధర ఇప్పుడు రూ.20 లక్షలు పైనే ఉం ది. జగన్ ఇచ్చే పరిహారం సరిపోతుందా? ముంపు బాధితులకు కాలనీలు



కట్టి ఇస్తామని మోసం చేశారు. పోలవరం ప్రాజెక్టుకు కాంగ్రెస్ పార్టీ జాతీయ హెూదా ఇచ్చింది. ఈ పదేళ్లలో ప్రాజెక్ట్ ఒక్క అడుగు ముందుకు పడలేదు. బాబు, జగన్ ఇద్దరూ కలిసి రాష్ట్రాన్ని మోసం చేశా రు. ప్రత్యేక హెూదా రాకుండా రానివ్వకుండా చేశాడు. మిగతా.. 2లో



## బీజేపీని ప్రశ్నించినందుకు
# నోటీసులిస్తున్నారు...

- రిజర్వేషన్లు రద్దు చేసేందుకే మోదీ కుట్ర
- ఈ ఎన్నికలు గుజరాత్ వర్సెస్ కర్నాటక
- మోదీ ఇచ్చింది ఏమీ లేదు...ఖాళీ చెంబు తప్ప
- కర్నాటక ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

కర్నాటక, మహానాడు: బీజేపీపై పోరాటం చేసే వారికి అమిత్‌షా నోటీసులు ఇస్తున్నారు. సోషల్ మీడియాలో బీజేపీని ప్రశ్నించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రిన్కెన నాకు, గాంధీభవన్ నేతలకు ఢిల్లీ,పోలీసులు నోటీసులు ఇస్తున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా మోదీ ప్రభుత్వం ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను పంపిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఆయన సోమవారం కర్నాటక ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మోదీ విధానాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ ఎంతో పోరాటం చేస్తున్నారన్న రేవంత్ ఈ పోరాటంలో కర్నాటక నుంచి 25 మంది ఎంపీలను గెలిపించి మోదీని గద్దె దించడానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ రాష్ట్రానికి కరువు వస్తే మోదీ ఎలాంటి సహాయం చేయలేదు. మిగతా.. 8లో

### నాకు అప్పుడు సీటు ఎలా ఇచ్చావురా... సన్నాసి?

రఘురామకృష్ణంరాజు



9 లో

### ధనంజయ రెడ్డికి పార్టీ కార్యక్రమాల్లో ఏం పని..?

టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



6 లో

### ఖజానాకు ఆ 'కిక్కే' వేరప్పా!



4 లో

### తెలుగుదేశం ఆవిర్భావంతోనే మహిళా సాధికారిత

స్త్రీ శక్తి, మహిళా మిత్ర, డ్వాక్రా మహిళలతో నారా బ్రాహ్మణి



5 లో

### వైసిపి నాయకులకు తెలిసింది రౌడీయిజం, దుష్ప్రచారం!

నారా లోకేష్



8 లో

### ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ప్రజలను భయపెడుతున్న వైసీపీ

తరువాయి 3లో

### కాంగ్రెస్‌లో చేరిన గుత్తా అమిత్

తరువాయి 3లో

### ల్యాండ్ టైటిలింగ్ గురించి ..'చదువు కోని' పవన్ అబద్దాలు

తరువాయి 9లో

### తెలంగాణలో తీవ్రవాదుల పాలన

తరువాయి 3లో

### క్యాట్‌లో ఏబీ కేసు తీర్పు వాయిదా

తరువాయి 2లో

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 30, ఏప్రిల్ 2024

## నేడు పదో తరగతి పరీక్ష ఫలితాలు

హైదరాబాద్, మహానాడు:

తెలంగాణలో పదో తరగతి ఫలితాలు నేడు విడుదల కానున్నాయి. పరీక్ష పత్రాల మూల్యాంకనం, కంప్యూటీకరణ కూడా పూర్తవడంతో ఫలితాలను చేసేందుకు తెలంగాణ విద్యాశాఖ అధికారులు సిద్ధమయ్యారు. మంగళవారం ఉదయం 11 గంటలకు ఆన్‌లైన్‌లో ఫలితాలను వెల్లడించనున్నారు. ఇప్పటికే ఎన్నికల సంఘం కూడా టెన్త్ క్లాస్ ఫలితాల వెల్లడికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.



మార్చి 18 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరిగాయి. మొత్తం 5.08 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 2,7,952 మంది బాలురు కాగా, 2,50, 433 మంది బాలికలున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,676 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు.

ఓ వైపు పరీక్షలు జరుగుతుండగానే.. ఏప్రిల్ 3 నుంచి ఏప్రిల్ 13 వరకు పరీక్షా పత్రాల మూల్యాకనం 19 కేంద్రాల్లో నిర్వహించారు. అనంతరం కోడింగ్, డీ కోడింగ్ ప్రక్రియ కూడా పూర్తి చేశారు. తెలంగాణ టెన్త్ రిజల్ట్స్‌ను https://results.cgg.gov.in వెబ్‌సైట్‌పై క్లిక్ చేసి తెలుసుకోవచ్చు. విద్యార్థుల హాల్ టికెట్ నెంబర్ ఎంటర్ చేస్తే.. స్క్రీన్‌పై రిజల్ట్స్ ప్రత్యక్షం అవుతాయి. ఫలితాలతో పాటు మార్కుల మెమో కూడా ఉంటుంది. గతేడాది రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 13వ తేదీతో ముగియగా.. రిజల్ట్స్ మే 10వ తేదీన విడుదల చేశారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి 15 రోజులు ముందే పరీక్షలు పూర్తయ్యాయి.

# పెన్షన్ల పంపిణీలో ప్రభుత్వ నిర్ణయం దుర్మార్గం

**లబ్ధిదారులను బ్యాంకుల చుట్టూ తిప్పేందుకు కుట్ర**

**సీఎం, సీఎస్, సెర్ప్ సీఈఓ, సెర్ప్ ఎండీ పన్నాగం**

**33 మంది వృద్ధులను పొట్టనబెట్టుకుని శవ రాజకీయాలు**

**ఈసారి వారికేమైనా అయితే జగన్ బాధ్యత వహించాలి**

**ప్రతిపక్ష నేతలపై దాడులు జరుగుతున్న చోద్యం చూస్తున్నారు**

**రాప్తాడులో దళిత, బీసీలపై దాడులు హేయం**

**తేదేపా నాయకులు వర్ల రామయ్య, దేవినేని ఉమ ధ్వజం**

**తక్షణ చర్యలకు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు**

అమరావతి, మహానాడు:

పెన్షన్ పంపిణీ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దుర్మార్గమంటూ ఎన్నికల కమిషన్‌కు తెలుగుదేశం పార్టీ నాయకులు వర్ల రామయ్య, దేవినేని ఉమామహేశ్వరరావు సోమవారం ఫిర్యాదు చేశారు. అనంతరం మంగళగిరి పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమా వేశంలో మాట్లాడారు. జగన్‌రెడ్డికి రాజకీయ లబ్ధిచేకూర్చాలని సీఎస్ జవహర్‌రెడ్డి ఆరాటపడు తున్నారని తెలిపారు. పెన్షన్ సొమ్మును బ్యాంకులో వేసి మండుటెండల్లో వారిని బ్యాంకుల చుట్టూ తిప్పాలని సీఎం, సీఎస్, సెర్ఫ్ సీఈఓ, సెర్ఫ్ ఎండీ కుట్రపన్నారని ఫిర్యాదులో పేర్కొ న్నారు. గత నెల శవ రాజకీయాలు చేయడం కోసం 33 మంది వృద్ధులను జగన్ రెడ్డి ప్రభుత్వం పొట్టన పెట్టుకుందని, ఈసారి ఒక్క వ్యక్తి మరణించినా, దానికి పూర్తి బాధ్యత జగన్ మోహన్‌రెడ్డి వహించాలని కోరారు. ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ చేసే అవకాశమున్నా పెన్షన్‌దారులను ఇబ్బందులు పెట్టాలనే దురుద్దేశంతోనే బ్యాంకుల్లో పెన్షన్‌ను జమ వేస్తామ నడం దుర్మార్గమని, జగన్ రెడ్డికి రాజకీయ లబ్ధి చేకూర్చేందుకే సీఎస్ జవహర్ రెడ్డి ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటున్నారని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్‌కుమార్ మీనాకు ఫిర్యా దు చేసినట్లు వివరించారు. నాలుగు ఎన్డీఏ ప్రచారా వాహనాలు ధ్వంసం, రాప్తాడు నియోజకవర్గంలో ఇద్దరు దళిత నాయకులు, ఒక బీసీ నాయకుడిపై వైసీపీ నాయకుల దాడిపై కూడా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రతిపక్ష నేతలపై, ప్రచార వాహ నాలపై ఎన్ని దాడులు జరుగుతున్నా రిటర్నింగ్ అధికారులు, పోలీసులు చోద్యం చూస్తున్నారని ఆరోపించారు.



### జగన్‌కు లబ్ధి కోసమే జవహర్ రెడ్డి పనిచేస్తున్నారు : వర్ల రామయ్య

పెన్షన్‌దారుల ప్రాణాలు తీయడానికి సీఎస్ జవహర్ రెడ్డి కుట్ర పన్నారు. దుర్మార్గపు ప్రభుత్వం వల్ల పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లు వృద్ధుల జీవితాలు పడ్డాయి. 65 లక్షల పెన్షన్ దారులకు 49 లక్షల మందికి బ్యాంకుల్లో పెన్షన్ జమ వేస్తామనడం దుర్మార్గం. ఎంతమంది ప్రాణాలు పోయినా మేము పట్టిన పట్టు వీడమన్నట్లు పెన్షన్‌లు ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని మేము ఎన్నిసార్లు కోరినా జగన్‌రెడ్డికి రాజకీయ ఎన్నికల లబ్ధి చేకూర్చాలనే దుర్మా ర్గపు ఆలోచనతో నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు.

### న్యాయాన్ని కాపాడాల్సిన పోలీసులే...

పోలింగ్ తదీ సమీపిస్తున్నా కూడా ఇంకా రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడడంలో పోలీ సులు వైఫల్యం చెందుతున్నారు. రాప్తాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీ లోకి రావాలని ఇద్దరు దళిత యువకులను చావగొట్టి స్థానిక వైసీపీ ఎమ్మెల్యే ఇంటికి తీసుకు వెళ్లి చిత్రహింసలు పెట్టారు. ఇదేమిటని ప్రశ్నించిన ఓ బీసీ నాయకుడిపై ఇష్టానుసారంగా దాడి చేశారు. న్యాయాన్ని కాపాడాల్సిన పోలీసులు ఎమ్మెల్యేకు సెల్యూట్ చేసి వెళ్లిపోయారు. ఇప్పటికీ నాలుగు ప్రచార రథాలను అధికార పార్టీ మూకలు తగలబెట్టారు. దేనిపై కూడా పోలీసులు పట్టించుకోవడం లేదు. వైసీపీ నాయకులకు చట్టాలు వర్తించడం లేదని ఈసీకి ఫిర్యాదు చేశామని తెలిపారు.

### మహారాష్ట్ర ఎన్నికల విధుల్లో ఉన్న వారికి పోస్టల్ బ్యాలెట్ కల్పించాలి

వెయ్యి మంది స్పెషల్ పోలీసు అధికారులు మహారాష్ట్రలో ఎన్నికల విధులకు వెళ్లారు. మన రాష్ట్రంలో మే 13న జరగబోయే ఎన్నికల్లో వారు ఓటు హక్కు వినియోగించుకోలేరు. కాబట్టి వారికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కల్పించాలి. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి వ్యక్తి పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలి. మహారాష్ట్రలో ఎన్నికల విధుల్లో ఉన్న వెయ్యి మంది మన రాష్ట్రానికి చెందిన పోలీసు అధికారులకు పోస్టల్ బ్యాలెట్ ఇవ్వని పక్షంలో మే 13 పోలింగ్ రోజున ఇక్కడికి వచ్చి వారు ఓటు హక్కు వినియోగించుకోవడానికి అవకాశం కల్పించాలని ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేసినట్లు వివరించారు.

### ప్రజాక్షేత్రంలో తెల్చుకుందాం రా జగన్‌రెడ్డి...

దొడ్డిదారుల్లో దొంగ బుద్ధులు ప్రదర్శించి అధికారం నిలబెట్టుకోవా లనే పగటి కలలను కనడం మానేసి ధైర్యముంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం. గులకరాయి తగిలింది, తలకి గాయమైందని ప్లాస్టర్ వేసుకుని జనాలను మభ్య పెట్టే ప్రయత్నం చేశారు. కానీ జగన్ రెడ్డి మోసాలను రాష్ట్ర ప్రజలు గమనించారు. ఇక చేసేది లేక తలకున్న ప్లాస్టర్‌ను తీసి చూస్తే గాయమైన ఆనవాలు కూడా తలపై లేదని ఎద్దేవా చేశారు.

### సీఎం, సీఎస్, సెర్ఫ్ అధికారులు బాధ్యత వహించాలి : దేవినేని ఉమా

మూడున్నర లక్షల ప్రభుత్వ ఉద్యోగులు అందుబాటులో ఉన్నారు. ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ చేసే అవకాశాలున్నాయి. కానీ దురుద్దేశపూర్వకంగానే సీఎస్ జవహర్ రెడ్డి దుర్మార్గపు నిర్ణయాలు తీసుకుంటున్నారు. వైసీపీకి ఎన్నికల్లో లబ్ధి చేకూర్చే విధంగా ఆయన ఇటువంటి దుర్మార్గాలకు పాల్పడుతున్నారు. కలెక్టర్‌లతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో బ్యాంక్ ద్వారా పెన్షన్‌లు ఇవ్వడం కష్టమని, పెన్షన్‌దారులు ఇబ్బందులు ఎదుర్కొంటారని సెర్ఫ్ సీఈఓ, ఎండీ ఇతర అధికారులు మొదట చెప్పినా కూడా 10 రోజుల్లో వారు తమ మాటలను మార్చి బ్యాంకుల ద్వారానే పెన్షన్‌లు పంపిణీ చేస్తున్నామని నిర్ణయం తీసుకున్నారు. పెన్షన్ డబ్బులు ఏ బ్యాంకులో పడ్డాయో సచివాలయానికి వెళ్లి తెలుసుకోవాలని ఆదేశాలివ్వడం దుర్మార్గపు ఆలోచన. శవ రాజకీయాల చేయడం కోసం వృద్ధుల జీవితాలతో వైసీపీ ప్రభుత్వం ఆడుకుం టుంది. 33 మంది వృద్ధులను పొట్టన పెట్టుకొని జగన్ రెడ్డి ప్రభుత్వం ఆడిన డ్రామాను రాష్ట్ర ప్రజలు గమనించారు. ఈసారి పెన్షన్ పంపిణీ వ్యవహారంలో ఏ ఒక్క మరణం సంభవించినా అది సర్కారీ హత్యలే. అందుకు పూర్తి బాధ్యత సీఎం జగన్ రెడ్డి, సీఎస్ జవహర్ రెడ్డి, సెర్ఫ్ సీఈవో శశిభూషన్, ఎండీ మరళీధర్ రెడ్డిలే వహించాలి అని హెచ్చరించారు.

### ప్రతిపక్షాలపై దాడులు జరుగుతున్నా రిటర్నింగ్, పోలీసు అధికారులు ఏమి చేస్తున్నారు?

ఇద్దరు తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు వైసీపీలో చేరమంటే చేరడం లేదని వారిని కొట్టడమే కాకుండా ఇదేమిటని ప్రశ్నించిన బీసీ నాయకుడిపై కూడా కిరాతంకా దాడి చేశారు. నాలుగు ప్రచార వాహనాలను ధ్వంసం చేశారు. పోలింగ్ తేదీ దగ్గరపడుతున్నా కూడా ప్రతిపక్షాలపై ఇన్ని దాడులు జరుగుతున్నా రిటర్నింగ్ అధికారులు, పోలీసులు ఏమి చేస్తున్నారో అర్థం కావడం లేదు. వీటన్నిటిపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి తెలియజేశాం.

మంగళవారం రాష్ట్రానికి రానున్న పోలీసు పరిశీలకుడిని కూడా కలిసి ఫిర్యాదు చేస్తామని వివరించారు. ఎన్నికల కమిషన్‌ను కలిసిన వారిలో శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవి రావు, తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు తదితరులు ఉన్నారు.

# మతప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వబోం...

(మొదటిపేజీ తరువాయి..)

వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేయడం ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. బీజేపీ ప్రధాని అభ్యర్థి మోదీ అని, ఇండియా అలయన్స్‌కు ప్రధానమంత్రి ఎవరు? అని ప్రశ్నించారు. ఈ అహంకార కూటమి ప్రజాసేవ కోసం ఏర్పడిరది కాదు, అధికారం కోసం మాత్రమే ఏర్పడిర దని ధ్వజమెత్తారు. మోదీ అవినీతిని నిర్మూలించడంలో బిజీగా ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు కులతత్వం, కుటుంబ రాజకీయాలు చేస్తాయని కానీ, బీజేపీ అభివృద్ధికి ప్రాథమికంగా ప్రాధాన్యం ఇచ్చిందని చెప్పుకొచ్చారు. ఇండియా కూటమి అనేది రాజవంశ, అవినీతి పార్టీల సమూహం. వీరిలో సగం మంది నాయకులు జైలులో ఉన్నారు..సగం మంది బెయిల్‌పై ఉన్నారని వ్యాఖ్యానించారు. అవినీతిని పారద్రోలండి అని మోదీ అంటుంటే, అవినీ తిపరులను రక్షించండి అని వారి కూటమి అంటోందని మండిపడ్డారు. అఖిలేష్ ఎస్పీ ప్రభు త్వం స్కామ్ చేసింది, లాలూజీ దాణా కుంభకోణం చేసింది, అరవింద్ కేజ్రీవాల్, కె.కవిత మద్యం కుంభకోణం చేసింది, స్టాలిన్ ఇసుక కుంభకోణం చేసింది, మమతా బెనర్జీ మంత్రులు టీచర్ రిక్రూట్‌మెంట్ స్కామ్ చేశారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, పి.చిదంబరం, కార్తీ చిదంబరం, సంజయ్ సింగ్, టీఎంసీ, డీఎంకే మంత్రులు, అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్ జైలులో ఉన్నారు. ప్రతిరోజూ అవినీతి కేసులు వెలుగులోకి వచ్చాయి. .ఇందులో 2జీ, 3జీ కుంభకోణాలు, బియ్యం, కుంభకోణం, బొగ్గు కుంభకోణం, చక్కెర కుంభకోణం, అగస్టా వెస్ట్‌ల్యాండ్ కుంభకోణం, జలాంతర్గామి కుంభకోణం, ఇతర కుంభకోణాలు ఉన్నాయన్నారు. పదేళ్ల మోదీ పాలనలో ఒక్క అవినీతి కేసు కూడా వెలుగులోకి రాలేదన్నారు.

### మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వబోం

ఓబీసీ, షెడ్యూల్డ్ కులాలు, తెగలు, దళితులు, గిరిజనుల నుంచి రిజర్వేషన్లను లాక్కొని మత ప్రాతిపదికన నిర్దిష్ట వర్గానికి రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం యోచిస్తోంది. మత ప్రాతిపదికన ఎవరికీ రిజర్వేషన్లు ఇవ్వబోమని, కులం, వెనుకబాటుతనం ఆధారంగా మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తామని బాబాసాహెబ్ అంబేద్కర్ స్పష్టంగా చెప్పారని పేర్కొన్నారు.

### తెలంగాణ అభివృద్ధిలో ముఖ్యపాత్ర

తెలంగాణలోని రామప్ప దేవాలయాన్ని యునెస్కో వారసత్వ జాబితాలో చేర్చడంలో మోదీ ముఖ్యమైన పాత్ర పోషించారు. మోదీ నాయకత్వంలో గిరిజనుల ఆత్మగౌరవ దినోత్సవం ప్రకటించబడిరది. గిరిజన మ్యూజియం, ఏకలవ్య విద్యాలయాన్ని ప్రారంభించడం జరిగింద న్నారు. నేడు గిరిజన సంఘం కోసం సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని స్థాపించారు. తెలంగాణకు పన్ను, గ్రాంట్-ఇన్-ఎయిడ్ వాటాను 3 రెట్లు పెంచేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేసింది. వరంగల్, కరీంనగర్‌లను స్మార్ట్ సిటీలో చేర్చామని, ఇందుకోసం రూ.2700 కోట్లు కేటాయించామన్నారు. వరంగల్‌లో కాకతీయ పేరులో ప్రధాన మంత్రి టెక్స్‌టైల్ పార్క్‌ను కూడా ప్రారంభించారు. బీజేపీ ప్రభుత్వం రైల్వే ట్రాక్‌లకు బడ్జెట్‌ను పెంచిం ది..సికింద్రాబాద్-మహబూబ్‌నగర్ విద్యుదీకరణ ప్రాజెక్టుకు రూ.1410 కోట్లు కేటాయించిందని వివరించారు. హైదరాబాద్ ఇండోర్ ఎకనామిక్ కారిడార్, సూరత్ చెన్నై ఎకనామిక్ కారిడార్, భారత్‌మాలలోని హైదరాబాద్-పనాజీ ఎకనామిక్ కారిడార్‌ల ఏర్పాటు తెలంగాణ అభివృద్ధిలో అపూర్వమైన మార్పులను తీసుకువస్తుందని అన్నారు. నాగ్‌పూర్-విజయవాడ ఎకనామిక్ కారిడార్‌ను నిర్మిస్తున్నారు. ఇది ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్, తెలంగాణ ఇన్‌చార్జి పి.సుధాకర్‌రెడ్డి, కొత్తగూడెం అభ్యర్థి టి.వానోద్‌రావు, మహబూబాబాద్ అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీరా సీతారామన్ నాయక్ పాల్గొన్నారు.

## క్యాట్‌లో ఏబీ కేసు తీర్పు వాయిదా

న్యూఢిల్లీ, మహానాడు:

తన సస్పెన్షన్‌ను సవాల్ చేస్తూ ఏపీ డీజీపీ స్థాయి అధికారి ఏబీ వెంకటే శ్వరరావు క్యాట్‌లో వేసిన కేసుపై తీర్పు వాయిదా వేశారు. ఒకే కారణంతో ఏబీని రెండుసార్లు సస్పెండ్ చేయడం చట్టవిరుద్ధమని ఏబీ న్యాయవాది ఆదినారాయణ వాదించారు. అది సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధమని స్పష్టం చేశారు. అయితే అడ్వకేట్ జనరల్ శ్రీరాం.. అభియోగపత్రం నమోదు చేసి వాదనలు ముగిసే వరకూ, సస్పెండ్ చేసే అధికారం ప్రభుత్వానికి ఉందని వాదించారు.

ప్రెస్‌మీట్ పెట్టి సర్వీసు రూల్సును ఉల్లంఘించినందుకే ఏబీని సస్పెండ్ చేశామన్నారు. మరి దానిపై అప్పుడే నోటీసు ఇచ్చి ఎందుకు చర్యలు తీసుకోలేదని క్యాట్ ప్రశ్నించింది. కాగా తీర్పును వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

# పోలవరం ప్రాజెక్టు కడతామని మోసగించారు

(మొదటిపేజీ తరువాయి..)

అధికారం అనుభవిస్తూ ఒక్క నాడైనా ఉద్యమం చేశారా? మీరు వారికి వేసే ఓటుతో ప్రత్యేక హోదా వస్తుందా లేదా ఆలోచన చేయండి. ఉద్యోగాలు ఇస్తారా? రాజధాని కడతారా? ఆలోచించి ఓటు వేయాలని కోరారు. పోలవరం ఎమ్మెల్యే ఇసుక బాలరాజు..మొత్తం ఇసుక దోచేశాడట. మట్టి మాఫియా చేశాడట. ఆయనకు చెడ్డ పేరు వచ్చిందట. ఇప్పుడు సీటు ఆయ న భార్యకు ఇచ్చారు. దోపిడీ చేయటానికి ఎవరైతే ఏంటి? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వస్తే హోదా వస్తుంది..పోలవరం ప్రాజెక్టు కడతాం..ముంపు బాధితులను న్యాయం చేస్తామని తెలిపారు.

# బీజేపీ-జగన్.. ‘ధర్మ’ పరి‘రక్షణ’!

(మొదటిపేజీ తరువాయి..)

అలా చాలామంది వచ్చి వెళ్లిన వారే. కానీ అక్కడ ఉంది ధర్మారెడ్డి! ఆయన మామూలు అధికారి కాదు. న్యాయవవస్థ నుంచి, రాజకీయ వ్యవస్థల వరకూ అంతా ఆయనకు సుపరిచితులే. ‘తిరుపతి లడ్డు’ ఇచ్చినంత ఈజీగా.. వెంకన్న దర్శనం చేసుకున్నంత సులభంగా ఉంటుంది వారితో ఆయన అను‘బంధం’!

అందుకే.. అత్యంత నీతి నిజాయితీపరుడైన ధర్మారెడ్డి గారి సేవలు వెంకన్నకు అత్యవసరమని, జగనన్న కేంద్ర రక్షణశాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు లేఖ రాశారు. ఆయన తప్ప వెంకన్న భక్తెలను కంట్రోల్ చేసే మొనగాడు రాష్ట్రంలో ఎవరూ లేరని జగనన్న తన సిఫార్సులో లిఖించారు. ధర్మన్న డిఫెను సర్వీసు అధికారి కాబట్టి, ఆ డెప్యుటేషన్ ఫైల్‌పై ఆమోదముద్ర వేయాల్సింది రాజ్‌నాథ్‌సింగే మరి!

తమకున్న ఐఏఎస్ లంతా ఎన్నికల సేవల్లో బిజీగా ఉన్నందున, వెంకన్న సేవలో తరిస్తున్న ధర్మన్న సేవలు మరో రెండు నెలలు పొడిగించాలని, జగనన్న కేంద్రమంత్రికి ఉత్తరం ముక్క రాశారు. అంతే.. జగనన్న అడటం.. ధర్మన్న ఫైలు రెండోసారి క్లియరయిపోవడం, పంచకల్యాణి గుర్రం కూడా ఈర్ష్యపడేంత వాయువేగంతో జరిగిపోయింది.

తిరుమల దర్శనానికి వచ్చే సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జిలు, గవర్నర్లు, ప్రధానులు, కేంద్రమంత్రులు, కేంద్రంలోని వివిధ శాఖల కార్యదర్శులు, ముఖ్యమంత్రులకు దగ్గరుండి మరీ వెంకన్న దర్శనం చేయించి, వారిని మెప్పించడంలో ధర్మారెడ్డి నిష్ణాతుడన్న పేరుంది. కాబట్టి ఒకరకంగా ‘అన్ని వ్యవ స్థలూ ఆయన చేతిలో ఉన్నట్లే’ లెక్క అన్నది మేధావుల ఉవాచ.

అందుకే జగనన్న కూడా ధర్మన్న పలుకుబడికి ముచ్చటపడి, ఆయనను ఏరికోరి ఏపీకి తెచ్చుకున్నారట. ఢిల్లీలో పనులు కావాలంటే, అందరితో చనువుగా ఉండే అధికారులు అవసరం. ధర్మన్నకు ఆ చొరవ ఎక్కువ మరి! ఆ మాటకొస్తే ఒక్క ధర్మన్నే కాదు. టీటీడీ జేఈఓలుగా పనిచేసిన వారంతా అతనికంటే ఘనులు ఆచంట మల్లన్నలే. వారి పలుకుబడి మామూలుగా ఉండదు. ధర్మన్న వారికంటే పవర్‌ఫుల్. అందుకే జగన్ననకు ధర్మన్నంటే మహా ఇష్టమట.

అసలు ధర్మారెడ్డిగారే కేంద్రంలోని పెద్దలతో జగనన్నకు లంగరు వేయించి.. ‘సుహృద్భావ వాతావరణం’ ఏర్పాటు చేశారని, ప్రతిపక్షాలు ఎప్పుడో తేల్చేశాయి. సీఐడీ పోలీసులు తనను అరెస్టు చేసి.. కంటోన్మెంట్ ఆసుపత్రికి తీసుకువెళ్లినప్పుడు, జగన్ కోసం ధర్మారెడ్డి అక్కడి డిఫెన్స్ అధికారులతో మాట్లాడి శ్రమదానం చేశారని ఎంపి రఘురామకృష్ణంరాజు బహిరంగంగా ఆరోపించారు.

నిజానికి ధర్మారెడ్డి డెప్యుటేషన్ ముగుస్తున్నందున, కోడ్‌కు ముందే ఆయన స్థానంలో మరొక ఐఏఎస్‌ను నియమించాల్సి ఉంది. కానీ జగన్‌కు కేంద్రంపై ఉన్న నమ్మకంతో ఆపని చేయకుండా, ధర్మారెడ్డి డెప్యుటేషన్‌ను పొడిగించాలని లేఖ రాయడం సాహసమే. అంటే ఢిల్లీతో జగన్ దత్తబంధం భార తీసిమెంట్ మాదిరిగా ఎంత బలంగా ఉందో మెడపై తల ఎవరికైనా అర్థమవుతుంది. అదే టీటీడీకి.. కోడ్ ముందే ఇద్దరు జేఈఓలను ఆగమేఘాలపై నియమించిన జగన్ సర్కారు, ధర్మారెడ్డి అంశంలో నింపాదిగా ఉండ టానికి కారణం కూడా ఈ ‘దత్తబంధమే’నన్నది బహిరంగ రహస్యం!

అయితే ఒకవైపు ధర్మారెడ్డిని బదిలీ చేయాలని, ఆయన టీటీడీలో ఉంటే ఆ ప్రభావం ఎన్నికలపై పడుతుందని, స్వయంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందే శ్వరి ఈసీతో పాటు కేంద్రానికీ లేఖ రాశారు. మరోవైపు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి సైతం, ధర్మారెడ్డిపై తీవ్ర ఆరోపణలు



చేశారు. తన పలుకుబడి-అధికారాన్ని వైసీపీ గెలుపు కోసం వినియోగిస్తున్నందున, ఆయనను బదిలీ చేయాలని ఈసీని కోరారు. అటు కూటమిలోని టీడీపీ-జనసేన కూడా ధర్మారెడ్డిని తప్పించాలని కోరాయి.

కోరింది కూటమి కాబట్టి.. ఇంకేముంది ధర్మన్న బదిలీ ఖాయమనుకున్నారు. అయినా విచిత్రంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మాత్రం.. ధర్మారెడ్డి డిప్యుటేషన్ పొడిగించాలన్న జగన్ అభ్యర్థనను పెద్దమనసుతో మన్నించడమే విచిత్రం. ఇది బీజే పీ-జగన్ తెరచాటు బంధానికి నిదర్శనమన్న వ్యాఖ్యలు, రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. ఒకవైపు జగన్ పార్టీని ఓడించాలనే ధ్యేయంతో కూటమిలో చేరిన బీజేపీ.. అదే జగన్ రాసిన లేఖను ఎలా అమలుచేస్తుందో అర్థం కావడంలేదని కూటమి నేతలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

“జగన్‌కు అనుకూలంగా పనిచేస్తున్న డీజీపీ, సీఎస్‌లను బదిలీ చేయాలని మేం ఇప్పటికి కొన్ని డజన్ల సార్లు ఈసీని కోరాం. కానీ దాన్ని పక్కనపెట్టారు. అదే ధర్మారెడ్డి డెప్యుటేషన్ పొగిడించాలన్న జగన్ లేఖపై మాత్రం ఆగమేఘాలపై స్పందించి, ఆయనకు అనుకూలమైన నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల కూటమి శ్రేణుల్లో ఎలాంటి సంకేతాలు వెళతాయి? ఎన్డీఏ కూటమి ఉన్నప్పటికీ ఏపీలో జగన్ మాటనే కేంద్రంలో చెల్లుతుందన్న సంకేతాలు వెళితే, ప్రజలు కూటమికి ఓటేస్తారా? అసలు కూటమిలో బీజేపీకి టీడీపీ-జనసేన ఓట్లు బదిలీ అవుతాయా? ప్రభుత్వం వేరు-పార్టీ వేరని కేంద్ర బీజేపీ నాయకత్వం తప్పించుకునే కబుర్లు చెబితే ఎవరూ నమ్మరు” అని కూటమికి చెందిన ఓ సీనియర్ నేత వ్యాఖ్యానించారు.

ఇప్పటివరకూ జరుగుతున్న పరిణామాలు కూటమిలో కుంపటి రేపినట్టయింది. ఎన్డీఏలో చేరడం వల్ల తమకు ఎలాంటి ప్రయోజనం లేదన్న అసంతృప్తి, టీడీపీ-జనసేన వర్గాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. అటు జనసేన కూడా తమ గుర్తును మరొకరికి కేటాయించిన తీరుపై రగిలిపోతోంది.

“ఎన్నికల సమయంలో జగన్‌కు అనుకూలంగా ఉండే అధికారుల మార్పు, మాపై పోలీసుల బెదిరింపులు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరుగుతాయనే, మేం కూటమిలో టీడీపీని కూడా తీసుకువచ్చాం. కానీ ఇప్పుడు మాకు అనుకూల వాతావరణమేమీ లేదు. ఎన్నికల సంఘం గ్లాసు గుర్తును ఇతరులకూ కేటాయిస్తోంది. డీజీపీ,సీఎస్‌ను ఇంతవరకూ మార్చలేదు. ధర్మారెడ్డిని మార్చమంటే, ఆయన డెప్యుటేషన్ పొడిగించారంటే బీజేపీతో జగన్ సంబంధాలు ఇంకా కొనసాగుతున్నాయని, మెడపై తల ఉన్న ఎవరికైనా అర్థమవుతుంది. ఇక ఎన్డీయే కూటమి వల్ల ఏం ఉపయోగం” అని జనసేన సీనియర్ నేత ఒకరు ప్రశ్నించారు. ఇది బీజేపీకి ఓట్ల బదిలీపై అనుమానం రేపేలా కనిపిస్తోంది.

అయితే ఈ ప్రభావం బీజేపీ పోటీ చేస్తున్న నియోజకర్గాలపై కచ్చితంగా పడే ప్రమాదం కనిపిస్తోంది. ఎన్డీఏ తమకు చేయిచ్చి, జగన్ వైపు చూస్తుందన్న అసంతృప్తితో ఉన్న టీడీపీ-జనసేన నేతలు.. తమ ఓట్లు బదిలీ చేయించరన్న భయాందోళనతో ఉన్నట్లు తెలుస్తోంది.

కేవలం టీడీపీ-జనసేన బలాన్ని వాడుకుని ఎమ్మెల్యే-ఎంపీ సీట్లు సాధించాలన్న ఎత్తుగడతోనే, బీజేపీ కూటమిలో టీడీపీని తీసుకున్నట్లు ఉందన్న వ్యాఖ్యలు వినిపిస్తోంది. ఏపీలో బీజేపీకి వైసీపీ-టీడీపీ రెండూ కావాలికాబట్టే జగన్‌కు ఇబ్బందిలేకుండా వ్యవహరిస్తోందన్న వ్యాఖ్యలు క్షేత్రస్థాయిలో వినిపించడానికి ఇలాంటి సంఘటనలే కారణమన్నది రాజకీయ పరిశీలకుల విశ్లేషణ.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 30, ఏప్రిల్ 2024

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ప్రజలను భయపెడుతున్న వైసీపీ

- వివాదాలను సృష్టించి పేదల ఆస్తులను కొట్టేసేందుకు కుట్ర
- టీఆర్వోలకు సర్వాధికారులు... సివిల్ కోర్టులకు వెళ్లకుండా చేసిన వైనం
- సెక్షన్ 5 ప్రకారం టీఆర్వోలుగా ఎవరినైనా నియమించేలా చట్టం
- వైసీపీ అనుంగులను టీఆర్వోలుగా నియమించుకుని... భూములను కొట్టేసేందుకు యత్నం
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి జీవీ రెడ్డి

మంగళగిరి,మహానాడు:
భూ వివాదాలు సృష్టించి భూములను కొట్టేసేందుకు, బ్లాక్ మనీతో కొన్న భూములను చట్ట పరం చేసుకునేందుకు జగన్ రెడ్డి, జే గ్యాంగ్ కొత్త చట్టాన్ని తీసుకు వచ్చి రాష్ట్ర ప్రజలను భయపెడుతున్నారని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి జీవీ రెడ్డి అన్నారు.

మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ యాక్ట్ నెంబర్ 17-2023న ఏపీ ప్రభుత్వం కొత్తగా ఒక చట్టం తీసుకు వచ్చింది. ప్రజలకు సంబంధించిన ఆస్తులను ప్రభుత్వ చేతుల్లోకి తీసుకు వెళ్లే చట్టం ఇది. ఈ చట్టం తేవడంతో ఏ భూ సమస్య వచ్చినా సివిల్ కోర్టుకు వేళ్లే అవకాశం లేదు. ఏ సమస్య ఉన్నా టీఆర్వో( టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్) దగ్గర వెళ్లమని ఈ చట్టం చెబుతుంది. మరో వైపు ఏ వ్యక్తినైనా టైటిలింగ్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్‌గా నియమించుకోవచ్చని చెబుతుంది.

ఏ మాత్రం అర్హత లేకపోయినా వైసీపీతో తిరిగిన వాళ్లకు ఇష్టం వచ్చినట్లు సలహాదారులుగా, కార్పొరేషన్ చైర్మన్లుగా, ఇతర కీలక పదవులు కట్టబెట్టారు. ఈ టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ పోస్ట్ చాలా కీలకమైనిది. భూపరమైన ఏ సమస్య వచ్చినా ఆ ఆఫీసర్ దగ్గరకు వెళ్లాలి. సెక్షన్ 5 ప్రకారం వైసీపీ అనుకూలంగా ఉన్న వ్యక్తికి టైటిలింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు అప్పగిస్తే.. పేదలకు కాని, ప్రతిపక్ష నేతలకు న్యాయం జరుగదు.

భూముల కబ్జాకు వైసీపీ నేతలే వివాదాలను సృష్టించి మళ్లీ వైసీపీ అనుకూలంగా ఉన్న అధికారి(టీఆర్వో) దగ్గరకు వెళ్లినా దాన్ని తేల్చకుండా ఉంచి సెటిల్‌మెంట్ పేరుతో దండుకోవడానికి వైసీపీ నేతలు చేస్తున్న కుట్ర ఇది. సివిల్ కోర్టుకు వెళ్లకుండా చేశారు. నేరుగా హైకోర్టుకు సామాన్య ప్రజలు వెళ్లగలరా? ఇది చాలా దుర్మార్గమైన ఆలోచన

టైటిల్ రిజిస్టర్, డిస్ప్యూట్ రిజిస్టర్ అని పెట్టారు. ఒక్కసారి ఆ భూమి డిస్ప్యూటర్ రిజిస్టర్‌లోకి ఎక్కితే ఇక ఆ భూ యజమాని ఆ టీఆర్వో అధికారి చుట్టూ తిరుగుతూ ఉండాలి. అది అతను నిరూపించుకోవాలి. సెక్షన్ 19,20,21లు ఈ సెక్షన్‌లు ఏం చెబుతున్నాయంటే... సెక్షన్ 18 ప్రకారం రాష్ట్రంలో భూ వివాదంలో ఉన్న ఏ కేసు అయినా ఖచ్చితంగా 3 నెలల్లో ప్రభుత్వానికి తెలియజేయాల్సి ఉంటుంది. లేదంటే పెనాల్టీ, జైలు శిక్ష వేస్తారంట. అంతే కాకుండా ఆ భూమిని ఇక టైటిల్ రిజిస్టర్‌లో నమోదు చేయరు.



సెక్షన్ 19 ప్రకారం ఆస్తులపై ట్రాన్సాక్షన్ జరిగినా ప్రభుత్వానికి చెప్పాల్సి ఉంటుంది. అది చెప్పకుంటే ఆరు నెలలు జైలు శిక్ష వేస్తారని ఈ సెక్షన్ చెబుతుంది. సెక్షన్ 20 ప్రకారం బ్యాంకుల్లో భూములు తాకట్టు పెట్టిన వివరాలు, ఎంత వడ్డీకి ఇచ్చింది కూడా టైటిలింగ్ ఆఫీసర్ కు మూడు నెలల్లో చెప్పాలి. సెక్షన్ 21 ప్రకారం రాష్ట్రంలో ఉన్న కంపెనీలు బ్యాంకుల్లో ఏ ఆస్తి తాకట్టు పెట్టినా టైటిలింగ్ ఆఫీసర్ కు చెప్పాలి. ఏ ట్రాన్సాక్షన్ జరిగినా తెలియాలి.

ఈ టైటిలింగ్ యాక్ట్‌ను ఎందుకు తీసుకు వచ్చారంటే ? వైసీపీ నేతలు బ్లాక్ మనీతో కొనుగోలు చేసిన భూములను చట్ట పరం చేడానికి, పేదల భూములు లాక్కోవడానికి, ఇక ప్రతి నియోజవర్గంలో ఉన్న వైసీపీ గుండాలు భూ వివాదాలు సృష్టించి భూములను కొట్టేసేందుకు.

మరో వైపు దీన్ని అమలు చేయడంలేదని, ఇది మా చట్టం కాదని కేంద్ర చట్టం అని మంత్రి ధర్మాన మాట్లాడటం సిగ్గుచేటు. సెక్షన్ 1 ఇది ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అని క్లియర్‌గా చెబుతున్నా మళ్లీ దాన్ని కేంద్రంపైకి నెట్టాలనుకోవడం ప్రజల చెవుల్లో పువ్వులు పెట్టడమే. అది కేంద్ర పరిధిలోని చట్టం అయితే దాన్నిఅమలు చేయడానికి అసలు మీరు ఎవరు?

నేటి నుండి ఈచట్టం అమల్లోకి వచ్చింది. ఇక వైసీపీ నేతలు భూ వివాదాలు సృష్టించి ఆ భూములను కొట్టసే పనిలో ఉంటారు. ఈ చట్టంతో ఎక్కువగా ఎన్నారైలు, వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు, పేదలు, రైతులు నష్టపోతారు. ఇక రెండు సంవత్సరాల్లో నిరూపించుకోకుంటే టీఆర్వో క్లైమ్ చేసిన వ్యక్తికి భూమిపై హక్కులు కల్పిస్తారు. భూ యజమానులు ఇక ఏమి చేయలేని పరిస్థితి ఉంటుందని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి జీవీ రెడ్డి అన్నారు.





# వైసీపీ మేనిఫెస్టో... చిత్తు కాగితం

- జగన్‌కు ప్రజలే గుణపాఠం చెప్తారు
- కూటమితోనే అభివృద్ధి
- పశ్చిమ ఎన్నికల ప్రచారంలో సుజనా చౌదరి

విజయవాడ,మహానాడు:
అమరావతిని అణగదొక్కి ఏపీ అభివృద్ధికి అడ్డంకులు సృష్టించిన వైసీపీకి ఎన్నికల్లో ఓటుతోనే బుద్ధి చెప్పాలని పశ్చిమ నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి సుజనా చౌదరి పిలుపునిచ్చారు. సోమవారం 38 డివిజన్ లో సుజనా ప్రచారం చేశారు. 38వ డివిజన్ టీడీపీ అధ్యక్షురాలు పితాని పద్మ, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు తమ్మిన లీలా కరుణాకర్, జనసేన డివిజన్ అధ్యక్షుడు నాళం ఠాకూర్‌తో కలిసి పున్నమిఘాట్ , విద్యాధరపురం, కుమ్మరిపాలెం, కొట్టేటి కోటయ్య వీధి, నాలుగు స్తంభాల సెంటర్ తదితర ప్రాంతాల్లో సుజనా పర్యటించారు. సుజనాకు స్థానికులు తమ సమస్యలను చెప్పుకున్నారు.

ఎన్నికల్లో వైసీపీకి సరైన రీతిలో బుద్ధి చెప్పాలని సుజనా పిలుపునిచ్చారు. అయిదేళ్ళ వైసీపీ పాలనలో మంత్రిగా పని చేసిన వెల్లంపల్లి విజయవాడ పశ్చిమ నియోజవర్గానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. పాత మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకుండా వైసీపీ కొత్త మేనిఫెస్టో విడుదల చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసీపీ మేనిఫెస్టో ఒక చిత్తు కాగితం అని సుజనా అభివర్ణించారు.

యువతకు ఉద్యోగాలు లేవు పట్టుమని పది పరిశ్రమలు రాలేదు కల్తీ లిక్కర్ తో ప్రజల ఆరోగ్యంతో వ్యాపారం చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి ఓటు ద్వారానే బుద్ధి చెప్పాలన్నారు. నియోజకవర్గంలోని ముస్లిం మైనారిటీలకు అండగా ఉంటానని వక్ఫ్ బోర్డు ఆస్తులను పరిరక్షిస్తామని హజ్ హౌస్ నిర్మాణాలను చేపట్టి అభివృద్ధికి సహకరిస్తామని వివరించారు ఎన్డీ హయాంలో దేశంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కూటమితోనే అభివృద్ధి మరింత సాధ్యమన్నారు.

ఏపీ ప్రయోజనాల కోసమే బీజేపీ-టీడీపీ- జనసేన కూటమిగా ఏర్పడ్డాయని ప్రజలందరూ భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి ఎం ఎస్ బేగ్ , టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, గొల్లపూడి మాజీ సర్పంచ్ బొమ్మసాని సుబ్బారావు, బీజేపీ నాయకులు పైలా సోమినాయుడు, మాజీ కార్పొరేటర్లు అబ్దుల్ ఖాదర్, కరిముల్లా, టీడీపీ డివిజన్ మాజీ అధ్యక్షులు సురభి బాలు సుజనాకు మద్దతుగా నిలిచారు.

# కాంగ్రెస్‌లో చేరిన గుత్తా అమిత్

- గుత్తా సుఖేందర్ కూడా కారు దిగుతారా?
- బిఆర్ఎస్‌కు షాక్





హైదరాబాద్, మహానాడు:
బిఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. మరో కీలక నేత పార్టీని వీడారు. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు గుత్తా అమిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ ఇంఛార్జ్ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షీ సమక్షంలో అమిత్ హస్తం కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరీ, డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి ఉన్నారు. గత కొంతకాలంగా అమిత్ పార్టీ మారతారనే ప్రచారం జోరందుకున్న విషయం తెలిసిందే. ఎట్టకేలకు ఆయన ఇవాళ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అయితే గుత్తా సుఖేందర్ రెడ్డి కూడా పార్టీ మారతారని గత కొంతకాలంగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఆయన మాత్రం అలాంటిదేం లేదని కొట్టిపారేస్తూ వస్తున్నారు. కానీ తాజాగా ఆయన కుమారుడు కాంగ్రెస్ పార్టీని వీడటంతో గుత్తా సుఖేందర్ కూడా కారు దిగడం ఖాయమనే మాట వినిపిస్తోంది.

# 503 మంది ఎంపీ అభ్యర్థులు

- 2,705 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు
- అత్యధికంగా నంద్యాల పార్లమెంట్ కు 36 నామినేషన్లు
- అత్యల్పంగా రాజమండ్రి పార్లమెంట్ స్థానానికి 12 నామినేషన్లు
- చోడవరం స్థానానికి అత్యల్పంగా 6 నామినేషన్లు
- తిరుపతి నుంచి అత్యధికంగా 48 నామినేషన్లు
- స్వతంత్ర అభ్యర్థులకు త్వరలో గుర్తులు

విజయవాడ,మహానాడు:
ఏపీలో మొత్తం 175 నియోజకవర్గాలకు గాను 4,210 నామినేషన్లు దాఖలయ్యాయి. 25 లోక్ సభ స్థానాలకు 731 నామినేషన్లు దాఖలయ్యాయి. మే 13వ తేదీన పోలింగ్, జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనుంది. 25 పార్లమెంట్ స్థానాలకు గాను 503 నామినేషన్లు, 175 అసెంబ్లీ స్థానాలకు 2,705 నామినేషన్లను ఎన్నికల సంఘం ఆమోదించింది. అయితే ఒకే కుటుంబం నుంచి ఇండిపెండెంట్ గా నామినేషన్




దాఖలు చేసిన అభ్యర్థులను ఈసీ ఉపసంహరించింది.

రాష్ట్రంలో అత్యధికంగా నంద్యాల పార్లమెంట్ కు 36 నామినేషన్లు రాగా, అత్యల్పంగా రాజమండ్రి పార్లమెంట్ స్థానానికి 12 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల సంఘం ఆమోదించినట్లు వెల్లడించింది. అసెంబ్లీ స్థానాలకు గాను తిరుపతి నుంచి అత్యధికంగా 48 నామినేషన్లు దాఖలవ్వగా.. చోడవరం స్థానానికి అత్యల్పంగా 6 నామినేషన్లు దాఖలయ్యాయి. అయితే నామినేషన్లు ఉపసంహరణ ప్రక్రియ ముగియడంతో త్వరలోనే ఇండిపెండెంట్ అభ్యర్థులకు ఆర్వోలు గుర్తులను కేటాయించనున్నారు.

# తెలంగాణలో తీవ్రవాదుల పాలన

- రేవంత్ రెడ్డి బుడ్డర్ ఖానే
- రేవంత్ రెడ్డిది టీడీపీ, సమైక్యాంధ్ర డీఎన్ఏ
- బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను మార్చే ప్రసక్తే లేదు
- రిజర్వేషన్లు ఎత్తేస్తారంటూ కాంగ్రెస్ చేసిన ఫేక్ న్యూస్ పై మండిపాటు
- ఎస్సీలు, బీసీలను భయబ్రాంతులకు గురిచేసే కుట్ర
- కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ను అవమానిస్తే.. భారతరత్నతో గౌరవించిన పార్టీ బీజేపీ.
- ఓట్ల కోసం మతాలకు రిషర్వేషన్లు పెట్టిందే కాంగ్రెస్.
- అమిత్ షా మాటలను వక్రీకరించిన కాంగ్రెస్‌పై ఆగ్రహం
- ఎన్నికల వేళ కాంగ్రెస్ దుష్ప్రచారంపై నిప్పులు చెరిగిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ

హైదరాబాద్:
ముఖ్యమంత్రి పదవి వస్తే అదృష్టంగా భావించాలి. రాష్ట్ర ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశాన్ని ప్రజలు, భగవంతుడు ఆశీర్వదించినట్టుగా, రాష్ట్రాన్ని మరింత ఉన్నతమైన స్థానంలోకి తీసుకెళ్లి ప్రజలకు కావాల్సిన సౌకర్యాలు కల్పించి, దేశంలో నెం.1 స్థానానికి తీసుకెళ్లేలా పని చేయాలి.

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత.. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నట్లుగా, మోదీ ప్రభుత్వ సహకారంతో తెలంగాణను కూడా అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాలని ఆశించినం. ఉద్యమ తెలంగాణలో గత పది సంవత్సరాలు నియంత, కుటంబ పాలన రాజ్యమేలింది.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంచి చేస్తరని ప్రజలు భావించారు. కానీ, తెలంగాణలో తీవ్రవాదుల పాలన వచ్చినట్టుగా ఉంది. అమిత్ షా సిద్దిపేటలో మాట్లాడిన మాటలను వక్రీకరించి తెలంగాణ కాంగ్రెస్ అఫీషియల్ అకౌంట్ లో పోస్ట్ చేశారు. పోస్ట్ చేసిన 15నిమిషాల తర్వాత డిలీట్ చేశారు. ఇలాంటి నీచమైన స్థితికి సీఎం రేవంత్ రెడ్డి దిగజారిండు. లేని మాటలను అన్నట్లుగా ఎస్సీ, బీసీలను భయబ్రాంతులకు గురి చేసి, విధ్వంసాలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారు. దీనికి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి.

రిజర్వేషన్లు రద్దు చేస్తున్నారని కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ఓటమి భయంతో బండి సంజయ్ పై ఫేక్ ప్రచారం చేశారు. అమిత్ షా రిజర్వేషన్లను పూర్తిగా ఎత్తేస్తు న్నారని ఒక వీడియో తయారు చేశారు. దీని పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏం సమాధానం చెప్తారు...? మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నట్లుగా రేవంత్ రెడ్డి బుడ్డర్ ఖానే.. రేవంత్ రెడ్డి వ్యవహారం కోతికి కొబ్బరి చిప్ప దొరికనట్లుగా ఉంది.



భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల నుంచి అంబేద్కర్ విషయంలో, రిజర్వేషన్ల విషయంలో పెద్దపీట వేసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న 54 సంవత్సరాలలో అంబేద్కర్ గారి గురించి కాంగ్రెస్ నాయకులు పార్లమెంటులో ఎప్పుడైనా గౌరవించారా..? వారి చిత్రపటాన్ని ఒక్కసారైనా పార్లమెంటు ఆవరణలో పెట్టే ఆలోచన కూడా చేయలేదు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అంబేద్కర్ గారి చిత్రపటాన్ని పార్లమెంటు ఆవరణలో పెట్టి గౌరవించినం.

అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి అనుగుణంగా 27 మంది బీసీలకు, 8 మంది ఎస్టీలకు, 12 మంది ఎస్టీలకు, 12 మంది మహిళలకు కేంద్ర మంత్రి పదవులు ఇచ్చింది బిజెపి. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఏనాడు కూడా బీసీలు, ఎస్సీలకు సరైన అవకాశాలు ఇచ్చింది లేదు. అంబేద్కర్ గారికి భారతరత్నఇచ్చిన ఘనత బీజేపీది. పార్లమెంటులో రిజర్వేషన్ల గురించి అంబేద్కర్ గారు మాట్లాడిన తర్వాత బలవంతంగా ఆయనతో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి పదవికి రాజీనామా చేయించారు.

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన తర్వాత అంబేద్కర్ గారు ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు ఓడగొట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. ఇప్పుడు అంబేద్కర్ గారి గురించి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటు. అంబేద్కర్ గారు మళ్లీ పుట్టి వచ్చి రిజర్వేషన్లను రద్దు చేద్దామంటే కూడా మేం రద్దు చేయమని ప్రధాని మోదీ గారు చాలా స్పష్టంగా చెప్పారు.

వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని, డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని చెప్పి మాట తప్పిన బుడ్డర్ ఖాన్ రేవంత్ రెడ్డిలాగా మోదీ అబద్దాలు చెప్పే నాయకుడు కాదు. ఆగస్టు 15న రుణమాఫీ అని రేవంత్ రెడ్డి కొత్త మాట చెప్తున్నడు. ఎంపీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు అయిపోయిన తర్వాత అడిగేవారుండని కొత్త మాట చెప్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులు వాళ్ల లోపాలను కప్పిపుచ్చుకోవడం కోసం, ఎన్నికల్లో ప్రజలు ఆరు గ్యారంటీలను అడుగు తరని మతాలు, కులాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు న్యాయబద్ధంగా వచ్చే రిజర్వేషన్లలో 4శాతం రిజర్వేషన్లను తీసేసి ముస్లింలకు ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ.

మతపరమైన రిజర్వేషన్లు ఉండకూడదని అంబేద్కర్ గారు రాజ్యాంగంలో రాస్తే, గౌరవ సుప్రీంకోర్టు తీర్పు చెప్పినా కూడా..దానిని ధిక్కరించి మతపరమైన రిజర్వేషన్లను అమలు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. 2011లో యూపీఏ ప్రభుత్వంలో మతహింస చట్టాన్ని తీసుకొద్దామని సోనియాగాంధీ ప్రయత్నం చేశారు. బీజేపీ అడ్డుపడకపోతే ఆ మతహింస బిల్లు కూడా పాస్ అయ్యేది. ఓట్ల కోసం మతాలకు రిషర్వేషన్లు పెట్టిందే కాంగ్రెస్ పార్టీ.

జీఎచ్ఎంసీలో మతపరమైన రిజర్వేషన్ల వల్ల చాలా మంది బీసీ నాయకులు అవకాశాలు కోల్పోయారు. ఈ విషయం రేవంత్ రెడ్డికి తెలియదా..?. రేవంత్ రెడ్డిది టీడీపీ, సమైక్యాంధ్ర డీఎన్ఏ. భూములు కొనాలే..అమ్మాలే. గుంపు మేస్త్రీ పదవి వస్తే రాష్ట్రాన్ని పరిపాలించొచ్చని ఎన్నికల ముందు చెప్పిన రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ దందాలే చేస్తున్నడు.

మత రిజర్వేషన్లను తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని రేవంత్ రెడ్డికి తెలియదు. ఓట్ల కోసం తీవ్రవాదులకు మద్దతు తెలిపిన పార్టీ కాంగ్రెస్ పార్టే. పాతబస్తీలో తీవ్రవాదుల డెడ్ బాడీలను ఊరేగిస్తే రేవంత్ రెడ్డి రైట్ హాండ్ షబ్బీర్ అలీ పాల్గొన్నడు.

కాంగ్రెస్ హయాంలో పౌరసరఫరాల శాఖ మంత్రి కాసు కృష్ణా రెడ్డి పాతబస్తీలోకి వెళ్తే తన పర్మిషన్ లేకుండా ఎలా వస్తరని ఒవైసీ లాఠీలు పట్టుకుని తరిమిండు. అవన్నీ రేవంత్ రెడ్డి యాదిపెట్టుకోవాలి. కేసీఆర్‌కు ప్రజలు రెండు సార్లు అవకాశం ఇస్తే.. తాను, తన కుటుంబమనే అహంకారంతో వ్యవహరించారు. అందుకే అధికారం నుంచి ప్రజలు దించేశారు. 4 నెలల్లోనే రేవంత్ రెడ్డి అహంకారం ప్రజలకు తెలిసింది.

బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల విషయంలో భారతీయ జనతా పార్టీ ప్రజల వెంటనే ఉంటది. మీ రిజర్వేషన్లను ముస్లింలకు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ చూస్తున్నది. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అని చెప్పి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ లబ్ధి పొందింది. ఇప్పుడేమో రిజర్వేషన్ల పేరుతో పార్లమెంటు ఎన్నికల్లో లాభం పొందాలని చూస్తున్నరు.

వాళ్ల సోషల్ మీడియా, అంటగాగిన వార్త పత్రికల ద్వారా ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్నరు.

కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే రాహుల్ గాంధీ తెలంగాణకు ముఖ్యమంత్రి అయితడని కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేందర్ రావు అంటున్నడు. పని గట్టుకొని రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ సోషల్ మీడియా చేస్తున్న ఫేక్ న్యూస్ ప్రచారాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించి, కాంగ్రెస్ వ్యవహారాన్ని ప్రజల సాక్షిగా ఎండగడ్తామని హెచ్చరిస్తున్నాం.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 30, ఏప్రిల్ 2024

# ప్రజల కోసం సైనికుడిలా పనిచేస్తా..

- పాల ఫ్యాక్టరీ ఆవరణలో చిట్టి విగ్రహాన్ని పెడతాం
- పశ్చిమ నియోజక వర్గ బీజేపీ అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ చౌదరి
- సుజనా సమక్షంలో బీజేపీలో చేరిన కాంగ్రెస్ సీనియర్ నేత పోతిన బేసు



**విజయవాడ,మహానాడు:**
ప్రజల కోసం తాను సైనికుడిలా పనిచేస్తానని, పశ్చిమ నియోజక వర్గ బీజేపీ అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ చౌదరి అన్నారు. సుజనా సమక్షంలో విజయవాడ పశ్చిమ సీనియర్ కాంగ్రెస్ నేత పోతిన బేసు కంతేశ్వరుడు పెద్ద సంఖ్యలో అనుచరులతో బీజేపీలో చేరారు. పశ్చిమలో ఎంతో రాజకీయ చరిత్ర ఉన్న నగరాలు బీజేపీలో చేరి దేశ భవిష్యత్తు కోసం కలిసి రావడం శుభ పరిణామమని అన్నారు. పాల ఫ్యాక్టరీ కోసం స్థలం ఇచ్చిన మరుపిల్ల చిట్టి కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టిస్తానని హర్ష ధ్వానాలు మధ్య సుజనా ప్రకటించారు.

జగన్ అరాచక పాలనతో ప్రజలు విసిగిపోయారని ఇపుడు కళ్ళు తెరచిన వారు వైసీపీని సాగనంపేందుకు నిర్ణయానికి వచ్చారని, పశ్చిమలో భారీ మెజారిటీతో గెలిపిస్తే ప్రజలకు సైనికుడిలా పనిచేస్తానని సుజనా స్పష్టం చేశారు. బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ అధ్యక్షత వహించిన ఈ సభలో బేసు కంటేశ్వరుడు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచేందుకు విజన్ ఉన్న సుజనా చౌదరిని భారీ మెజారిటీతో గెలుపించుకుంటామన్నారు. ఆదర్శమైన రాజకీయాలు చేసే సుజానాని గెలిపించుకోవాలని నాగుల మీరా కోరారు. జన సేన కన్వీనర్ బా డిత శంకర్, మాజీ మేయర్ తాడి శకుంతల, ఉత్తమ భందారీ, పైలా సోమినాయుడు, పోతిన వెంకటేశ్వర రావు. దాడి రత్నాకర్ తదితరులు కూడా ప్రసంగించారు.

# మిర్చి పంటలను కాపాడింది టీడీపీ ప్రభుత్వమే

- పయ్యావుల కేశవ్

**విడపనకల్ ఏప్రిల్ 29:**
మండల పరిధి జనార్దనపల్లి, వేల్పుమడుగు, పెద్ద కొట్టాల పల్లి,వి కొత్తకోట, విడపనకల్, ఆర్. కొట్టాల గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పయ్యావుల కేశవ్ రోడ్ షో ఆయా గ్రామాలలో పయ్యావుల కేశవ్‌కి మహిళలు హారతులతో స్వాగతం పలికారు కార్యకర్తలు, నాయకులు భారీ జనసందోహం నడుమ కేశవ్ రోడ్ షో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..

విడపనకల్ మండలంలో రైతులకు జిబిసి ఆయుపట్టు, దీని క్రింద సాగుచేసిన మిర్చి ఇతర పంటలను టీడీపీ హయాం 2016లో జిబిసి కి సాగునీరు బంద్ అయితే ఆరోజు ప్రభుత్వాన్ని ఒప్పించి గవర్నమెంట్ ఇంజనీర్లు కాదంటే.. ప్రవేట్ ఇంజనీర్ల ద్వారా సర్వే చేయించి హంద్రీనీవా నీటిని జిబిసి కాలువకు మళ్లించి వేల ఎకరాల మిర్చి పంటలను కాపాడింది టీడీపీ పార్టీనే.

**అసాధ్యమైన పనిని సుసాధ్యం చేసింది ఈ పయ్యావుల కేశవ్‌వే..**

ప్రస్తుతం 2016లోని పరిస్థితి మిర్చి రైతులకు ఈసారి ఏర్పడితే అధికార పార్టీలో ఉన్నా కూడ విశ్వేశ్వరెడ్డి ఒక్క ఎకరానికి కూడ సాగునీరు అందివ్వలేకపోయాడు. దీనితో మిర్చి రైతులు వందల కోట్లు రూపాయలు నష్టపోయారు. పెద్ద కొట్టాలపల్లిలో హంద్రీనీవా కాలువ పనులు చేసి ఉంటే వేల ఎకరాలు సాగులేకి వచ్చేవి అని పేర్కొన్నారు. అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఒక్క గంప కాలువ మట్టి కూడ తీయించలేకపోయింది అన్నారు.

జనార్ధన పల్లిలో టీడీపీ ప్రభుత్వంలో 245రేషన్ కార్డులు ఉంటే 84రేషన్ కార్డులు ఈ ప్రభుత్వం తొలగించింది. 99పెన్షన్లు వస్తుంటే 33తొలగించారు.

ఈ గ్రామంలో స్కూల్స్ కావచ్చు, అంగన్వాడీ కేంద్రం కావచ్చు, సిసి రోడ్లు కావచ్చు, మండల కేంద్రం నుంచి జనార్దన పల్లికి తారు రోడ్డు కావచ్చు.. విడపనకల్ సత్యసాయి వాటర్ ప్రాజెక్ట్ నుండి వేల్పుమడుగు మీదగా పైప్ లైన్ వేయించింది నేనే అన్నారు. జనార్దనపల్లికి ఏమి చేసిన కూడ అది పయ్యావుల కేశవ్ తప్ప వేరే ఎవరూ చేయలేదని పేర్కొన్నారు.



# దావులూరి ఆనంద్ టీడీపీలో చేరిక

**కావలి,మహానాడు:**
కావలి పట్టణం ముసునూరుకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు దావులూరి ఆనంద్ తెలుగుదేశం పార్టీలో చేరారు.. ఆయనతో పాటు పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.. కావలి టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి, ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ 2024 మార్చి 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కావ్య క్రిష్ణారెడ్డి ని ఎమ్మెల్యే గా గెలిపించడానికి మేము అందరం కలసి కృషి చేస్తామని తెలిపారు..



# పులివెందుల మున్సిపాలిటీలో వైసీపీకి షాక్

- రోజురోజుకు వైసీపీ నుంచి టీడీపీలోకి పెరుగుతున్న వలసలు

**పులివెందుల,మహానాడు:**
పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని నగరిగుట్ట లోని సున్నం బట్టి ఏరియాలోని రామాంజి సుమంత్ బాబు సాయి కుమార్ చౌడయ్యా బాలజగన్నాథ్ రెడ్డి, కుళ్లాయప్ప ,అసలామ్ సాయి చరణ్ రెడ్డి, చెన్నారెడ్డితో సహా పలు కుటుంబాలు పులివెందుల టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. వీరికి కండువాలు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పులివెందుల మున్సిపాలిటీ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజల ఆస్తిపై జగన్ కన్ను

- కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ

**విజయవాడ,మహానాడు:**
జగన్మోహన్ రెడ్డి అధికారం వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ఎటుచూసినా దాడులు అక్రమాలు మాత్రమే కనపడ్డాయి తప్ప, ఎక్కడ అభివృద్ధి కనబడలేదని అన్నారు. ముఖ్యంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో వ్యవసాయం అస్తవ్యస్తంగా మారిందని పంట కొనుగోలు సమయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల రైతుల పూర్తిగా నష్టపోతున్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా నూతనంగా ప్రవేశ పెట్టిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ విధానం వలన రాష్ట్రంలోని ప్రజలకు ఒక గుదిబండలాగా ఉందని అన్నారు. ఈ జీవో ప్రకారం ఒక భూమి యొక్క రిజిస్ట్రేషన్ ఒరిజినల్ డాక్యుమెంట్స్ ప్రభుత్వం వద్దనే ఉంచుకొని దాని యొక్క నకలు ఆ భూమి యజమానినికి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇదేగాని జరిగితే రాష్ట్రంలోనే ప్రతి ప్రతి ఒక్కరూ నష్టపోతారని తెలియజేశారు.



# ఖజానాకు ఆ 'కిక్కే' వేరప్పా!

- మద్యనిషేధంపై మాట తప్పిన జగనన్న
- మద్యనిషేధం చేసిన తర్వాతనే ఓట్లు అడుగుతానన్న డైలాగు
- ఐదేళ్లలో మద్యం ఆదాయంతో ఖజానాకు కిక్కు
- తాగుబోతులను తాకట్టుపెట్టిన జగన్ సర్కారు
- తాగుబోతుల జేబు చూపించి 40 వేల కోట్ల అప్పు
- ముందుమాట 'మందు'మాటయింది
- మాట తప్పిన జగనన్నపై అక్కాచెల్లెమ్మల మండిపాటు

(మార్తి సుబ్రహ్మణ్యం)

చైనాలో పిచ్చుకలు ఏడాదికి 6.5 కేజీల బియ్యం తింటున్నాయని ప్రభుత్వం గ్రహించింది. ఆ బియ్యాన్ని కాపాడితే సుమారు 60 వేలమందికి ఆహారం దొరుకుతుందని భావించింది. దానితో సుమారు 30 లక్షల పిచ్చుకలను చంపేసింది. వాటి గుడ్లను పగులకొట్టేసింది. అయితే దానివల్ల పంటలకు పురుగుపట్టి, తినడానికి తిండిదొరక్క ఆ తర్వాత 1958-61 సంవత్సరాలలో తీవ్రమైన కరువు వచ్చింది. 4.5కోట్ల మంది చనిపోయారు. కళ్లు తెరిచిన చైనా కమ్యూనిస్టులు, రష్యా కమ్యూనిస్టు సర్కారు సాయం, అడిగి లక్షల సంఖ్యలో పిచ్చుక గుడ్లు దిగుమతి చేసుకుందట.

ఈ కథ ఈ ఎన్నికల సమయంలో ఎందుకనే కదా మీ డౌటనుమానం? చైనా పిచ్చుకలకు-ఆంధ్రా మందుకు బాదరాయణ బంధం ఉంది మరి. ఎలాగంటారా?.. గత అసెంబ్లీ ఎన్నికల ముందు వైసీపీ అధినేత జగన్.. అధికారం లోకి వచ్చిన తర్వాత ఆయన క్యాబినెట్ మంత్రి అంబటి రాంబాబు శాసనసభలో చేసిన ప్రసంగానికి, చైనాలో పిచ్చుల హత్యలకు పోలిక ఉంది కాబట్టే ఈ కథ!

ముందుమాట 'మందు'మాటయింది. గత ఎన్నికల ముందు.. 'సంపూర్ణ మద్యపాన నిషేధం అమలుచేసిన తర్వాతనే ఎన్నికల్లో ఓట్లు అడుగుతాం. కేవలం స్టార్ హెూటళ్లకు మాత్రమే దానిని పరిమితం చేసి అక్కా షెల్లెమ్మల ముఖంలో షిక్కటి షిరునవ్వు చూస్తా' అని, జగన్ ఎన్నికల సభలో హామీలు గుప్పించారు. మహిళలు-అవ్వా తాతలు, జగనన్న చెప్పింది నిజమేనని నమ్మి వైకాపాకు ఓట్లు కుమ్మేశారు.

అధికారంలోకి వచ్చిన జగనన్న ప్రభుత్వం వైన్‌షాపులు రద్దు చేసింది. ఇంకేముంది? మాటతప్పడం- మడమ తిప్పడం అలవాటులేని షీఎం జగనన్న.. తన మాట నిలబెట్టుకునే పని మొదలుపెట్టారని, 'అక్కషెల్లెమ్మలు షిక్కటి షిరునవ్వు'లు చిందించారు. ఆ తర్వాతే మొదలయింది అసలు కథ. మూయించిన వైన్‌షాపుల స్థానంలో, సర్కారు మందు షాపులు పెట్టించారు. పోనీ అందులో మందుబాబులు తాగే రెగ్యులర్ బ్రాండ్లు ఉన్నాయా? అంటే అవీ లేవు. అన్నీ జే బ్రాండ్లేనన్నది మందుబాబుల గోస.

జగనన్న పార్టీకి ఎన్నికల ముందు పెట్టుబడి పెట్టిన, 'రాయలసీమ పెద్దారెడ్ల' చేతికి డిస్టలరీస్.. ఆదాయ వ్యవహారాలను చెన్నై తమ్ముడు అనిల్‌కు అప్పగించారన్నది విపక్షాల ఆరోపణ. ఇంకేముంది? రకరకాల బ్రాండ్లు సర్కారు వైన్‌షాపు ల్లోకి చేరేశాయి. అలాంటి బ్రాండ్లు ఆంధ్రాలో తప్ప, ప్రపం చంలో ఎక్కడా దొరకవు. అలాంటి నాసిరకం మందు ధరలను కూడా, జగన్ సర్కారు ఆకాశమంత పెంచింది. చివరకు బయట రాష్ట్రాల నుంచి లిక్కరు రాకుండా, సరిహద్దులో పోలీసు కాపలా పెట్టిమరీ.. చచ్చినట్లు జే బ్రాండ్లు మాత్రమే కొనేలా చేసింది. గత ఐదేళ్ల నాటి చంద్రబాబు హయాంలో.. క్వార్టర్ ధర నాణ్యమైనది కేవలం 60 రూపాయలుంటే, జగనన్న సర్కారు దానిని ఏకంగా 600 రూపాయలకు పెంచింది.



నాసిరకం మందు తయారుచేస్తున్న కంపెనీలు ప్రజల ప్రాణాలు తీస్తున్నాయని, అందులో ప్రాణాంతకమైన రసాయనాలున్నాయని ఎంపి రఘురామకృష్ణంరాజు అప్పట్లో, తానే స్వయంగా చెన్నై ల్యాబ్ ఇచ్చిన ఫలితాలు బయటపెట్టారు. సర్కారు షాపుల్లో అమ్ముతున్న మద్యంలో.. ఎంత శాతం ప్రమాదకరమైన రసాయనాలున్నాయి? అవి తాగితే ఏయే రోగాలు వస్తాయో స్పష్టంగా వెల్లడించారు.

జగన్ తనకు ఎన్నికల్లో పెట్టుబడి పెట్టిన రెడ్డి కులస్తుల పొట్ట నింపేందుకు.. పేదప్రజల పొట్టకొట్టడమేకాకుండా, ఆడ వారి తాళిబొట్లు తెంపుతున్నారని ఎంపి రాజు అప్పట్లో నానా యాగీ చేశారు. దానితో కదిలిన సర్కారు.. అబ్బే సర్కారీమందు ప్రమాదమేమీకాదు. అమృతంతో సమానమని మహదానందంతో సర్టిఫికెట్ ఇచ్చింది.

అయితే జగనన్న సర్కారు అమ్ముతున్న నాసిరకం మందు వల్ల.. దాదాపు 30 లక్షల మంది ఆరోగ్యం నాశనం చేసుకున్నారని.. అందులో 30 వేలమంది మరణించినందున అది జగన్‌సర్కారు హత్యలేనని, టీడీపీ మహిళా ఎమ్మెల్సీ అనురాధ అప్పట్లోనే ఆరోపించారు. చంద్రబాబు హయాంలో మద్యం ధరలపై బాటి ళ్లను చూపించి మరీ లెక్చరిచ్చిన మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్‌కుమార్‌గానీ, అసెంబ్లీలో నానా గత్తర చేసి



మద్యం బాటిళ్లు పగులకొట్టిన రోజా గానీ.. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మందుధరలు-నాణ్యతపై మాట్లాడితే ఒట్టు.

సర్కారు మద్యం షాపుల్లోని నాసిరకం మందు తాగితే.. అందులోని విషరసాయనాల ఫలితంగా త్వరగా చనిపోతారని చెన్నైలోని ఎస్‌జీఎస్ ల్యాబ్ ఒక నివేదిక ఇచ్చింది.

దేశంలోని పాన్‌షాపుల్లో ఒక పాన్ తీసుకున్నా, డిజిటల్ పేమెంట్లు తీసుకుంటున్నారు. చివరకు ఆటో, ఊబర్, వోలో వంటి వాటిలో కూడా డ్రైవర్లు స్కాన్ చేసి డిజిటల్ పేమెంట్లు తీసుకుంటున్నారు. అది ఆఖరకు తోపుడుబండ్లపై, కూరగాయలు అమ్ముకునే వారికీ అందుబాటులోకి వచ్చింది. కానీ జగనన్న సర్కారు మాత్రం మందుషాపుల్లో డిజిటల్ పేమెంట్ విధానం పెట్టకపోవడమే వింత.

డిజిటల్ ఆర్థిక వ్యవస్థపై ఉపన్యాసాలిచ్చిన జగన్, ఆర్థిక మంత్రి, అధికారులు.. సర్కారు మందుషాపుల్లో వాటిని అమలు చేయకపోవడమే జోక్. అయితే సర్కారు మందు షాపుల్లో అమ్మే డబ్బు.. ఎవరికి? ఎలా? ఎక్కడికి పోతుంది? సర్కారు ఖజానాకు పోతుందా? లేక తాడేపల్లి మీదుగా మరెక్కడికయినా రవాణా అవుతుందో ఇప్పటికీ తెలియని బ్రహ్మరహస్యం. అది వేరే కథ.

సీన్ కట్ చేస్తే.. మందుధరలపై అసెంబ్లీలో జరిగిన రసవత్తరమైన చర్చకు, మంత్రి అంబటి రాంబాబు ఆసక్తికరమైన సమాధానం ఇచ్చారు. 'మద్యం తాగాలంటే షాక్ కొట్టి భయ పడేంత ధరలను కావాలనే పెంచాం. అది మద్యం తాగాలన్న కోరికను చంపేస్తుందని'విచిత్రమైన భాష్యం ఇచ్చారు. ఆ తర్వాత అంబటి వ్యాఖ్యలపై సోషల్‌మీడియాలో సెటైర్లు పేలిపోయాయి. 'జనాలు రోడ్డున అనవసరంగా తిరిగి బండ్లు పాడుచేసుకుంటున్నారనే జగనన్న రోడ్లను బాగు చేయించడపం లేదు'.. ఇసుకను వృధా చేస్తున్నారని దానిని ఆదా చేసేందుకే ఇసుక రేట్లు పెంచేశారేమో' అని వెటకారాలాడారు.

ఇక మూడుదశల్లో మద్యనిషేధం అమలు చేసిన తర్వాతనే, ఎన్నికల్లో ఓట్లు అడుగుతానన్న జగన్.. రాష్ట్రంలోని తాగు బోతులను తాకట్టుపెట్టి రుణం తీసుకోవడం పెద్ద కామెడీ. లాక్‌డౌన్ తర్వాత మద్యం ధరలు పెంచిన సర్కారు, తర్వాత బార్ లైసెన్సు ఫీజుల ద్వారా 180 కోట్ల ఆదాయం సంపా దించుకుంది. ప్రభుత్వ మద్యం దుకాణాల వద్ద టీచర్లను కాపలాపెట్టించిన ఘనత జగన్ కే దక్కింది.

లాక్‌డౌన్ తర్వాత చిల్లరదుకాణాలు కూడా కరోనా భయానికి షాపులు తెరవలేదు. అయితే జగనన్న ప్రభుత్వం మద్యం షాపులను మాత్రం తెరిపించింది. దటీజ్ జగనన్న! బేవరేజెస్ కార్పొరేషన్‌ను తాకట్టు పెట్టి.. 22 వేల కోట్ల రూపాయల రుణం తీసుకున్న జగన్ సర్కారు.. మద్యపాన నిషేధం ప్రకటిస్తుం దనుకోవడం ఓ జోక్ అన్నది ఆర్థికవేత్తల ఉవాచ.

మద్యంపై వచ్చే ఆదాయాన్ని తాకట్టుపెట్టి.. వచ్చే 15 ఏళ్లకు 39,705 కోట్లు బ్యాంకుల్లో అప్పులు తెచ్చారు. మద్యంపై ఇన్ని వేల కోట్లు ఆదాయం సంపాదిస్తూ, లక్షలాది మందిని తాగుబోతుల జేబు గుల్ల చేస్తున్న జగన్ సర్కారు, కనీసం డీ అడి క్షన్ సెంటర్లు కూడా ప్రారంభించకపోవడం మరో విశేషం. ఇన్ని వింతలు-విశేషాలతో, రాష్ట్రాన్ని మద్యంతో విజయవంతంగా నడిపిస్తున్న జగనన్న సర్కారు.. మద్యనిషేధం విధిస్తుందనుకునే వారు, తలకుమాసినవారే లెక్క అన్నది బుద్ధిజీవుల వ్యాఖ్య.

"జగన్ ప్రభుత్వం రాష్ట్రంలోని తాగుబోతులందరినీ తాకట్టు పెట్టి రుణం తీసుకున్న తర్వాత మద్యనిషేధం విధిస్తుందని నమ్మిన వారు వెర్రివాళ్లు కింద లెక్క" అని బీజేపీ అధికార ప్రతినిధి, చార్టెట్ అకౌంటెంట్ కూడా అయిన లంకా దినకర్ ఎద్దేవా చేశారు. సో.. అప్పట్లో అసెంబ్లీలో అంబటి చెప్పిన కథకు-చైనాలో పిచ్చుకలు పెరుగుతున్నాయంటూ వాటిని తగ్గించేం దుకు, చైనా సర్కారు చేసిన పిచ్చుకల హత్యకు బాదరాయణ బంధం ఉందని ఇప్పుడు అర్థమయిందా? పిచ్చుకలు ఎక్కువుంటే బియ్యం తినే స్తాయని చైనా సర్కారు వాటిని చంపేసింది. ఆంధ్రాలో తాగు బోతుల సంఖ్యను తగ్గించాలన్న మహత్తర లక్ష్యంతో మద్యం ధరలు పెంచి, ఖజానాను పెంచుకుందన్నమాట!

5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 30, ఏప్రిల్ 2024

# స్క్రిప్ట్ చదువుతూ చక్కగా అబద్ధాలు చెప్పిన జగన్

- సంపదను సృష్టించడంలో జగన్ రెడ్డి పూర్తిగా విఫలం
- చంద్రబాబు పాలనలో 100 శాతం అభివృద్ధి... జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో 66 శాతం మాత్రమే వృద్ధి
- ప్రతి నెల 9 వేల కోట్ల సంపదను సృష్టించలేక అప్పులపై ఆధారపడిన జగన్ రెడ్డి
- ఏపీ అప్పులపై జగన్ రెడ్డి ప్రభుత్వానికి మొట్టికాయలు వేసిన కాగ్
- సంపద సృష్టికి చంద్రబాబు ట్రేడ్ మార్క్... అప్పులు చేయడంలో ట్రేడ్ మార్క్ గా జగన్ రెడ్డి
- రాష్ట్ర అభివృద్ధి కోసం పాటు పడిన చంద్రబాబు... సొంత కంపెనీల షేర్ల విలువను పెంచుకున్న జగన్ రెడ్డి
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్

విజయవాడ,మహానాడు:

జగన్ రెడ్డి తన మేని ఫెస్టో విడుదల చేస్తూ చంద్రబాబుపై ఎవరో రాసి ఇచ్చిన స్క్రిప్ట్ చదువుతూ చంద్రబాబుకు సంపద సృష్టించడం రాదని, చంద్రబాబు పరిపాలనలో రెవెన్యూలోటు ఎక్కువగా ఉందని, చంద్రబాబు పాలనలో జీడీపీలో అప్పులు ఎక్కువగా ఉన్నాయని విమర్శించారు. ఇది ఎలా ఉందంటే దొంగే తిరిగి పోలీసును దొంగ దొంగ అన్నట్లు ఉంది.

ప్రతి నెల 9 వేల కోట్ల సంపదను సృష్టించుకోలేని స్థితిలో ఉండి.. ఆదాయం ఏమాత్రం పెరగని స్థితిలో ఉండి, అప్పుల మీదే ఆధారపడే జగన్ రెడ్డి చంద్రబాబుకు సంపద సృష్టి రాదని చెప్పడం ఆశ్చర్యంగా ఉంది. గత ఐదు సంవత్సరాలుగా ఏపీలో జరగని పని సంపదను సృష్టించడం ఒక్కటే. కాగ్ లెక్కలు చూసినా జగన్ కు ఇది తెలిసేదేమో.

అప్పులు చేస్తూ ఆర్థికంగా సూపర్ అంటున్నారు. జీఎస్డీపీ పెరిగిందంటున్నారు. అక్కడ జీఎస్డీపీ ఆదాయం కాని సెల్స్ ట్యాక్స్ ఆదాయం కాని ఏదీ పెరగలేదు. ఒక్క ఎక్సైజ్ ఆదాయం తప్ప. కొత్త పరిశ్రమలు కనిపించవు. టీడీపీ సాధించిన ఆదాయ వృద్ధి రేటుతో పోలిస్తే వైసీపీ దాని దరిదాపుల్లో కూడా నిలవదు. అయినా గొప్పలు చెప్పుకుంటున్నారు. పరిమితికి లోబడి అప్పులు చేస్తున్నామంటున్నారు. కాగ్ ఏమో రాజ్యాంగంకు విరుద్ధంగా అప్పులు చేస్తున్నారంటూ వైసీపీ ప్రభుత్వానికి మొట్టకాయలు వేస్తుంది. అప్పులలో మునిగి తేలుతుంటారు. అయినా టీడీపై విమర్శలు చేస్తున్నారు.

కేంద్రం నుండి అప్పులు తెచ్చుకోవడం ఎవరైనా చేస్తారు. రాష్ట్ర పనితనాన్ని చూపించేది రాష్ట్ర ఆదాయం. 2014లో పూర్తిగా లోటు బడ్జెట్ లో ఉన్నప్పుడు చంద్రబాబు అధికారం చెప్పట్టారు. మొదటి సంవత్సరంలో రూ. 29,857కోట్లు ఆదాయం ఉంటే దాన్ని 2019 నాటికి 58,091 కోట్లకు పెంచారు. అంటే దాదాపు 98శాతం వృద్ధి రేటును సాధించారు. రాష్ట్ర సొంత ఆదాయంలో 18.76 శాతం గ్రోత్ ఉంది. సంపదను సృష్టించడం చంద్రబాబుకు చేతకాదని చెప్పిన జగన్ రెడ్డి గత ఐదేళ్లో సాధించిన వృద్ధి రేటు కేవలం 66 శాతం మాత్రమే. సంపద సృష్టించడం చేతగాక 100 శాతం వృద్ధిని సాధించిన టీడీపీపై విమర్శలు చేయడం సిగ్గుచేటు. కాగ్ నివేదికలే దీన్ని స్పష్టం చేస్తున్నాయి.

సంపదసృష్టికి చంద్రబాబు ట్రేడ్ మార్క్ లాంటి వ్యక్తి. విజన్ అనేది ఆయన పేటెంట్ జగన్ రెడ్డి దగ్గరకు కూడా రాలేరు. ఎకనామిక్ ప్లాన్ అనేది చంద్రబాబు నైజం, ముందు చూపు అనేది



ఆయన నైపుణ్యత. జగన్ రెడ్డి సంపను సృష్టించలేరు. జగన్ రెడ్డికి ముందు చూపు లేదు. కాని జగన్ రెడ్డికి కంపెనీలను పెట్టి దాని షేర్లను అమాతం పెంచుకోవడం తెలుసు.

నేను, నాకొరకు, నాకోసం అనేదే జగన్ రెడ్డి ఆలోచన. చంద్రబాబు మాత్రం ప్రజల కొరకు ప్రజల కోసం, ప్రజల చేత అని ఆలోచిస్తారు. ప్రజల కోసం రాష్ట్ర ఆదాయాన్ని ఎలా పెంచాలని ఆలోచిస్తారు. వ్యక్తిగత సంపద ముఖ్యం అనుకుంటే చంద్రబాబు అంబానిని దాటిపోయేవాడు. చంద్రబాబు రాష్ట్ర సంపదే ముఖ్యం అనుకున్నాడు. జగన్ రెడ్డి తన కంపెనీల కోసం మాత్రమే శ్రమ పడ్డారు.

జగన్ రెడ్డి కూల్చివేతలు పర్వం చేపట్టి రాష్ట్రానికి సంపదను సృష్టించడంలో విఫలం అయ్యాడు. టీడీపీ కంటే రూ. 55 వేల కోట్లు లిక్కర్ ఆదాయం సంపాదించారు. టీడీపీ హయాంలో రూ. 72 వేల కోట్ల లిక్కర్ ఆదాయం వస్తే.. వైసీపీ పాలనలో రూ. 1లక్ష 22 వేల కోట్లు లిక్కర్ ఆదాయం వచ్చింది. మద్యపాన నిషేధమని చెప్పి మద్యం మీదే జగన్ రెడ్డి ఆదాయం సంపాదించారు. భూముల ధరలను పెంచారు.

దేశంలోనే అత్యధికంగా డీజిల్ పెట్రోల్ ధరలను పెంచారు. అధిక మొత్తంలో అప్పులు తీసుకుని పెట్టుబడులకు పెట్టింది కేవలం 30 శాతం మాత్రమే. నాడు తీసుకున్న అప్పుల్లో సగానికి పైగా పెట్టుబడులపై ఖర్చు చేసింది. విభజన చట్టంలో 2014 -15 లో రావాల్సిన డబ్బులు రూ. 10,800 కోట్లను కూడా మీరే తీసుకుని మళ్లీ టీడీపై విమర్శలు చేయడం సిగ్గు చేటు


2014 -19 ఏపీ యావరేజ్ గ్రోత్ 10.36 అప్పటి వరకు ఆంధ్రప్రేశ్ చరిత్రలో అదే ఎక్కువ. సంక్షోభంలో ఉన్న రాష్ట్రన్ని అత్యధిక గ్రోత్ సాధించి రికార్డ్ స్థాయిలో నిలబెట్టారు. జగన్ రెడ్డి అధికారం చేపట్టి దాన్ని దిగజార్చి మళ్లీ ఎవరో రాసి ఇచ్చిన స్క్రిప్ట్ చదువుతూ అసత్యాలు అబద్దాలు చెబుతూ.. రాష్ట్ర ప్రజను అప్పుల ఊబిలో ముంచి.. వైసీపీ అనుంగ కాంట్రాక్టర్లకు వేల కోట్లు దోచి పెట్టి మళ్ళీ చంద్రబాబుకు సంపదను సృష్టించడం చేతకాదని చెప్పడం సిగ్గుచేటని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ మండిపడ్డారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఎండ ఇక ప్రచండ'మే'

**తీవ్ర వడగాల్పులు**

హైదరాబాద్, మహానాడు:

తెలుగు రాష్ట్రాల్లో భానుడి ప్రతాపం రోజురోజుకూ పెరిగిపోతోంది. సూర్యోదయం నుంచే వేసవి తీవ్రత కనిపిస్తోంది. గత వారం రోజులుగా ఎండలు మండిపోతున్నాయి. ఏపీ, తెలంగాణల్లో ఈ వారం ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలను దాటేయనున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో నేడు, రేపు తీవ్రవడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. వడదెబ్బ తగిలే ప్రమాదం ఉన్నందున సాయంత్రం వరకు బయటకు వెళ్ళకుండా ఇళ్ళ వద్దనే ఉండాలని సూచిస్తున్నారు.




# సుప్రీంకోర్టులో ఎల్ అండ్ టికి ఎదురుదెబ్బ

- షరావతి పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ కేసులో ప్రతికూల తీర్పు
- సుప్రీం కోర్ట్ , కర్ణాటక హైకోర్టు లో విజయం సాధించిన ఎం ఈ ఐ ఎల్, కె పీ సి ఎల్

న్యూఢిల్లీ, మహానాడు:

సర్వోన్నత న్యాయస్థానంలో ఎల్ అండ్ టి సంస్థకు ఎదురు దెబ్బ తగిలింది. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వసంస్థ కె పీ సి ఎల్ చేపట్టిన శరావతి పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ టెండర్ప్రక్రియను చేపట్టింది. ఎం ఈ ఈ ఎల్ ఈ టెండర్ దక్కించుకుంది. ఈ టెండర్ ప్రక్రియకు వ్యతిరేకంగా ఎల్ అండ్ టి సంస్థ కర్ణాటక హైకోర్టు ను ఆశ్రయించింది . ఎం ఈ ఐ ఎల్ , కె పీ సి ఎల్ ను ప్రతివాదులుగా చేర్చింది. ఈ కేసులో ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు ఎల్ అండ్ టి పిటిషన్ ను కొట్టి వేసింది.

దీనిపై ఆ సంస్థ సుప్రీమ్ కోర్ట్ ను ఆశ్రయించింది. స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. ఎం ఈ ఐ ఎల్, కె పీ సి ఎల్ ను ప్రతివాదులుగా చేర్చింది. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీంకోర్టు ఎల్ అండ్ టి పిటిషన్ ను కొట్టివేసింది. సుప్రీంకోర్టు లో లార్సెన్ & టూబ్రోస్ (L&T)కి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ప్రతిష్టాత్మకమైన శరావతి పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్ట్ కోసం టెండర్ ప్రక్రియను సవాలు చేస్తూ ఆ సంస్థ దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ను సుప్రీం కోర్ట్ కొట్టివేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్ర చూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పిటీషన్పై వాదనలు సుదీర్ఘంగా




విన్న తర్వాత ఎస్ ఎల్ పీనిని కొట్టివేసింది.

టెండర్ దాఖలుకు రాష్ట్రం తగినంత సమయం మంజూరు చేసిందని ఆ సంస్థ బిడ్ను సమర్పించలేకపోయిందని పేర్కొంది. ఎలక్ట్రో-మెకానికల్ , హై డ్రో-మెకానికల్ పనులలో అనుభవం లేదని, ఎల్ అండ్ టి టెండర్లో పాల్గొనడానికి అర్హత లేదని తెలిపింది. ప్రస్తుతం కేపీసీఎల్ ఆధ్వర్యంలో నడుస్తున్న శరావతి పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు టెండర్ను తక్కువ ధరకు కోట్ చేసి ఎంఈఐఎల్ దక్కించుకుంది. ఇదిలా ఉంటె శరావతి పంప్డ్ స్టోరేజీ పవర్ ప్రాజెక్ట్ టెండర్ ప్రక్రియ చెల్లుతుందని ఎల్ అండ్ టీ పిటిషన్ను కర్ణాటక హైకోర్టు కొట్టివేసింది.

# మహిళలే మహారాణులు

- మహిళల ఆర్థికాభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తా
- విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి సుజనా చౌదరి

విజయవాడ,మహానాడు:

మహిళల ఆర్థికాభ్యున్నతి, సంక్షేమం కోసం నిరంతరం పాటుపడతానని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. సోమవారం సితార వద్ద ఉన్న కన్వెన్షన్ సెంటర్లో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి సుజనా చౌదరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సుజనా చౌదరికి వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ కేవీఎల్వీ సతీష్ కుమార్ స్వాగతం పలికారు.

మహిళలు ఇంటికే పరిమితం కాకుండా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ద్వారా తమలోని నైపుణ్యాలతో సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని సుజనా చౌదరి ప్రశంసించారు. మహిళల్లో చైతన్యం రావాలని, ప్రశ్నించే తత్వం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని ఉద్బోధించారు. మహిళల్లో శక్తిసామర్థ్యాలు నైపుణ్యాలు అధికంగా



ఉన్నాయని వారిని ప్రోత్సహిస్తే ఆనందమయ కుటుంబంతో పాటు మంచి సమాజానికి పునాది ఏర్పడుతుందన్నారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన తనకు మహిళా సంక్షేమం మీద పూర్తి అవగాహన ఉందన్నారు.

మహిళలు పారిశ్రామిక వ్యాపార రంగంలో రాణించేలా ఒక లక్ష్యంతో పని చేస్తున్నానని అన్నారు. మహిళలు సేవా కార్యక్రమాలతో పాటు రాజకీయ పరిజ్ఞానం కూడా అలవర్చుకుని రాజకీయాల్లోకి రావాలన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టి మహిళల కోసం 33% శాతం రిజర్వేషన్లు కల్పించిందన్నారు. మహిళలందరూ రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సేవ చేయాలని కోరారు.

# ఉస్మానియాలో విద్యుత్తు, తాగునీటి కొరత అవాస్తవం

- యూనివర్సిటీ విద్యార్థులు ఖాళీ చేయాల్సిన అవసరం లేదు, నిశ్చింతగా చదువుకోండి
- తప్పుడు ప్రకటన ఇచ్చిన అధికారికి షోకాజ్ నోటీసు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



హైదరాబాద్, మహానాడు:

ఉస్మానియా యూనివర్సిటీలో విద్యుత్తు, తాగునీటి కొరత ఉందంటూ చీఫ్ వార్డెన్ తప్పుడు ప్రకటన చేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యుత్తు, తాగునీటి కొరత అంటూ కొంతమంది ప్రకటనలు ఇవ్వడం, సోషల్ మీడియాలో వైరల్ చేయడంతో తాను విచారణకు ఆదేశించినట్టు తెలిపారు. వెను వెంటనే విచారణ చేసిన అధికారులు విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం లేదని ప్రాథమిక నివేదికలో స్పష్టం చేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

తాగునీరు, విద్యుత్తు కొరత మూలంగా మే ఒకటి నుంచి, 31 మే వరకు ఉస్మానియా యూనివర్సిటీ హాస్టల్లు, మెస్ లు మూసి వేస్తున్నట్టు చీఫ్ వార్డెన్ ఒక ప్రకటన చేశారని, దీంతో విద్యార్థుల్లో ఆందోళన మొదలైనట్టు గమనించి తమ ప్రభుత్వం వెంటనే తగు చర్యలు చేపట్టినట్టు తెలిపారు.

ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లోని 33/11 కెవి సబ్ స్టేషన్ నుంచి రెండు ప్రత్యేక 11%ఎజ% ఫీడర్ల ద్వారా నిరంతరం యూనివర్సిటీ మొత్తానికి విద్యుత్ సరఫరా జరిగిందన్న విషయం మీటర్ రీడింగ్ ల ద్వారా స్పష్టమైనట్టు అధికారులు వారి నివేదికలో పేర్కొన్నట్టు తెలిపారు. వాస్తవాలు ధ్రువీకరించుకోకుండా తప్పుడు ప్రకటన చేసిన చీఫ్ వార్డెన్ కు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ద్వారా షోకాస్ నోటీసు జారీ చేసినట్టు తెలిపారు.

యూనివర్సిటీలో చదువుకునే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. విద్యుత్తు, తాగునీటి సదుపాయాలను వెనువెంటనే పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించామన్నారు. యూనివర్సిటీ విద్యార్థులు ఏమాత్రం ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, నిశ్చింతగా యూనివర్సిటీలో ఉండి స్వేచ్ఛగా చదువుకోవచ్చు అన్నారు.

ఖాళీ చేయాల్సిన అవసరం విద్యార్థులకు ఏమాత్రం లేదన్నారు.

గత ప్రభుత్వం అలవాటు మాదిరిగానే ఈ ఏడాది అధికారులు ప్రకటన చేసినట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. గత ఏడాది జారీ చేసిన ప్రకటన తమ వద్ద ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు, నిరుద్యోగులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు.





# తెలుగుదేశం ఆవిర్భావంతోనే మహిళా సాధికారిత

- మహిళలకు ఆర్థిక చేయూత అందించేందుకే స్త్రీ శక్తి
- మంగళగిరిని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దడమే లోకేష్ లక్ష్యం
- స్త్రీ శక్తి, మహిళా మిత్ర, డ్వాక్రా మహిళలతో నారా బ్రాహ్మణి

మంగళగిరి,మహానాడు:

ఇంటికి దీపం ఇల్లాలు, ఇంటికి చక్కదిద్దడం, సమర్థవంతంగా నడిపించడంతో పాటు ఏ రంగంలోనైనా రాణించగల సత్తా మహిళలకు ఉందని శ్రీమతి నారా బ్రాహ్మణి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తాడేపల్లి రూరల్ నులకపేట చైతన్య తపోవన కల్యాణ మండపంలో స్త్రీ శక్తి లబ్ధిదారులు, మహిళా మిత్ర, డ్వాక్రా మహిళలతో బ్రాహ్మణి సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా నారా బ్రాహ్మణి మాట్లాడుతూ.... తెలుగుదేశం ఆవిర్భావంతోనే అన్న ఎన్టీఆర్ మహిళా సాధికారితకు బాటలు వేశారు. అన్న ఎన్టీఆర్ అధికారంలోకి రాగానే రాజకీయాల్లో మహిళలకు 9 శాతం రిజర్వేషన్లు కల్పించారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా నారా చంద్రబాబు నాయుడు మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి వేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు, ఉద్యోగాలు, కళాశాలల్లో యువతులకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేశారు. మహిళల పేరిట ఇళ్ల స్థలాలు, పట్టాలు, రుణాలిచ్చారు. మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం సాధించేలా డ్వాక్రా సంఘాలను నెలకొల్పి వారి జీవితాల్లో వెలుగులు నింపారు.

దీపం పథకంతో 65 లక్షల గ్యాస్ కలెక్షన్లు ఇచ్చారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ మంగళగిరి నియోజకవర్గానికి అనేక సంక్షేమ, సేవా కార్యక్రమాలు చేస్తున్న లోకేష్ ఎమ్మెల్యే అయితే ఇంకెన్ని చేస్తారో ప్రజలు ఆలోచించాలి. లోకేష్ గారి మనసుకు దగ్గరైన పథకం స్త్రీ శక్తి. ఈ పథకాన్ని ఒక్క మంగళగిరిలోనే కాకుండా ఇతర నియోజకవర్గాల్లోనూ అమలు చేయాలని లోకేష్ భావిస్తున్నారు.

మంగళగిరిలో స్త్రీ శక్తి, పెళ్లికానుకలు, ఎన్టీఆర్ సంజీవని వంటి 29 పథకాలను అమలు చేస్తున్నారు... మా పెళ్లయిన తర్వాత ఉన్నతవిద్య అభ్యసించేందుకు లోకేష్ అందించిన ప్రోత్సాహం మరువలేనిది. నేను చదువు నిమిత్తం రెండుసార్లు అమెరికా వెళ్లానంటే అందుకు లోకేష్ ప్రోత్సాహమే కారణం. నన్ను ప్రోత్సహించినట్టే మంగళగిరి నియోజకవర్గంలోని ప్రతి మహిళ వారి సొంత కాళ్లపై నిలబడాలని ఆయన కోరుకుంటున్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా 2600మంది టైలరింగ్ నేర్చుకుని ఉపాధి పొందినందుకు చాలా సంతోషంగా ఉంది. టీడీపీ,బీజేపీ, జనసేన కూటమి అధికారంలోకి వచ్చాక మహిళల ఆర్థిక స్వావలంబనకు మరిన్ని పథకాలు రూపొందించి అమలు చేస్తాం.

### రాక్షసపాలనలో నరకం అనుభవించాం

ఈ సమావేశంలో పలువురు లబ్ధిదారులు నారా బ్రాహ్మణితో తమ జీవన స్థితిగతులను చెప్పుకున్నారు. జ్యోత్స్న అనే మహిళ మాట్లాడుతూ...గడిచిన ఐదేళ్లుగా రాక్షస పాలనలో




నరకం అనుభవించాం. డ్వాక్రా రుణాలు సరిగా అందడం లేదు. నిత్యావసర ధరలు పెంచి మాలాంటి పేద కుటుంబాలను రోడ్డున పడేశారు. పిల్లలకు ఉద్యోగాల్లేవు. మా ఆయనకు ఉపాధి లేక ఇల్లు కడవడం కష్టంగా ఉండేది.

ఆ సమయంలో స్త్రీ శక్తి ద్వారా కుట్టు శిక్షణ తీసుకుని నేను ఉపాధి పొందాను. ఎంతో కొంత సంపాదిస్తు నా కుటుంబానికి అండగా నిలిచారు. మన ప్రభుత్వం వచ్చాక మంగళగిరి చిన్నతరహా కుటీర పరిశ్రమలు తీసుకొచ్చి మరింత మందికి ఉపాధి కల్పించమని కోరుకుంటున్నట్లు చెప్పారు. రజనీ మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకం కింద ఉపాధి దొరకిందని, వేడి నీళ్లకు చన్నీళ్లులా తన సంపాదన కుటుంబానికి ఉపయోగపడుతోందని సంతోషం వ్యక్తం చేసింది.

నారా బ్రాహ్మణి స్పందిస్తూ అధికారంలోకి వచ్చాక మంగళగిరి నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా మార్చేందుకు లోకేష్ ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారని చెప్పారు. మహిళలను ఆర్థికంగా పైకి తీసుకొచ్చేందుకు అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 30, ఏప్రిల్ 2024




టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుని సోమవారం మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు నందికొట్కూరులో కలిశారు. నూజివీడు నుండి రెబల్ అభ్యర్థిగా పోటీకి దిగిన వెంకటేశ్వరరావు నేడు తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు.

## బొల్లా అవినీతి బాగోతాన్ని బయటపెడతాం

- అవినీతిపై ఉన్న శ్రద్ధ...అభివృద్ధిపై లేదు
- వినుకొండలో నేను చేసిన అభివృద్ధి కనిపిస్తోంది
- ఐదేళ్లలో ఆయన ఏమైనా చేశారా?
- టీడీపీ అభ్యర్థి జి.వి.ఆంజనేయులు
- నాగిరెడ్డిపల్లె డ్రైవర్స్ కాలనీలో మక్కెనతో ప్రచారం

**వినుకొండ, మహానాడు:**

వినుకొండ నియోజకవర్గం మొత్తం ప్రతి గ్రామంలో తాను చేసిన అభివృద్ధికి సాక్ష్యాలున్నాయ ని, ఎక్కడకు వెళ్లినా సిమెంటు రహదారులే కనిపిస్తాయని టీడీపీ అభ్యర్థి జి.వి.ఆంజనేయులు పేర్కొన్నారు. అదే సమయంలో ఈ ఐదేళ్లలో ఎమ్మెల్యే బొల్లా చేసింది ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. సోమవారం వినుకొండ మండలం నాగిరెడ్డిపల్లె పంచాయతీ డ్రైవర్స్ కాలనీలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. అంతకు ముందు గ్రామస్థులు వారికి ఘనస్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టారు. స్థానిక వినాయక ఆలయంలో పూజలు చేసిన అనంతరం ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గంలో 12 వేల మందికి ఇళ్లు ఇచ్చా మని, బొల్లా కనీసం 12 ఇళ్లు ఇవ్వలేకపోయారని ఎద్దేవా చేశారు. 28 వేల మరుగు దొడ్లు ఇచ్చానని, బొల్లా ఒక్కటైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. ఇంటింటికీ కొళాయి ద్వారా సురక్షిత తాగునీరు అందించేందుకు పల్నాడు వాటర్ గ్రిడ్ నిర్మాణానికి రూ.640 కోట్లు తెచ్చి పనులు కూడా ప్రారంభించినా వైసీపీ వచ్చిన తర్వాత ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. పల్నాడు వాటర్ గ్రిడ్‌తో పాటు వినుకొండ శాశ్వత తాగునీటి పథకాన్ని కూడా నిలిపివేశారని మండిపడ్డారు. గిట్టుబాటు ధర కల్పించమని అడిగిన రైతును చెప్పుతో కొట్టిందే కాక జైలులో పెట్టించిన దుర్మార్గుడు బొల్లా అని ధ్వజమెత్తారు. ప్రజలు ఓట్లేసి గెలిపించింది రైతును చెప్పుతో కొట్టడానికా అని ప్రశ్నించారు. అతడికి ఎంతసేపు భూముల కబ్జా, ఇసుక, చీప్ లిక్కర్, రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్‌తో వచ్చే ఆదాయంపై ఉన్న శ్రద్ధ పేద



కష్టాలు, అవసరాలపై లేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో పూర్తిస్థాయి విచారణ జరిపించి బొల్లా అవినీతి బాగోతా న్ని ప్రజలు, కోర్టు ముందు ఉంచుతామన్నారు. అవినీతి, బూతుల ఎమ్మెల్యేను చిత్తుచిత్తుగా ఓండిరచాలన్నారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ బొల్లా అవినీతి, అరాచకాలను నియోజకవర్గ ప్రజలకు తెలియజేసి ఆయనను ఓడిరచడానికే తాను పార్టీ మారా ను తప్ప మరో ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. బొల్లా ఎన్నికల అఫిడవిట్‌లో చదువు విషయం లో తప్పుడు సమాచారం ఇచ్చారని, డిగ్రీ ధ్రువపత్రం నిజమైనద్కైతే తేల్చుకోవడానికి ముందుకు రావాలని సవాల్ చేశారు. జి.వి.ఆంజనేయులు, లావు శ్రీకృష్ణదేవరాయలను గెలిపిస్తే వరికపూడిశెల ప్రాజెక్టు, పల్నాడు వాటర్ గ్రిడ్, వినుకొండ శాశ్వత తాగునీటి పథకంతో పాటు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు, మరింత సంక్షేమం అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త నాగశ్రీను రాయల్, నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి యార్లగడ్డ లెనిన్, తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయలు జన్మదిన వేడుకలు



**వినుకొండ, మహానాడు:**

వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లి మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవా రం తన జన్మదిన వేడుకలను నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రజల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వినుకొండ టీడీపీ అభ్యర్థి జి.వి.ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు, కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వంలో అవినీతితో ఆర్థిక లోటు

- అన్ని వ్యవస్థలను సర్వ నాశనం చేశాడు
- విజయవాడ సెంట్రల్ టీడీపీ అభ్యర్థి బోండా ఉమ

**విజయవాడ, మహానాడు:**

జగన్ ప్రభుత్వంలో ఆర్థిక లోటు పెరిగిపోయిందని, రాష్ట్రం అంతా అవినీతి మయం అయిందని విజయవాడ సెంట్రల్ టీడీపీ అభ్యర్థి బోండా ఉమామహేశ్వరరావు విమర్శించారు. వారి అవినీతితో ఎవరూ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావటం లేదన్నారు. స్మార్ట్ మీటర్ల పేరు మీద కోట్ల రూపాయలు దోచుకున్నారు. ఇసుక మాఫియా, మద్యంలో లూఠీ చేశారు. డబ్బు పిచ్చితో రాష్ట్రంలో ఉన్న మధ్యతరగతి కుటుంబాల జీవితాలతో ఆడుకున్నారు. వ్యాపారాలు లేవు, పరిశ్రమలు లేవు. సంక్షేమానికి పెద్దపీట వేశానని చెప్పుకుంటున్న జగన్... సంక్షేమం పేరుతో అప్పు చేసిన 9.55 లక్షల కోట్లు ఎవరి జేబులోకి వెళ్లాయో చెప్పాలని ప్రశ్నించారు. కేంద్రం పేదలకు ఇచ్చే బియ్యం సైతం పక్కదారి పట్టించావ్. ప్రతి వ్యవస్థను



అవినీతి మయం చేశారు. విద్యుత్ చార్జీలు పెంచనని చెప్పి 11 సార్లు పెంచారు. నాసిరకం బ్రాండ్స్ మద్యంతో పేదల జీవి తాలతో ఆడుకున్నారు. మళ్లీ కూటమి అధికారంలోకి వస్తుం దని, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపేందుకు పనిచేస్తుందని తెలిపారు. పరిపాలనని గాడిలో పెట్టేందుకు ప్రజలు కూటమిని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

## అమిత్‌షా డీప్ ఫేక్ వీడియో కేసులో తొలి అరెస్ట్

- దేశవ్యాప్తంగా 10 మందికి నోటీసులు
- అందులో నలుగురు తెలంగాణ
- కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలు
- హైదరాబాద్ గాంధీభవన్‌కు ఢిల్లీ,పోలీసులు
- రిజర్వేషన్ల అంశంపై తప్పుడు ప్రచారమే కారణం

**న్యూఢిల్లీ/హైదరాబాద్, మహానాడు:**

సోషల్ మీడియాలో దుష్ప్రచారం, రిజర్వేషన్లపై తప్పుడు ప్రచారం, అమిత్‌షా డీప్ ఫేక్ వీడియోపై బీజేపీ నేతల ఫిర్యాదు మేరకు ఢిల్లీ,పోలీసులు చర్యలు చేపట్టారు. అమిత్ షా డీప్ ఫేక్ వీడియో కేసులో రితోమ్ సింగ్‌ను ఢిల్లీ,పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. బీజేపీపై తప్పుడు ప్రచారంపై దేశవ్యాప్తంగా మరో 10 మందికి నోటీసులు జారీ చేశారు. రిజర్వేషన్ల విషయంలో బీజేపీపై కాంగ్రెస్ నాయకులు ఫేక్ వీడియో క్రియేట్ చేశారని ఢిల్లీలో బీజేపీ నాయకులు ఫిర్యాదు చేసిన విష యం తెలిసిందే. దీనికి కాంగ్రెస్ సోషల్ మీడియా కారణమని పేర్కొన్నారు. కాగా నోటీసులు ఇచ్చిన 10 మందిలో నలుగురు తెలంగాణ వారు ఉన్నారు. ఢిల్లీ,పోలీసులు సోమవారం ఉదయం కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ మన్నె సతీష్‌కు 91 సీఆర్‌పీసీ కింద నోటీసులు ఇచ్చేందుకు హైదరాబాద్‌లోని గాంధీభవన్‌కు వచ్చారు. ఆయన లేకపోవడంతో టీపీసీసీ అధికార ప్రతినిధి చంద్రశేఖర్‌రెడ్డికి నోటీసులు ఇవ్వగా వివరణకు 15 రోజులు గడువు కావాలని కోరారు. మన్నె సతీష్‌తో పాటు నవీన్, శివకుమార్, తస్లీమాలకు కూడా నోటీసులు ఇచ్చారు. ఇప్పటికే



బీజేపీ నాయకుల ఫిర్యాదు మేరకు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సెక్షన్ 153(అల్లర్లు సృష్టించే ఉద్దేశం), 153ఏ (మతాల మధ్యలో చిచ్చు పెట్టే ప్రయత్నంతో పాటు శత్రుత్వం పెంచే ప్రయత్నం), సెక్షన్ 465 (ఫోర్జరీ చేసినందుకు శిక్ష), సెక్షన్ 469 (ప్రతిష్టకు హాని కలిగించే ఉద్దేశంతో ఫోర్జరీ), 171జీ (ఎన్నికలకు సంబంధించి తప్పుడు ప్రకటనలు), సెక్షన్ 66సీ (చేసిన తప్పుకు శిక్ష అనుభవించడం), సెక్షన్ 505 (దుష్ప్రచారానికి దారితీసే ప్రకటనలు) కింద కేసులు నమోదు చేశారు.

## ధనంజయ రెడ్డికి పార్టీ కార్యక్రమాల్లో ఏం పని.?


- చనిపోయిన వారికి పరిహారంగా రూ.10 లక్షలు ఇవ్వాలి
- ఈ హత్యలకు సీఎస్ జవహర్ రెడ్డి, సీఎం జగన్మోహన్ రెడ్డి బాధ్యత
- ఇంటి వద్దే పెన్షన్ పంపిణీ చేసే సిబ్బంది ఉన్నా ఎందుకివ్వడం లేదు?
- జగన్ కుట్రలో కళంకిత అధికారులూ భాగమయ్యారు
- పెన్షన్ డబ్బులు అకౌంట్లో వేసి బ్యాంకుల చుట్టూ తిప్పి ప్రాణాలు తీస్తారా.?
- మీ రాజకీయం కోసం మండుటెండల్లో వృద్ధుల ప్రాణాలు పణంగా పెడతారా.?
- ఎన్నికల కమిషన్ ఆదేశాలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు
- 33 మంది వృద్ధుల మరణాలకు సీఎం జగన్ దే బాధ్యత..వారి ఉసురు ఊరికే పోదు
- టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

**గూడూరు/కోడుమూరు :**

ఇంటి వద్దే పెన్షన్ పంపిణీ చేసే సిబ్బంది ఉన్నా ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. రాష్ట్రంలో 1.26 లక్షల సచివాలయం సిబ్బంది, 15 వేల మంది పంచాయతీ కార్యదర్శులు, 5 వేల మంది వెలుగు సిబ్బంది, 5 వేల మంది వ్యవసాయ సిబ్బంది, 3 వేల మంది హార్టికల్చర్ సిబ్బంది గ్రామ స్థాయిలో ఉన్నారని... వీళ్లందరితో పంపిణీ చేయిస్తే ఒక్కొక్కరు 45 మందికి మాత్రమే పెన్షన్ ఒక్కరోజులో ఇవ్వొచ్చన్నారు. కర్నూలు జిల్లా, గూడూరులో సోమవారం క్యాంప్ సైట్ లో మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.... “సీఎంగా జగన్మోహన్ రెడ్డి తన బాధ్యతలను విస్మరించారు. జవాబుదారీ తనంతో ఉండాల్సిన సీఎం శవరాజకీయాలు చేస్తున్నాడు. ఇంటి వద్దే పెన్షన్లు పంపిణీ చేయాలి..కానీ స్వార్థ ప్రయోజనాల ఇవ్వడం కుదరదని చెప్తున్నారు. వాలంటీర్లతో పెన్షన్ పంపిణీ చేయొద్దని ఎన్నికల సంఘం చెప్పింది...కానీ వితండ వాదంతో ప్రభుత్వం పెన్షన్ల పంపిణీని రాజకీయం చేస్తోంది. ఏప్రిల్ 1వ తేదీన పెన్షన్ల పంపిణీకి డబ్బుల్లేక...3వ తేదీన పెన్షన్ ఇవ్వాలని మార్చి 28న సర్క్యులేషన్ విడుదల చేశారు. మార్చి 29న వాలంటీర్లతో పెన్షన్లు పంపిణీ చేయొద్దని ఎన్నికల సంఘం ఆదేశాలు ఇచ్చింది.

డబ్బు విడుదల చేయకపోయినా పెన్షన్లు వాలంటీర్లతో పంపిణీ చేయనివ్వలేదు అని వృద్ధులను పదేపదే సచివాలయాల చుట్టూ తిప్పించారు. కావాలనే వృద్ధులను వైసీపీ నేతలు



ఎండల్లో తిప్పించారు. ఈ రకంగా కుట్రలు, కుతంత్రాలు చేసి 33 మందిని బలితీసుకున్నారు...ఈ హత్యల వివరాలు కూడా వాళ్లే చెప్పారు. ఈ 33 మరణాలు ప్రభుత్వ హత్యలే...వారి ఉసురు ఊరికే పోదు. ఇంటి వద్దే పెన్షన్ అందించాలని సీఎస్ ను కోరితే పట్టించుకోలేదు.

### జగన్ చేసే కుట్రలో అధికారులూ భాగమయ్యారు

జగన్ చేసే కుట్రలు, కుతంత్రాలను ఆయన మోచేతి నీళ్లు తాగే అధికారులు అమలు చేస్తున్నారు. 33 మంది మరణాల్లో అధికారులు కూడా భాగమయ్యారు. నెల క్రితం నాటి కుట్రలకు ఇప్పుడు మళ్లీ తెరలేపారు. ఎన్నికల కోడ్ వచ్చాక ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికల కమిషన్ కింద పని చేయాలి. పెన్షన్లు ఇంటి వద్దే పంపిణీ జరిగేలా ఆదేశాలు ఇవ్వాలని సీఎస్, గవర్నర్, ఎన్నికల కమిషన్ ను కలిసి విజ్ఞప్తి చేశాం. గత ఘటనలు పునరావృతం కాకుండా పంపిణీ చేయాలని ఎన్నికల కమిషన్ కూడా చెప్పింది.

సచివాలయాల్లో ఇవ్వకుండా నేరుగా ఇంటి వద్దే ఇవ్వొచ్చు. ఇంటి వద్ద పెన్షన్ ఇవ్వాలని ఎన్నికల కమిషన్ చెప్పినా విన కుండా... ఇవ్వడం కుదరదు...ఇళ్లు తెలీవు అని మొండి కేస్తున్నారు. మొన్నటి దాకా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతా వివరాలు లేవు అని...ఇప్పుడు బ్యాంక్ ఖాతాల్లో వేస్తామని చెప్తున్నారు. అప్పుడు లేని అకౌంట్లు...ఇప్పుడు ఎలా వచ్చాయి.? ఆధార్ లింక్ ఉన్న లబ్ధిదారులకు అకౌంట్లో...మిగతా వారికి ఇంటి వద్ద ఇస్తామన్నారు. 65,49,000 వేల మంది లబ్ధిదారుల్లో 45.92 లక్షల మంది అకౌంట్లు దొరియాయన్నారు. మిగిలిన వారికి ఇంటికి వెళ్లి ఇస్తామన్నారు...మరి వీళ్ల ఇంటి సమాచారం ఎలా దొరికింది.?

రాత్రికిరాత్రి కనుక్కొన్నారా.? 25 లక్షల మంది అనారో గ్యంతో ఉన్నారు...బ్యాంకుల వద్దకు రాలేరు అందుకే నేరుగా ఇస్తామని చెప్తున్నారు...అంతమంది అనారోగ్యంతో ఉన్నారని మీకు ఎలా తెలిసింది...ఎప్పుడు తెలుసుకున్నారు. 25 శాతం మందికి అకౌంట్లు లేవు అన్నారు...వీరికి అకౌంట్లు లేవు అన్న సంగతి మీకు ఎలా తెలుసు.? బోగస్ రిపోర్టులతో కాలయాపన చేస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం బాధ్యతాయుతంగా పని చేయాలి.

### మీ రాజకీయం కోసం మండుటెండల్లో వృద్ధుల ప్రాణాలు పణంగా పెడతారా.?

వృద్ధులకు అకౌంట్లో వేస్తే డబ్బులు పడ్డాయని వారికి ఎలా తెలుస్తుంది...ఎవరు చెప్తారు..వారి వద్ద సెల్ ఫోన్లు ఉంటాయా.? మొన్న సచివాలయాల చుట్టూ తిప్పారు...ఇప్పుడు అకౌంట్లో వేసి బ్యాంకుల చుట్టూ తిప్పుతారా.? బ్యాంకుకు వెళ్లాలంటే కనీసం 5 కి.మీ వెళ్లి తెచ్చుకోవాలి...బ్యాంకు సిబ్బంది లేకుంటే పడిగాపులు కాయాలి. 46 డిగ్రీల ఎండలు కాస్తున్నాయి...మంచినీళ్లు కూడా లేని పరిస్థితి ఉంది. ఈ సమయంలో పండుటాకులను మండుటెండల్లో బ్యాంకుల చుట్టు తిప్పడం సమంజసమా.?

స్లిప్పులు ఇచ్చేందుకు 41,230 మంది బీఎల్వోలుగా పని చేస్తున్నారు. పెన్షన్లు ఇవ్వడానికి బీఎల్వోలను వినియోగించు కుంటే... ఎన్నికల నాటికి స్లిప్పులు ఇవ్వడం కూడా సులభతరం అవుతుంది. 13వ తేదీ జరిగే ఎన్నికలకు 1వ తేదీ నుండే స్లిప్పులు ఇస్తారా.? జీతాల రూపంలో ప్రజల డబ్బులు తినే అధికారులు ఒక వ్యక్తి, పార్టీ ప్రయోజనం కోసం పనిచేయడం కూడదు. టెయింటెడ్ అధికారులు ప్రజాస్వామ్యానికే పెద్ద ప్రమాదం.

ఇంత అసమర్థతతో ఉన్న మీరు ప్రశాంతంగా ఎన్నికలు ఎలా నిర్వహిస్తారు.? ఓటర్లకు ఏం రక్షణ కల్పిస్తారు? పెన్షన్ల విషయంలో ఎవ్వరికి ఏది జరిగినా....చనిపోయినా ప్రభుత్వ హత్యగానే భావించాల్సి ఉంటుంది. పెన్షన్లు ఇంటింటికీ పంపిణీ చేయడం చేతకాకపోతే విధుల నుండి తప్పుకుంటే చేతనైన వాళ్లు పంపిణీ చేస్తారు. సీఎస్ కార్యాలయం ముందు ప్రతి పక్షాలు ఎప్పుడైనా ధర్నాలు చేసిన పరిస్థితి ఉందా.? ఎన్నిసార్లు డిమాండ్ చేయించుకుంటారు?

### వృద్ధుల మరణాలకు జగనే బాధ్యత వహించాలి

పెన్షన్ల పంపిణీ ఆలస్యానికి జవహర్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, శశిభూషన్ బాధ్యత వహించాలి. అధికార యంత్రాంగం కూడా కోడ్ తర్వాత సీఎం కింద పని చేయడానికి వీల్లేదు. మొన్న జగన్ మేనిఫెస్టో విడుదల చేసిన రోజు కూడా ఓ అంశంలో కరెక్టేనా ధనుంజయ్ అని అడిగారు. ధనంజయ్ రెడ్డికి పార్టీ కార్యక్రమాల్లోఏం పని.? ఒకసారి ఎలక్షన్ కోడ్ వచ్చాక సీఎస్, కలెక్టర్ సీఎం ఆదేశాలను పరిగణలోకి తీసు కోకూడదు...అలా చేస్తే ఎన్నికల కోడ్ ఉల్లంఘించినట్లే.

గత నెల ఎంతమందికి పెన్షన్ ఇచ్చారో చెప్పకుండా... ఎంతమంది చనిపోయారో క్లారిటీగా చెప్పారు. ఇంటింటికి పెన్షన్ ఇవ్వండని మేము అడిగాం...ఎన్నికల కమిషన్ అదే చెప్పింది. కుదరదు అని సీఎస్ ఎలా చెప్తాడు.? క్షేత్రస్థాయిలో ఊర్లో ఉండే వ్యక్తే...ఊర్లో వారికి పెన్షన్ ఇవ్వొచ్చు. తెల్లవారుజామున పోటీ పడి పెన్షన్ ఇచ్చామని చెప్పిన మీరు ఇప్పుడెందుకు ఇవ్వరు.? పెన్షన్ల కోసం సచివాలయాల చుట్టూ తిరిగి చనిపోయిన వారికి పరిహారంగా రూ.10 లక్షలు ఇవ్వాలి. ప్రభుత్వ హత్యల కిందే కేసు నమోదు చేయాలి.

ఈ హత్యలకు సీఎస్ జవహర్ రెడ్డి, సీఎం జగన్మోహన్ రెడ్డి బాధ్యత వహించాలి. డబ్బులు విడుదల చేయకుండా పెన్షన్ కోసం సచివాలయాల చుట్టూ తిప్పించడం వల్లే చనిపోయారు. చంపడానికి సచివాలయాల వద్దకు వాళ్లు తీసుకొస్తే.. కాపాడ టానికి మేము నీళ్లు, భోజనం, మజ్జిగ అందించాం. వికలాంగు లకు రూ.6 వేల పెన్షన్ అందిస్తాం. కానీ జగన్ మాత్రం పెంచిన రూ.500 కూడా 2025కు రూ.250, 2029కి రూ.250 పెంచుతానని చెప్పాడు. 2029 ఏప్రిల్ లో పెంచితే కేవలం 3 నెలలు మాత్రమే పెంచిన పెన్షన్ అమలు చేస్తామని జగన్ చెప్పాడు. పెన్షన్ డబ్బును బ్యాంక్ అకౌంట్లో వేస్తే... బకాయి ఉంటే అవి కోత పడే అవకాశం ఉంది.” అని చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 30, ఏప్రిల్ 2024

## హరీష్‌రావు రాజీనామాకు సిద్ధంగా ఉండు..

- రైతు రుణమాఫీ చేసి తీరుతాం
- ఓట్లడిగే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదు
- కాళేశ్వరం, మేడిగడ్డ దుస్థితే నిదర్శనం
- దోచిన డబ్బుతో వెంకట్రామిరెడ్డి ఖర్చు
- ఎన్నికల ప్రచారంలో మంత్రి కొండా సురేఖ



గజ్వేల్, మహానాడు: తొమ్మిదిన్నరేళ్లలో బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఐదు గ్యారంటీలను అమలు చేసి చూపిన కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మండిపడ్డారు. గజ్వేల్ నియోజకవర్గం కొండపాకలో ఆమె మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ చేసిన రుణమాఫీ వడ్డీలకు కూడా సరిపోలేదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోపు రూ.2 లక్షల లోపు రుణమాఫీ చేస్తారని, హరీష్‌రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలని సూచించారు. కేసీఆర్ నియోజకవర్గం గజ్వేల్ తళతళలాడుతుందనుకుంటే మట్టిరోడ్లు కనిపిస్తున్నాయని, ఎలాంటి ప్రగతి జరిగిందో అర్థం చేసుకోవచ్చని ఎద్దేవాచేశారు. కాళేశ్వరం, మేడిగడ్డ దుస్థితే బీఆర్ఎస్ పాలనకు అద్దం పడుతుందని మంత్రి పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి కలెక్టర్‌గా ఉన్నప్పుడు దోచుకున్నదంతా ఇప్పుడు ఎన్నికల ప్రచారానికి ఖర్చు పెడుతున్నాడని ధ్వజమెత్తా రు. బీజేపీ అభ్యర్థి రఘునందన్ కేంద్రం నుంచి దుబ్బాక అభివృద్ధికి నిధులు తెస్తానంటూ నమ్మించి వంచించారని విమర్శించారు. దేవుడి పేరు చెప్పి ఓట్లడిగే వారిని తరిమికొట్టాలని, బీఆర్ఎస్, బీజేపీ చెప్పే మోసపూరిత మాటలను నమ్మి మోసపోవద్దని సూచించారు. అనంత రం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురికి శాలువాలు కప్పి సాదరంగా పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు, మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డుపక్కన చాయ్ హెూటల్‌కు కేసీఆర్...

- యువకులతో కరచాలనం...ఆప్యాయంగా సెల్ఫీలు
- అనుకోని అతిథితో యజమాని పట్టరాని ఆనందం
- మీరు లేకపోవుటే కష్టాలకు కారణమని రైతుల గోడు

ఖమ్మం, మహానాడు: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం బస్సు యాత్రలో ఉన్న కేసీఆర్ ఎల్లంపేట స్టేజీ తండా వద్ద రోడ్డు పక్కనే ఉన్న చిన్న చాయ్ హెూటల్ వద్ద ఆగారు. అనుకోకుండా వచ్చిన మహా నేతను చూసి యజమాని సోందు, కుటుంబసభ్యులు ఉబ్బి తబ్బిబ్బయ్యారు. మిర్చి బజ్జీతో పాటు అల్పా హారం ఇచ్చారు. వారి అతిథ్యాన్ని స్వీకరించిన కేసీఆర్ కాసేపు ముచ్చటించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సోందు ఇచ్చిన చాయ్ తాగారు. అక్కడకు వచ్చిన యువకులతో కరచాలనం చేసి సెల్ఫీలు దిగారు. కేసీఆర్ వస్తున్నారని తెలిసి తండా సర్పంచ్ లాల్సింగ్ సహా పలువురు అక్కడకు చేరుకున్నారు. రైతులు తమకు రైతుబంధు రావడం లేదని, రుణమాఫీ కాలేదని, నీళ్లందక పొలాలు ఎండిపోయాయని, కరెంటు రావట్లేదని గోడు వెళ్లబోసుకున్నారు. దివ్యాంగులు, మహిళలు, వృద్ధులు వారి సమస్యలు చెప్పుకున్నారు. మీరు లేకపోవుటే ఇన్ని కష్టాలకు కారణం సారు...మాయమాటలు నమ్మి మోస పోయినం.. మల్లా మీరే రావాలి అం టూ ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం లేకపోవడం వల్ల ఇన్ని సమస్యలు వచ్చాయని, తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రైతుబంధు, రుణమాఫీ తదితర కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేరే వరకు ఉద్యమిస్తామని భరోసా ఇచ్చారు.

మహబూ బాబాద్ ఎంపీగా పోటీ చేస్తోన్న మాలోత్ కవితను గెలిపించాలని కోరారు. అనంతరం జై కేసీఆర్ అన్న నినాదాల మధ్య ఎల్లంపేట చౌరస్తా తండా నుంచి కేసీఆర్ ఖమ్మం వైపు ముం దుకు కదిలారు.

## దర్శిని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తా

- టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి
- కురిచేడు మండలంలో ప్రచారం



దర్శి, మహానాడు: కురిచేడు మండలం రామాంజనేయ కాలనీ, నాంచార పురం, మునియ్య కాలనీ, ముష్టగంగ వరం గ్రామాలలో సోమవారం దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీకి ఎందుకు ఓటేయాలని ప్రజలే ప్రశ్నిస్తు న్నారంటే ఐదేళ్ల పాలన ఎలా ఉందో అర్థమవుతుందన్నారు. గుక్కెడు మంచినీళ్లు ఇవ్వనందుకు ఓటేయాలా? సాగునీరు ఇవ్వక బీడు భూములుగా చేసినందుకు ఓటేయాలా? అని ప్రశ్నిం చారు. దర్శి అభివృద్ధి బాధ్యత తీసుకుంటాను...నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే విధంగా పారిశ్రామిక అభివృద్ధికి పాటుపడతానని హామీ ఇచ్చారు. సాగు, తాగునీటి సమస్యలు తీర్చేందుకు గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషిచేస్తానని వివరించారు. కాగా ప్రచారంలో పెద్దఎత్తున మహిళలు పూలవర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులరెడ్డిని గెలిపించా లని కోరారు. ఈ ప్రచారంలో మండల టీడీపీ అధ్యక్షుడు పిడతల నెమిలయ్య, కూటమి నాయకులు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రజా మద్దతు కోల్పోవటంతో తిట్ల దండకం

- సీఎం రేవంత్ అదే పనిచేస్తున్నారు..
- కేసీఆర్ ముందు నీ అనుభవమెంత?
- రాజకీయాల నుంచి తప్పుకో
- మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య

హైదరాబాద్, మహానాడు: బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. రేవంత్ రెచ్చగొట్టే ప్రసంగాలు ప్రజలకు ఉపయోగపడవని వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో తిట్లు, శాపనార్థాలు ప్రజల మద్దతు కోల్పోయిన తర్వాత మాట్లాడతారు. సీఎం రేవంత్ రెడ్డి సరిగ్గా అదే చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్‌ను రేవంత్ చచ్చిన పాము అంటున్నారు. 60 లక్షల మంది సభ్యత్వం ఉండి 1.85 శాతం ఓట్లతో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ చచ్చిన పాము ఎట్లా అవుతుంది? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి వంద రోజుల్లో ఆరు గ్యారెంటీల్లో ఎన్ని అమలు చేశారు? పార్లమెంట్ ఎన్నికల రెఫరెండం అంటూనే తిట్ల దండకంతో ప్రజల విశ్వాసం కోల్పోతున్నారని, కాంగ్రెస్ పార్టీ మూడవ స్థానానికి పరిమితం అవుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో టీమ్ వర్క్, హెూం వర్క్ రెండూ లేవని విమర్శించారు. కేసీఆర్ ముందు రేవంత్ రెడ్డి అనుభవం ఎంత? అని ప్రశ్నించారు. ఆయన రాజకీయాల నుంచి తప్పుకోవాలని కోరారు.



## మహిళా సాధికారత చంద్రబాబుతోనే సాధ్యం

- సత్తెనపల్లి టీడీపీ పరిశీలకుడు తాతా
- ముప్పాళ్ల, రాజుపాలెం తెలుగు మహిళలతో సమావేశం

సత్తెనపల్లి, మహానాడు: మహిళా సాధికారత చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని టీడీపీ నియోజకవర్గ పరిశీల కుడు తాతా జయప్రకాష్ నారాయణ అన్నారు. సత్తెనపల్లి ఎన్డీఏ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం పట్టణంలోని టీడీపీ ప్రజా వేదికలో ముప్పాళ్ల, రాజుపాలెం మండలాల తెలుగు మహిళల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జరిగిన మహిళా సంక్షేమం గురిం చి వివరించారు. టీడీపీ రాష్ట్ర నాయకులు భీమినేని వందనాదేవి, మన్నవ శారదా దేవి, నియోజకవర్గ నాయకులు గొర్రెపాటి సుశీల, బండారు సంధ్య తదితరులు మాట్లాడుతూ సైకో పాలనకు చరమగీతం పాడేందుకు మహిళలంతా రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి కన్నా లక్ష్మీనారాయణ, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలను గెలిపించాలని కోరారు. మహిళలంతా సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించా లని కోరారు. ఈ సమావేశంలో తెలుగు



మహిళలు నెల్లూరు అహల్యారాణి, ఎస్.సీతమ్మ, ఆండాలు, తిరుమలశెట్టి రాజ్యలక్ష్మి, కొట్టూరు సంధ్య, రాజుపాలెం, ముప్పాళ్ల మండలాల తెలు గు మహిళలు పాల్గొన్నారు.

## జగన్ సర్కార్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

- ఇసుక అక్రమ తవ్వకాలు నిలిపివేయాలి
- మే 9లోపు అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశం



అమరావతి, మహానాడు:: ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలపై సుప్రీంకోర్టు ధర్మాసనం మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇసుక అక్రమ తవ్వకాలను వెంటనే నిలిపి వేయాలని సోమవారం ఆదేశించింది. ఎన్జీటీ తీర్పును యథాతథంగా అమలు చేయాలని ఉత్తర్వులిచ్చింది. ఇసుక అక్రమ తవ్వకాలపై తీసుకున్న చర్యలపై మే 9వ తేదీ లోపు అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్ర పర్యావరణ, అటవీశాఖను ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే తేదీ లోపు అక్రమ ఇసుక తవ్వకాలపై అఫిడవిట్ దాఖలు చేయాలని సూచించింది. తదుపరి విచారణ మే 10వ తేదీకి వాయిదా వేసింది.

## కాపుల సమావేశంలో కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, మహానాడు: మాచర్ల నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ కాపుల ఆత్మీయ సమావేశంలో సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఫ్యాక్షన్ రాజకీయాలు కావాలో, సంక్షేమ పాలన కావాలో ఆలోచించుకోవాలని కోరారు. మాచర్ల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని తెలిపారు. కూటమిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, కాపు నాయకులు పాల్గొన్నారు.

### వావిలాలకు నివాళి:

స్వాతంత్ర సమరయోధుడు వావిలాల గోపాలకృష్ణయ్య వర్ధంతి సందర్భంగా సోమవారం ఆ మహనీయుడికి సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ నివాళులర్పించారు.



## కాకాణి చేసిన అరాచకాలు ఇవిగో...

- సర్వేపల్లి ప్రజలకు అండగా ఉంటాం
- సోమిరెడ్డి కోడలు శృతిరెడ్డి

సర్వేపల్లి, మహానాడు: పొదలకూరు పట్టణంలో ఆరో రోజు నిర్వహించిన ఎన్నికల ప్రచారం సందర్భంగా సోమవారం మీడియాతో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కోడలు శృతిరెడ్డి మాట్లాడారు. వరదాపురం, ప్రభగి రిపట్నం, మరుపూరు, మొగళ్లూరులో వైట్ క్వార్ట్జ్ మైనింగ్ జరగలేదా..వేల కోట్లు కొల్లగొట్ట లేదా కాకాణి అంటూ ప్రశ్నించారు. సోమిరెడ్డి కుటుంబం ఐదేళ్లు సర్వేపల్లిలో అందుబాటులో లేదంటున్నారు. మా మామయ్య ప్రజలకు అండగా నిలిచి పోరాటం చేయకపోతే గూగూల్ మ్యాప్‌లో సర్వేపల్లి నియోజకవర్గమే మాయమైపోయి ఉండేది. కాకాణి గోవర్ధన్ రెడ్డి సొంతూరు తోడేరులోనూ ఇష్టారాజ్యంగా మైనింగ్ చేశారు. గ్రావెల్, మట్టి తవ్వకాలతో చెరువుల్లో ఏర్పడిన గుంతల కారణంగా తోడేరుకు చెందిన ఏడుగురు యువకులు ప్రాణాలు కోల్పోయిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. విరువూరు రీచ్ నుంచి ఇసుక అక్రమ రవాణా జరగలేదం టారా. ఆ ఇసుకతోనే కరోనా ప్యాలెస్‌కు పోటీగా పొదలకూరులో వైసీపీ నేత ఇల్లు నిర్మాణం చేపట్టలేదంటారా అని నిలదీశారు. ఏ వీధికి వెళ్లినా ప్రతి పదిళ్లలో ఏడిరటిలో కాకాణి బాధితు లున్నారు. దళిత సోదరుడు ఉదయగిరి నారాయణను పొదలకూరు పోలీసుస్టేషన్‌లో చంపేసి చెట్టుకు వేలాడదీసిన విషయం అబద్ధమంటారా అని ప్రశ్నించారు. రోడ్ల పక్కన కూరగాయలు అమ్ముకునే చిరు వ్యాపారులపైనా ప్రతాపం చూపించారు. కాకాణి అండ్ బ్యాచ్ అరాచకాలతో కష్టాలు పడిన, నష్టపోయిన ప్రతి బాధిత కుటుంబానికి మేం అండగా ఉంటాం..న్యాయం చేస్తామని చెప్పారు. అవసరమైతే జాతీయ మహిళ కమిషన్, మానవ హక్కుల కమిషన్, జాతీ య ఎస్సీ కమిషన్‌ను ఆశ్రయించేందుకు కూడా వెనుకాడమని చెప్పారు.

విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో 42వ డివిజన్ శివాలయం సెంటర్‌లో విజయవాడ పార్లమెంటు అభ్యర్థి కేశినేని శివనాథ్ చిన్ని, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ బీజేపీ అసెంబ్లీ అభ్యర్థి యలమంచిలి సుజనా చౌదరి విజయాన్ని కాంక్షిస్తూ యువ నాయకులు కేశినేని వెంకట్ సోమవారం ప్రచారం



## టీడీపీ నేతల సస్పెన్షన్

అమరావతి, మహానాడు: తెలుగుదేశం పార్టీ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించిన పలువురు నేతలను సస్పెండ్ చేస్తూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు ఒక ప్రకటన విడుదల చేశారు. అరకు నియోజక వర్గానికి చెందిన సివేరి అబ్రహాం, విజయనగరం నియోజకవర్గానికి చెందిన మీసాల గీత, అమలాపురం నియోజకవర్గానికి చెందిన పరమట శ్యాంకుమార్, పోలవరం నియోజకవర్గానికి చెందిన ముడియం సూర్యచంద్రరావు, ఉండి నియోజకవర్గానికి చెందిన వేటూకూరి వెంకట శివరామరాజు, సత్యవేడు నియోజకవర్గానికి చెందిన జడ్డా రాజశేఖర్‌లను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు వివరించారు.

8
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 30, ఏప్రిల్ 2024

# క్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకం

- గుంటూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని

**గుంటూరు, మహానాడు:** ఏసుక్రీస్తు బోధనలు మానవ మనుగడకు మార్గదర్శకం, ఏసు బోధించిన శాంతి మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్ సందేశమిచ్చారు. పెదకాకానిలో సోమవారం క్రీస్తు స్వస్తిశాల ప్రార్థనల కార్యక్రమంలో పెమ్మసాని పాల్గొన్నారు. కార్యక్రమంలో సంబంధిత పాస్టర్ల నుంచి పెమసాని ఆశీర్వాదం అందుకు న్నారు. ప్రజా సంక్షేమం కోరే వ్యక్తులకు ఆ ప్రభువు దీవెనలు ఎల్లప్పుడూ అందజేస్తారని, సాటి మనుషుల మేలు కోసం ప్రయత్నించే నాయకులకు ఎప్పుడు మంచే జరుగుతుందని ఈ సందర్భంగా పాస్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పొన్నూరు నియోజకవర్గ అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, తాడికొండ నియోజకవర్గం అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్, గుంటూరు తూర్పు నియోజకవర్గం అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి మహమ్మద్ నశీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబును సీఎంగా చేసుకుందాం

- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.వి.బి.రాజేంద్రప్రసాద్

**పెనమలూరు, మహానాడు:** పెనమలూరు నియోజకవర్గంలోని కాటూరు, గొడవర్రు, ఈడుపుగల్లు గ్రామాలలో సోమవారం కూటమి అభ్యర్థుల్కెన వల్లభనేని బాలశౌరి, బోడె ప్రసాద్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబును సీఎంగా చేసుకుందామని పిలుపునిచ్చారు. జగన్‌రెడ్డిని తరిమికొట్టాలని కోరారు. ఇది మన బిడ్డల, రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన ఎన్నికలని తెలిపారు. ప్రచారంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రిజర్వేషన్లపై తప్పుడు ప్రచారం

# అర్థం చేసుకున్నారు...

- రేవంత్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి
- బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం కుమ్మక్కు
- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, మహానాడు:** బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీలో చేరిన పెద్దపల్లి సిట్టింగ్ ఎంపీ వెంకటేష్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి, మంథని నియోజకవర్గానికి చెందిన మాజీ జడ్పీటీసీ నారాయణరెడ్డి, కార్మిక సంఘ నాయకుడు కాంతారెడ్డి, భూపాలపల్లి గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేష్ నాయక్, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఇతర నాయకులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. లోక్‌సభ ఎన్నికల వేళ ఓటమి భయంతో బీఆర్ఎస్, కాంగ్రెస్.. రెండు పార్టీలు బీజేపీని నిలువరించే ఆలోచనతో జతకట్టారని, వారికి తోడుగా ఎంఐఎం పార్టీ కుమ్మక్కై ఒప్పందంతో భాగంగా తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్లు తీసేస్తారని, హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటి స్తారని ప్రచారం చేస్తూ... తలాతోక లేకుండా వ్యవహరిస్తు న్నాయన్నారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మజ్లిస్ పార్టీ గెలుపు కోసం ప్రయత్నం చేస్తున్నాయని తెలిపారు. ఓల్డ్ సిటీలో ఓవైసీని గెలిపించాలని పార్టీ హైకమాండ్ నుంచి ఆదేశాలొచ్చాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఫిరోజ్ ఖాన్ బహిరంగంగా చెప్పారు. ఇటు కాంగ్రెస్ పార్టీ.. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ మజ్లిస్ పార్టీకి కొమ్ముకాస్తున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దూప్ ఫైటింగ్ చేసుకుంటూ లోక్‌సభ ఎన్నికల్లో డ్రామాను రక్తి కట్టిస్తున్నారని విమర్శించారు. రిజర్వేషన్ల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన అవాస్తమని అన్ని వర్గాల ప్రజలకు అర్థమైందని, స్వయంగా ఆర్ఎస్ఎస్ చీఫ్ ఈ విషయాన్ని ఖండిరచారని తెలిపారు. రేవంత్ రెడ్డికి నైతికత ఉంటే చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరారు.



# బీజేపీని ప్రశ్నించినందుకు నోటీసులిస్తున్నారు...

(మొదటిపేజీ తరువాయి..)

ఆయన ఇచ్చింది ఏమీ లేదు..ఖాళీ చెంబు తప్ప అని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేసేందుకే బీజేపీ 400 సీట్లు కావాలం టోందని రిజర్వేషన్లు కావాలనుకుంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ ప్రాంతం నుంచి వచ్చిన ఖర్గే ఏఐసీసీ అధ్యక్షుడి స్థాయికి ఎదిగారు..ఆయనకు మీరు మద్దతుగా నిలవాల్సిన బాధ్యత ఉంది..గుజరాత్ మోదీకి అండగా ఉన్నట్లే కర్ణాటక ఖర్గేకు అండగా నిలవాలని కోరా రు. ఈ ఎన్నికలు కర్ణాటక వర్సెస్ గుజరాత్ అని పేర్కొన్నారు. మొన్న కర్నాటక, నిన్న తెలంగా ణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది..రేపు దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు.

## వైసిపి నాయకులకు తెలిసింది

# రౌడీయిజం, దుష్ప్రచారం!

- అహర్నిశలు కష్టపడి మంగళగిరి రూపురేఖలు మారుస్తా
- ఆటోడ్రైవర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకుంటాం
- మంగళగిరి నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో నారా లోకేష్



**మంగళగిరి:** వైసిపి నాయకులకు తెలిసింది రౌడీయిజం, దుష్ప్రచారం మాత్రమే, ప్రజలంతా అప్రమత్తంగా ఉండి రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకోవాలని యువనేత నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు. మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం చుక్కపల్లివారిపాలెం, చినపాలెం, శృంగారపురం గ్రామాల్లో నిర్వహించిన రచ్చబండ సభల్లో యువనేత పాల్గొన్నారు.

రచ్చబండ కార్యక్రమానికి ముందు తాడిబోయినవారి పాలెంలో శ్రీకృష్ణ మందిరం, గంగమ్మతల్లి ఆలయాలను సందర్శించారు. తర్వాత చుక్కపల్లివారిపాలెంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, చర్చిలో ఆశీర్వచనాలు తీసుకు న్నారు. అనంతరం రచ్చబండ సభలో లోకేష్ మాట్లా డుతూ... తాను శాసనసభ్యుడిగా ఎన్నికయ్యాక అయిదేళ్లూ అహర్నిశలు కష్టపడి మంగళగిరి రూపురేఖలు మారుస్తా, ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటా, సమస్యల పరిష్కారం కోసం ప్రజలు నా వద్ద రావాల్సిన పనిలేదు, నేను ప్రజలచుట్టూ తిరిగి సేవలందిస్తా.

చంద్రబాబు, పవనన్న పోరాడి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తా. గత ఎన్నికల్లో ఓటమిపాలయ్యాక నాలో కసి పెరిగింది. మంగళగిరి ప్రజల మనసు గెలవాలని నిర్ణయించుకున్నా. సొంత డబ్బుతో 29 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేశా. పాతికేళ్లు ప్రాతినిధ్యం వహించిన వారు కనీసం సిమెంటు బల్ల అయినా ఏర్పాటుచేశారా? నేను చేసిన సంక్షేమంలో పదోవంతైనా చేయగలిగారా?

మంగళగిరి నా సొంతమనుకొని సేవ చేస్తున్నా. ప్రజలు ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే రెట్టింపు కష్టపడి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తా. మంగళగిరిలో పేదరికం లేకుండా చూడాలన్నదే నా లక్ష్యం. అహర్నిశలు శ్రమించి దేశం మొత్త మ్మీద అభివృద్ధి, సంక్షేమాలకు చిరునామా గా మంగళగిరిని మారుస్తా. మీలో ఒకడిగా ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో నన్ను అసెంబ్లీకి పంపండి. అభివృద్ధి అంటే ఎలా మంగళగిరి అనేలా చేసి చూపిస్తా.

### వాలంటీర్లతో ఇళ్లవద్దకే రూ.4వేల పెన్షన్ ఇస్తాం

జగన్ కు శవరాజకీయాలంటే ఇష్టం, 2014లో తండ్రి శవం, 2019తో బాబాయి శవంతో రాజకీయ లబ్ధిపొందారు. ఇప్పుడు పెన్షన్లు ఇవ్వకుండా 32మంది అమాయక వృద్ధులను చంపి వారితో రాజకీయం చేయాలని చూస్తున్నారు. ఒక్కనెల ఓపిక పట్టండి. 3వేల పెన్షన్‌ను 4వేలకు పెంచి వాలంటీర్లతో ఇళ్లవద్దే అందజేస్తాం. జగన్ పాలనలో అడ్డగోలుగా పన్నుల భారం మోపడంతో ఆటోడ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. అధికారంలోకి వచ్చాక ఆటోడ్రైవర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసి సబ్సిడీ రుణాలను అందజేస్తాం.

చీటికిమాటికీ ఫైన్లు, పోలీసుల వేధింపులకు స్వస్తి పలుకుతాం. వారి ఆదాయాన్ని పెంచేవిధంగా చర్యలు తీసుకుంటాం. ఆటోడ్రైవర్లకు అన్నివిధాలా అండగా నిలుస్తాం. ముఖ్యమంత్రి జగన్ కు దళితులంటే చిన్నచూపు. దళితులకు గత ప్రభుత్వం అమలుచేసిన అంబేద్కర్ విదేశీ విద్య, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, ఫీజు రీఎంబర్స్ మెంట్ వంటి 27 సంక్షేమ పథకాలను జగన్ కట్ చేశారు.

అధికారంలోకి వచ్చాక ఎస్సీలకు గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం. గత అయిదేళ్లుగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఒక్కలోన్ కూడా ఇవ్వలేదు. వైసిపి ప్రభుత్వం వచ్చాక దళితులపై దాడులు పెరిగాయి. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను ఎమ్మెల్యే అనంతబాబు హత్యచేసి డోర్ డెలివరీ చేస్తే, ఆయనను వెంటబెటుకుని జగన్ ప్రచారం చేస్తున్నారు. జగన్ అరాచకాలపై దళితులంతా ఆలోచించాలి.

### యువనేత దృష్టికి చుక్కపల్లివారిపాలెం సమస్యలు

రచ్చబండ సందర్భంగా చుక్కపల్లివారిపాలెం గ్రామస్తులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తెచ్చారు. జగన్ ప్రభుత్వం కొర్రీలవేసి పేదబిడ్డలకు విదేశీవిద్య పథకాన్ని దూరం చేస్తోంది. ఫీజు రీఎంబర్స్‌మెంట్ సరిగా జమచేయకపోవడంతో యాజ మాన్యాలు ఇబ్బంది పెడుతున్నాయి. కౌలురైతులకు సాయం, సబ్సిడీలు అందించాలి. చర్చి నిర్మాణానికి నిధులు కేటాయిం చాలి. గ్రామంలో ఆటస్థలం ఏర్పాటుచేయాలి. డ్రైన్లలో పూడికతీయకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని తెలిపారు.

యువనేత లోకేష్ స్పందిస్తూ... జగన్ ప్రభుత్వ నిర్వాకం కారణంగా 6లక్షలమంది విద్యార్థుల సర్టిఫికెట్లు కళాశాలల్లో ఉండిపోయాయి. వన్ టైమ్ సెటిల్ మెంట్ ద్వారా విద్యార్థులకు అందిస్తాం. ఫీజులను నేరుగా కాలేజిలకే చెల్లించేలా పాత ఫీజు రీఎంబర్స్ మెంట్ విధానాన్ని తెచ్చి విద్యార్థులు ఇబ్బందులను తొలగిస్తాం. కౌలురైతు చట్టాన్ని పకడ్బందీగా అమలుచేసి సాయం, సబ్సిడీలు అందజేస్తాం. వ్యవసాయ పెట్టుబడులను తగ్గించి రైతుల ఆదాయాన్ని పెంచుతాం. మంగళగిరిలో ఇథనాల్ ప్లాంట్ ఏర్పాటుచేసి మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధరల లభించేలా చర్యలు తీసుకుంటాం. భూగర్భ డ్రైనేజి, తాగునీటి సౌకర్యం కల్పిస్తాం. గ్రామంలో ఆటస్థలం, చర్చిలకు నిధులు అందించేలా చర్యలు తీసుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారు.

### లోకేష్ ఎదుట చినపాలెం వాసుల సమస్యలు

చినపాలెంలో రచ్చబండ సందర్భంగా స్థానికులు పలు సమ స్యలను లోకేష్ దృష్టికి తెచ్చారు. చినపాలెం నుంచి మహంకాళి అమ్మవారి ఆలయం వరకు రోడ్డునిర్మాణం చేపట్టాలి. గత ప్రభుత్వంలో ఆదరణ పథకం కోసం వాటా చెల్లించాం, వైసిపి ప్రభుత్వం వచ్చాక పనిముట్లు అందించలేదు. బిసి కాలనీ, ఎస్సీ కాలనీల్లో రోడ్లు, కల్వర్టులు నిర్మించాలి. శ్మశానానికి స్థలం కేటాయించాలి. గ్రామానికి బస్ సౌకర్యం కల్పించాలి. గ్రామ పొలాలకు నీరందించే కాల్వకు లాకులు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని చెప్పారు.

నారా లోకేష్ స్పందిస్తూ... మహంకాళి అమ్మవారి గుడి వరకు రోడ్డు నిర్మిస్తాం. ఆదరణ పథకాన్ని పునరుద్ధరించి పనిముట్లు అందజేస్తాం. బిసి, ఎస్సీ కాలనీలకు రోడ్లు నిర్మిస్తాం. గ్రామానికి బస్ సౌకర్యం కల్పిస్తా, భూసేకరణ చేసి శ్మశానవాటికకు స్థలం కేటాయిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. 3132 కి.మీ.ల పాదయాత్రలో ప్రజల సమస్యలు తెలుసు కున్నా. అధికారంలోకి వచ్చాక సూపర్ -6 హామీలను అమలు చేసి పేదలకు అండగా నిలుస్తాం. ఎంపి అభ్యర్థి పెమ్మసాని, ఎమ్మెల్యేగా తనకు అవకాశమిస్తే డబుల్ ఇంజన్ మాదిరిగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని లోకేష్ పేర్కొన్నారు.





జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 30, ఏప్రిల్ 2024



## మూకల అప్పారావు మరణం బాధాకరం

- టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

మంగళగిరి,మహానాడు: నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ఉపాధ్యాయ వాణి ఎడిటర్ మూకల అప్పారావు మరణం బాధాకరం. మూడు దశాబ్దాలకుపైగా ఉపాధ్యాయునిగా కొనసాగి... ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం చేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న అప్పారావు గారు మరణించారన్న వార్తతో షాక్ తిన్నా. ఉపాధ్యాయుల కోసం ఆయన చేసిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమే. అప్పారావు మృతిపట్ల సంతాపాన్ని తెలుపుతున్నా. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేస్తున్నా.



సీఎం బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన విశాఖ డీసీసీ ప్రెసిడెంట్ గొంపా గోవింద రాజు, విశాఖ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జీవీవీఎస్ కమలాకర రావు, పెందుర్తికి చెందిన ఎన్ ప్రసాదరావు (జేసీబీ ప్రసాద్)

# నాకు అప్పుడు సీటు ఎలా ఇచ్చావురా... సన్నాసి?

- చార్జిషీట్లో వైఎస్ పేరును చేర్చింది జగన్మోహన్ రెడ్డే
- ఈ విషయం షర్మిల చెప్పడం కాదు... నాకు కూడా తెలిసిన పచ్చి నిజం
- తల్లి,తండ్రి, ఇద్దరు చెల్లెళ్లను వంచించిన వాడిని ఇంకా కొంతమంది విశ్వసించడం విడ్డూరం
- జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ఎన్నుకుంటే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా ప్రజల ఆస్తులను దోచుకుంటాడు
- ప్రతి ఒక్కరికి ఈ విషయం అర్థమయ్యేలా చెప్పాల్సిన బాధ్యత అక్షరాస్యులదే
- సీనియర్ ఐఏఎస్ అధికారికి ఇవ్వాల్సిన టీటీడీ ఈవో పోస్ట్ ను ఐడిఏఎస్ సర్వీస్‌కు చెందిన అధికారికి ఇవ్వడం ఏమిటి?
- ధర్మారెడ్డి లేకపోతే తిరుమల లో భక్తులు ఇబ్బందులు పడిపోతారని ఆయన పదవీ కాలాన్ని కేంద్ర ప్రభుత్వం పొడిగించినట్లుగా వైకాపా నేతల వింత ప్రచారం
- ఒకవేళ కేంద్ర ప్రభుత్వం పదవీ కాలాన్ని పొడిగించిన ఎన్నికల సంఘం ఎలా అంగీకరిస్తుంది?
- తిరుమల శ్రీవారిని దర్శించుకునే సామాన్య, పేద భక్తుల సౌకర్యార్థం 300 రూపాయల టికెట్ల కోటా ను పెంచాలని, చంద్రబాబు నాయుడుకు వినతి పత్రం అందజేశా
- చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే టీటీడీ ప్రక్షాళన అనంతరం, భక్తులకుఈ తీపి కబురు వినిపిస్తారనే ఆశిస్తున్నా
- కేంద్ర ఎన్నికల సంఘం తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ లను బదిలీ చేయాలి
- ఎన్నికల నిబంధనల ప్రకారం ఫుల్ అడిషనల్ చార్జ్‌తో పనిచేస్తున్న డీజీపీ కొనసాగడానికి వీలు లేదు
- నరసాపురం ఎంపీ, ఉండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రఘురామకృష్ణంరాజు

నరసాపురం, మహానాడు: చార్జిషీట్లో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరును చేర్చింది ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డేనని నరసాపురం ఎంపీ, ఉండి అసెంబ్లీ నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ అభ్యర్థి రఘురామ కృష్ణంరాజు తెలిపారు. ఇది పీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి చెబుతున్న మాట కాదని, నాకు కూడా తెలిసిన పచ్చి నిజమని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరు చార్జి షీట్లో చేర్చకపోతే జైలు నుంచి జగన్మోహన్ రెడ్డి బయటకు రాలేరని తెలుసుకునే , ఆయన పేరును చార్జిషీట్లో చేర్చారని తెలిపారు. తాను జైలు నుంచి బయటకు రావడం కోసమే ఉద్దేశపూర్వకంగా రాజశేఖర్ రెడ్డి పేరును చార్జిషీట్లో చేర్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనని అన్నారు.

సోమవారం నాడు రచ్చబండ కార్యక్రమంలో భాగంగా రఘురామకృష్ణంరాజు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... తల్లిని, చెల్లిని వంచించిన జగన్మోహన్ రెడ్డి, మాటకు ముందు దివంగత నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని అంటుంటారని, ఆ రాజశేఖర్ రెడ్డి ఆత్మను కూడా ఆయన కొడుకుగా వంచించారన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి చక్కగా పరిపాలిస్తున్న సమయంలో ఏదైనా తప్పు జరిగిందంటే, దానికి కారణం జగన్మోహన్ రెడ్డే నని అన్నారు. ప్రభుత్వ నుంచి లబ్ధి పొందిన వారిని భయ పెట్టి అడ్డగోలుగా ఆస్తులను కూడబెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనిని చెప్పారు.

ఇటువంటి కొడుకు నాకు ఎందుకు పుట్టాడని వైయస్ రాజశేఖర్ రెడ్డి బాధపడే వారని, పదవ తరగతి పరీక్షా పత్రాలను అమ్మినప్పుడే ఇంట్లో నుంచి పంపేసి ఉంటే బాగుండేదని అనేవారని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. తల్లిని, ఇద్దరు చెల్లెళ్లను వంచించిన ఈ దుష్ట జగన్మోహన్ రెడ్డిని ఇంకా కొంతమంది ఆయన చెప్పే మాయ మాటలను విని నమ్మడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందన్నారు. కొంతమంది కుల, మరికొంత మంది మత ప్రభావం వల్ల జగన్మోహన్ రెడ్డిని ఎంపిక చేసుకోవడం దురదృష్టకరమన్నారు.

ఎవరైనా సరే... సరైన వ్యక్తిని, సమాజ హితానికి పాల్పడే వ్యక్తి ని ఎంపిక చేసుకోవాలన్న రఘురామకృష్ణంరాజు, మతాన్ని చూసి కాదని నాయకుడి అభిమాతాన్ని చూసి ఎన్నుకోవాలన్నారు . అంతేకానీ... నువ్వు పూజించే దేవుడు, అతడు పూజించే దేవుడు ఒక్కరే అయినంత మాత్రాన నాయకుడిగా ఎంపిక చేసుకోవడమన్నది కరెక్టు కాదని, అది సరైన ప్రాతిపాదిక ఎంత మాత్రం కాదన్నారు. నాయకుడిని ఎన్నుకునే ముందు ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

### మళ్లీ జగన్మోహన్ రెడ్డిని అధికారంలోకి రానిస్తే ప్రజల ఆస్తులు స్వాహా

ఈ దిక్కుమాలిన జగన్ మోహన్ రెడ్డిని తెలివి తక్కువ తనంతో మళ్ళీ అధికారంలోకి రానిస్తే, ప్రజల ఆస్తులు స్వాహా చేస్తారని రఘురామ కృష్ణంరాజు హెచ్చరించారు. జగన్మోహన్ రెడ్డి దరిద్రపు ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రకారం, ఏదైనా భూ సమస్య ఎదురైనా, మూడు నెలల వ్యవధిలో సంబంధిత జిల్లా రెవెన్యూ అధికారిని సంప్రదించాలన్నారు. మళ్లీ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే, కచ్చితంగా ప్రజలు ఇచ్చే ఫిర్యాదులను సదరు జిల్లా రెవెన్యూ అధికారి తప్పక తిరస్కరిస్తారు.

అప్పుడు బాధితులు హైకోర్టును ఆశ్రయించడం మినహా మరొక మార్గం లేదు. జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ లోని ప్రమాదాన్ని ముందే పసిగట్టిన కొంతమంది న్యాయవాదులు, సామాజిక ధర్మంగా ప్రజలకు ఈ విషయాన్ని తెలియజేస్తూ, కోర్టును ఆశ్రయించడం జరిగిందని రఘురామకృష్ణం రాజు గుర్తు చేశారు. న్యాయవాదులపై అబాండాన్ని మోపుతూ, వాళ్లకు భూ వివాదాల కేసు లు లభించవని ఆదాయ మార్గాన్ని కోల్పోతామనే భయంతోనే , ఈ చట్టాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని న్యాయస్థానానికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విన్నవించి, న్యాయవాదుల నోళ్లు మూయించే ప్రయత్నం చేసిందన్నారు.

ప్రతి ఒక్కరూ దయచేసి ఈ ప్రభుత్వం కుట్రను గమనించాలని, ఈ విషయాన్ని విద్యావంతులు నలుగురికి తెలియజేయాలని కోరారు. ప్రతి ఒక్కరికి ఎంతో కొంత ఆస్తి ఉంటుందని, ఆ ఆస్తి పత్రాలను ప్రభుత్వం తన వద్ద పెట్టుకోవడం ఏమిటని రఘురామకృష్ణం రాజు ప్రశ్నించారు. భూముల రీ సర్వే పేరిట, జగన్మోహన్ రెడ్డి ముఖారవింద చిత్రంతో కూడిన సర్టిఫికెట్లు జారీ చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. విశాఖపట్నంలో పెద్ద ఎత్తున భూమాఫియా కు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తెరలేపిందని రఘురామ కృష్ణంరాజు వివరించారు.

చట్టాలను చుట్టాలుగా చేసుకొని ఆర్థిక అరాచకానికి జగన్మోహన్ రెడ్డి పాల్పడ్డారన్నారు. ప్రజల ఆస్తి పత్రాలతో పాటు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలపై కూడా తన ఫోటోలను ముద్రించుకునే పిచ్చి జగన్మోహన్ రెడ్డికి పతాకస్థాయికి చేరుకుందన్నారు. ఇటువంటి పిచ్చి ముదిరిన వ్యక్తులను రాజకీయ చిత్రపటం నుంచి ప్రజలు దూరం చేయాలని రఘురామ కృష్ణంరాజు కోరారు. జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చిన ఈ తలతిక్క చట్టాన్ని తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రద్దు చేయనున్నారన్నారు.

### ధర్మారెడ్డి లేని తిరుమలను మూసివేస్తానని జగన్మోహన్



### రెడ్డి ఏమైనా చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకుంటారేమో?

తిరుమల తిరుపతి దేవస్థానం ( టీటీడీ ) ఈవోగా ధర్మారెడ్డి లేకపోతే, తిరుమలను మూసివేస్తానని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏమైనా చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంటారేమోనని రఘు రామ కృష్ణంరాజు ఎద్దేవా చేశారు. ధర్మారెడ్డి ఈవోగా లేకపోతే, తిరుమలకు వచ్చే భక్తులు ఇబ్బందులకు గురవుతారని పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. భగవంతున్ని భక్తులకు దూరం చేసే విధంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎన్నో నిర్ణయాలను తీసుకుందని గుర్తు చేశారు. శ్రీవాణి పేరిట టికెట్లను పెంచి సామాన్య భక్తులను భగవంతుడిని దర్శించుకోకుండా , అడ్డుకునే ప్రయత్నాన్ని చేశారన్నారు.

శ్రీవాణి పేరిట ఒక్కొక్క టికెట్ ధర పదివేల రూపాయలుగా నిర్ణయించారని, ఒక సామాన్య కుటుంబానికి చెందిన ఐదు మంది వ్యక్తులు, మొక్కు కోసం తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలంటే 50వేల రూపాయలను ఎక్కడ నుంచి తెచ్చి ఇవ్వాలని ప్రశ్నించారు. తమ ఆస్తులను అమ్ముకోవాలా? అంటూ నిలదీశారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం టీటీడీ ప్రక్షాళనలో భాగంగా, గతంలో మాదిరిగానే సామాన్య, పేద భక్తులకు అందుబాటులో ఉండే విధంగా 300 రూపాయల దర్శనం టికెట్ల కోటాను పెంచుతూ తీపి కబురును వినిపిస్తారని రఘురామ కృష్ణంరాజు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ మేరకు తెదేపా అధినేత, కూటమి నాయకుడు చంద్రబాబు నాయుడుకు వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. టీటీడీ ఈవోగా ధర్మారెడ్డి పదవీ కాలాన్ని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన మేరకు ఆయన రిటైర్డ్ అయ్యే వరకు పొడిగించిందని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం పదవీ కాలాన్ని పొడిగించిన, ఎన్నికల సంఘం ఎలా అంగీకరిస్తుందని ఆయన ప్రశ్నించారు. సీనియర్ ఐఏఎస్ అధికారి కి ఇవ్వాల్సిన టీటీడీ ఈవో పోస్టును, జగన్మోహన్ రెడ్డి కేంద్ర సర్వీసులకు చెందిన ధర్మారెడ్డికి కట్టబెట్టడం దారుణమన్నారు.

డిఫెన్స్ అకౌంట్ సర్వీస్ ) విభాగానికి చెందిన ధర్మారెడ్డికి, జగన్మోహన్ రెడ్డికి మధ్యన ఉన్న సన్నిహిత సంబంధాల వల్లే ఆయనకు పూర్తిస్థాయి అదనపు ఈవోగా బాధ్యతలను అప్పగించారన్నారు. ధర్మారెడ్డి తిరుమల లో భక్తులకు సౌకర్యాలు కల్పించే మాట దేవుడెరుగు, ఆయన పూర్తిగా వైకాపా తరపున ఎన్నికల సంఘం అధికారులను దారిలో పెట్టే పనుల్లో నిమగ్నమయ్యారన్నారు.

### కేంద్రం పదవీ కాలాన్ని పొడిగిస్తే ఎన్నికల సంఘం అంగీకరించవద్దు

కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయి అదనపు అధికారిగా పని చేస్తున్న వ్యక్తి పదవీ కాలాన్ని పొడిగిస్తే ఎన్నికల సంఘం అంగీకరించవద్దని రఘురామకృష్ణం రాజు కోరారు. ఎన్నికల సంఘం తగిన చర్యలు తీసుకోకపోతే, ఆ నింద పెను ప్రమాదాన్ని చూపెట్టే అవకాశం ఉందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పూర్తిస్థాయి అదనపు హోదాలో పని చేస్తున్న డిజిపి లను బదిలీ చేయడంలో ఎన్నికల సంఘం ఎందుకో ఆలస్యాన్ని చేస్తుందన్నారు.

ఎన్నికల సమయంలో పూర్తిస్థాయి అదనపు హోదాలో పనిచేస్తున్న అధికారిని నిబంధనల ప్రకారం వెంటనే బదిలీ చేయాలన్నారు. కానీ కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర డిజిపిని బదిలీ చేయకుండా ఉపేక్షించడం వెనుక ఎవరి ప్రభావమైన ఉందా? అంటూ ప్రశ్నించారు. నాకు నరసాపురం పార్లమెంటు స్థానం టికెట్ రాకుండా అడ్డుకున్న వ్యక్తే, ఇంకా ఇన్ఫ్లుయెన్స్ చేస్తున్నారా? అంటూ అనుమానాన్ని వ్యక్తం చేశారు. కొన్ని పత్రికలలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీలను బదిలీ చేసే అవకాశం లేదంటూ వార్తా కథనాలను రాశాయని, ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల సంఘం స్పందించి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు డీజీపీని వెంటనే బదిలీ చేయాలని కోరుతూ లేఖ రాసినట్లు రఘురామకృష్ణం రాజు వివరించారు.

సాక్షి దినపత్రికలో ఒక నలుగురు వ్యక్తుల గురించి రాస్తూ, అందులో నాపై ఉన్న కేసులను ప్రస్తావించడం జరిగిందని రఘురామకృష్ణం రాజు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మోపిన రాజ ద్రోహంతో పాటు, ఇతర కేసులు కాకుండా, గతంలోనూ నాపై ఆ కేసులు ఉన్నాయని గుర్తు చేశారు. మరి అప్పుడు నాకు సీటు ఎలా ఇచ్చావు రా సన్నాసి అని జగన్మోహన్ రెడ్డిని రఘురామకృష్ణంరాజు ప్రశ్నించారు.

ఇలాగే తప్పుడు ప్రచారాన్ని చేస్తే, నేను కూడా ఇంకా ఎక్కువ మాట్లాడాల్సి వస్తుందని హెచ్చరించారు. నీకు యాక్సిడెంట్ జరిగినప్పుడు, నీ తండ్రి ఏమన్నారు... నువ్వు ఎంత పనికిమాలిన పుత్రుడవో, ఇంటలిజెంట్ సుంత వో ప్రజలకు వివరించాల్సి వస్తుందన్నారు. అయినా సాక్షి దినపత్రికలో కట్టు కథలు రాసుకుంటే, నమ్మడానికి అంత వెర్రి వెధవలు ఎవరూ లేరన్నారు.

ఉండి అసెంబ్లీ నియోజకవర్గంలో ఏదో చీఫ్ ట్రిక్కులను ప్లే చేయబోయి బోర్లా పడ్డావు. శివరామరాజును తెలుగుదేశం ముసుగులో ఇండిపెండెంట్‌గా బరిలోకి దించాలన్న నీ ఎత్తుగడను ప్రజలు అప్పుడే పసిగట్టారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్ర రాజకీయ చిత్రపటం నుంచి నిన్ను ప్రజలు బహిష్కరించడం ఖాయమని రఘు రామ కృష్ణంరాజు హెచ్చరించారు.

# ల్యాండ్ టైటిలింగ్ గురించి ..'చదువు కోని' పవన్ అబద్ధాలు

- టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి సర్వస్వం కాదు
- ప్రజల ఆస్తికి పూర్తి భద్రత

వాస్తవాలు:

- అసలు ల్యాండ్ టైట్లింగ్ చట్టం చేయాలని చెప్పింది బీజేపీ ప్రభుత్వమే పవన్
- 2019లో ముసాయిదా చట్టం చేసిన కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం
- దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఈ చట్టం చేయాలని సిఫారసు

కచ్చితమైన హక్కులు ఇచ్చేలా టైటిల్ గ్యారంటీ చట్టాన్ని తేవాలని 40 ఏళ్లుగా దేశంలో ప్రయత్నాలు జరుగుతున్నాయి. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక కచ్చితమైన హక్కులతో ఆధునిక భూ రికార్డులు తయారు చేయాలనే ఉద్దేశంతో లాండ్ టైట్లింగ్ చట్టాన్ని ప్రతిపాదించింది. అన్ని రాష్ట్రాలూ అమలు చేయాలని సూచించింది.

ఆ క్రమంలో తొలిసారి చట్టం చేసిన ఏపీ. వాస్తవంగా ఈ చట్టం ఇంకా రాష్ట్రంలో అమలులోకి రాలేదు. గెజిట్ మాత్రమే జారీ చేసింది. అమలుకు అవసరమైన నిబంధనలు, మార్గదర్శకాలను ఇంకా జారీ చేయలేదు. అవి జారీ అయ్యాక చట్టం అమలవుతుంది.

### 1) కోర్టుల్లో సవాల్ చేయడం కుదరదనేది అపోహ

ఆస్తికి సంబంధించి TRO (Title Registration Officers) చేసిందే తుది నిర్ణయమని, దాన్ని సాధారణ సివిల్ కోర్టుల్లో సవాల్ చేయడం సాధ్యం కాదనే ప్రచారం నిజం కాదు.

టీఆర్‌వో టైటిల్ రిజిస్టర్‌ను నిర్వహించేది ఒక క్లర్క్ మాత్రమే. టైటిల్ అప్పిలేట్ అథారిటీ చెప్పింది చేయడం తప్ప దేనిపైనా సొంతంగా నిర్ణయం తీసుకొనే అవకాశం ఉండదు. రిజిస్ట్రేషన్లు, కోర్టు ఆర్డర్ల ప్రకారమే రిజిస్టర్‌లో అతను మార్పులు చేసే వీలుంటుంది. అభ్యంతరం ఉంటే అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు అప్పీల్ చేసుకోవచ్చు. అప్పటికీ సంతృప్తి చెందకపోతే హైకోర్టును ఆశ్రయించవచ్చు

ఆస్తిని టీఆర్‌వో వివాదాల రిజిస్టర్‌లో చేరిస్తే, దానిపై హైకోర్టులో తప్ప కింది కోర్టుల్లో సవాలు చేయడానికి అవకాశం ఉండదనే ప్రచారం కూడా నిజం కాదు. ఏదైనా ఆస్తిని వివాదాల






రిజిస్టర్‌లో చేర్చడంపై అభ్యంతరం ఉంటే అప్పిలేట్ అథారిటీ దగ్గర అప్పీల్ చేసుకోవచ్చు. అక్కడా న్యాయం జరగలేదనుకుంటే హైకోర్టుకు వెళ్లవచ్చు.

2) ఆస్తికి సంబంధించిన అన్ని వ్యవహారాలు టీఆర్‌వో కనుసన్నల్లోనే ఉంటుందని ప్రజలను భయపెట్టేలా ప్రచారం చేస్తున్నారు. టైటిల్ రిజిస్టర్‌లో రికార్డులు భద్రంగా, సురక్షితంగా ఉంటాయి. అత్యంత కట్టుదిట్టంగా, పారదర్శకమైన విధానంలో టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి వాటిని నిర్వహిస్తారు.

3) టీఆర్‌వో అధికార పార్టీకి చెందిన స్థానిక ఎమ్మెల్యే లేదా ఎంపీ చేతిలో ఉంటారని, రికార్డును ఎప్పుడైనా మార్చేయవచ్చన్నది కూడా విష ప్రచారమే.

ప్రస్తుతం రెవెన్యూ అధికారులు ఉన్నట్టే టీఆర్‌వో కూడా ఉంటారు. ఇప్పుడున్న రెవెన్యూ అధికారులు ఇష్టం వచ్చినట్లు భూమి రికార్డులు మార్చేస్తున్నారా? సెటిల్మెంట్ రికార్డు (ఆర్ఎస్ఆర్)ను రెవెన్యూ వ్యవస్థే తయారు చేసింది. ప్రస్తుతం భూములకు సంబంధించిన బలమైన సాక్ష్యం ఆ రికార్డే. అందులో కోర్టు జోక్యం లేదు. ఈనాం రైత్వారీ పట్టాలిచ్చింది వాళ్లే. ఎస్టేట్ అబాలిషన్ కింద తుది హక్కులు నిర్ధారించిందీ రెవెన్యూ అధికారులే.

ఇప్పుడున్న రికార్డులన్నీ రెవెన్యూ తయారు చేసినవే. అలాంటప్పుడు లాండ్ టైట్లింగ్ చట్టం ప్రకారం, కొత్త రికార్డులు తయారు చేసే పనిని వారికి కాకుండా ఎవరికి ఇస్తారు?

టైటిల్ రిజిస్టర్ ఆన్‌లైన్‌లో ఉంటుంది. అందులో ఏమైనా మార్పులు చేయాలంటే అది అప్పిలేట్ అథారిటీ లేదా కోర్టు ఆర్డర్ ద్వారానే జరుగుతాయి తప్ప వేరే విధంగా అవకాశం ఉండదు. అది కూడా ఆటో మ్యుటేషన్ ద్వారానే జరుగుతాయి.

ఇంతకంటె పారదర్శకం, పటిష్టమైన విధానం ఏముంది?

లాండ్ టైట్లింగ్ యాక్ట్ వచ్చింది వివాదాలు లేని సమాజాన్ని తీసుకువచ్చి, ప్రజలను ఆ వివాదాల నుంచి విముక్తి చేయడం కోసమే. టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి సర్వస్వం కాదు

4) రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన చట్టం ప్రకారం నియమితుడయ్యే భూ ప్రాధికార సంస్థ, టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి (టీఆర్‌వో) పరిధిలోకి ప్రజల స్థిరాస్తులన్నీ వెళ్లిపోతాయన్నది తప్పుడు ప్రచారమే.

లాండ్ టైట్లింగ్ అప్పిలేట్ అథారిటీ ఆర్డర్ లేకుండా టీఆర్‌వో టైటిల్ రిజిస్టర్‌లో ఏ మార్పూ చేసే అవకాశం ఉండదు. టీఆర్‌వో ప్రజల ఆస్తి హక్కుల టైటిల్ రిజిస్టర్‌ను మాత్రమే నిర్వహిస్తారు. అప్పిలేట్ అథారిటీ ఇరు పార్టీల వాదనలు విన్న తర్వాతే ఆర్డర్ ఇస్తారు. ఈ అధికారి జాయింట్ కలెక్టర్, అంతకంటే పైస్థాయి అధికారి మాత్రమే ఉంటారు.

నిజానికి అప్పిలేట్ అధికారి ఆర్డర్ ఇచ్చాక కూడా టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి నేరుగా దాన్ని రిజిస్టర్‌లో మార్పు చేయలేరు. ఆర్డర్ ప్రకారం ఆటో మ్యుటేషన్ జరిగిపోతుంది. ఇక్కడ రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సివిల్ కోర్టుల జోక్యం ఉండదు. దీనివల్ల ప్రజల ఆస్తికి పూర్తి భద్రత ఏర్పడుతుంది.

5) స్థిరాస్తిని కొనుక్కుంటే రిజిస్ట్రేషన్ చేయించుకున్న తర్వాత దాన్ని టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి దగ్గర తిరిగి నమోదు చేయించుకోవాలనేది కూడా స్వార్థపరులు సృష్టించిన అపోహ.

రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే ఆటో మ్యుటేషన్ జరిగిపోతుంది. అలాంటప్పుడు తిరిగి టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి దగ్గర నమోదు చేయించుకోవాలని చెప్పడం ప్రజలను వంచించడమే.

సేకరణ : దేవరశెట్టి శ్రీనివాసరావు



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 30, ఏప్రిల్ 2024



# బుగ్గన అప్పుల కోసం ఢిల్లీలోనే ఉంటారు



బాగుపడిందా అంటే ఏమీ లేదు. ఆర్థిక మంత్రి కాస్త అప్పుల మంత్రిగా మారిపోయాడు. ఈ బుగ్గన అప్పులు తెస్తే.. ప్రజలు తీర్చాలా? మే 13న సీఎంతో పాటు మంత్రి కూడా మాజీ కాబోతున్నాడు. తర్వాత ఎక్కడికి పారిపోతాడో ఎవరికీ తెలియదు. ఈ పిట్టకథల మంత్రి చెప్పే కబుర్లు వినడానికి ప్రజలు సిద్ధంగా లేరు.

### విజన్‌కు...విధ్వేషానికి మధ్య పోరాటం

జగన్‌కు ఓటేసి మోసపోయామని ప్రతి ఒక్కరూ బాధపడు తున్నారు. ఈ ఎన్నికలు.. విధ్వంస పాలనకు.. అభివృద్ధికి సవాల్ లాంటివి. నీతికి అవినీతికి మధ్య జరిగే పోరాటం. విజన్ కి విధ్వేషానికి మధ్య పోరాటం. ధర్మానికి అధర్మానికి పోరాటం. రాతియుగం రాక్షసులకు.. స్వర్ణయుగం సాధకులకు మధ్య పోరాటం. ఇక్కడున్న బుగ్గనకు, అక్కడ సైకో జగన్ రెడ్డికి ఒళ్లంతా అహకారం పెరిగిపోయింది. తమ అహంకారంతో వ్యవస్థల్ని నాశనం చేశారు. అభివృద్ధిని విచ్ఛిన్నం చేశారు. ప్రజల జీవితాలను ఛిద్రం చేసిన దొంగల్ని వదిలి పెట్టకూడదు. జగన్ రెడ్డి ముఠా దోపిడీ ఏ స్థాయికి చేరిందంటే.. చట్టాన్ని వ్యవస్థల్ని చేతల్లోకి తీసుకుని దోచుకుంటున్నారు.

శాస్వతంగా ఉండిపోతామనే భ్రమలో ప్రజల ఆస్తుల కబ్జాకు ప్రయత్నాలు చేశారు. పరదాలు కట్టుకుని తిరిగే ఈ సైకో.. ఇప్పుడు ప్రజల్లోకి వచ్చి మళ్లీ బుగ్గలు నిమురుతున్నాడు. గతంలోనూ ఇలాగే ముద్దులు పెట్టి అధికారంలోకి వచ్చాక పిడిగుద్దులు గుద్దాడు. ముఖ్యమంత్రి సచివాలయానికి పోనివాడికి ఆ పదవిలో ఉండే హక్కుందా? ఐదేళ్లలో ఒక్క రోజు కూడా సచివాలయానిక వెళ్లలేదు. ప్రజలకు చేసింది ఇదీ అని మీడియా ముందు చెప్పలేని సన్నాసి రాష్ట్రానికి అవసరమా? సొంత ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు ప్రయత్నిస్తున్నాడు.

### సీమలో ఒక్క ప్రాజెక్టైనా కట్టారా...ఒక్క పరిశ్రమైనా తెచ్చారా.?

పరిపాలన అంటే అప్పులు కాదు, హరికథలు చెప్పడం కాదని బుగ్గన తెలుసుకోవాలి. ఆర్థిక వ్యవస్థను పటిష్టపర్చా ల్సింది పోయి.. సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టారు. ఆస్పత్రులు, రైతు బజార్లు సహా చివరికి మద్యం ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టారంటే వీరిని ఏమనాలి? రాయలసీమకు జగన్ రెడ్డి ఏమైనా చేశాడా? ఒక్క ప్రాజెక్టు కట్టాడా? ఎక్కడైనా రోడ్డేశాడా. ఒక్క పరిశ్రమ అయినా తెచ్చారా? ఇలాంటి వారికి మరోసారి ఓటు అడిగే హక్కుందా? జగన్ రెడ్డి రంగుల పిచ్చికి రూ.3500 కోట్ల ప్రజల సొమ్ము వృధా చేశాడు. ఇప్పుడు ప్రజలంతా ఏకమై రంగుల పిచ్చోడిని శాశ్వతంగా ఇంటికి పంపించాలి. బడికి, గుడికి, చెట్టుకి, పుట్టకు కూడా రంగులేసుకున్నాడు. గతంలో ఎప్పుడైనా ఇలాంటి పిచ్చోడిని చూశామా?

మరోవైపు ఏం సలహాలిచ్చారో తెలియదు గానీ వందల మంది సలహాదారుల్ని నియమించి రూ.700 కోట్లు వారికి దారబోశాడు. సాక్షి పత్రికకు ప్రకటనల పేరుతో రూ.1000 కోట్లు దోచిపెట్టాడు. రాయలసీమ ప్రజలకు తాగునీరివ్వలేదు. సాగునీటి ప్రాజెక్టులపై పైసా ఖర్చు చేయలేదు. కానీ, సొంత పేపర్‌కు ప్రజల సొమ్ము దారబోశాడు. తాజాగా ప్రజల పట్టాదారు పాస్ పుస్తకాలపై కూడా జగన్ ఫోటో వేసుకునన్నాడు. ఇదేమైనా జగన్ రెడ్డి తాత ఆస్తా? మీ పొలం చుట్టూ ఫోటోలతో సర్వే రాళ్లు వేశాడు. ఇప్పుడు ప్రజల భూములన్నీ జగన్ రెడ్డి తన పేరుతో రాసుకుంటున్నాడు.

బ్రిటీషు వారి కాలం నుండి ప్రతి ఒక్కరికీ భూమి రికార్డులున్నాయి. అడంగల్, పట్టాదారు పాస్ పుస్తకాలన్నీ మన పేరుతో ఉన్నాయి. కానీ, అన్నీ ఆన్ లైన్లో పెట్టేస్తానంటున్నాడు. అక్కడ పేరు మార్చేస్తే మన జీవితాలు బుగ్గైపోతాయి. ఒంటిమిట్టలో ఇలాగే ఒక చేనేత కార్మికుడి భూమిని వైసీపీ నేతలు రాయించుకుంటే ఏమీ చేయలేక కుటుంబంతో కలిసి ఆత్మహత్య చేసుకున్నాడు. మీ భూమి కొట్టేయడానికి వస్తున్న సైకోని తరిమికొట్టాలి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమల్లోకి వస్తే మనం ఏమీ చేయలేని పరిస్థితి దాపురిస్తుంది. జగన్ రెడ్డి ఎంత దుర్మార్గుడంటే ఆరోగ్యశ్రీకి రూ.1500 కోట్లు బకాయిలు పెట్టి పేదల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టాడు.

### ఏ ఒక్క రైతన్నా సంతోషంగా ఉన్నారా.?

ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో ప్రజల జీవితాలు దుర్భరంగా మారిపోయాయి. ఆదాయం పెరగలేదు గానీ ఖర్చులు పెరిగాయి. జీవన ప్రమాణాలు నాశనం చేశాడు. డోన్ సభలో అడుగుతున్నా.. రాష్ట్రంలో ఏ రైతు అయినా బాగున్నాడా? వ్యవసాయాన్ని చంపేశాడు. రైతు మెడ నొక్కేయడంతో దీనావస్థలో ఉన్నారు. గత ఐదేళ్లలో హార్టీకల్చర్ ఏమైనా బాగుపడిందా? డ్రిప్ ఇరిగేషన్ గతంలో 90శాతం సబ్సిడీతో అందించాను. ఇప్పుడు ఇస్తున్నారా?

వ్యవసాయం ఎండిపోతోంది. హార్టీకల్చర్ హబ్‌గా ఉండాల్సిన రాయలసీమను నాశనం చేస్తున్నాడు. పండ్లు, కూరగాయలతో కళకళలాడాల్సిన సీమ రైతు ఆందోళనతో ప్రాణాలొదులుతున్నాడు. అందుకే అన్నదాత పథకంతో ప్రతి రైతుకు ఏటా రూ.20 వేలు ఇచ్చి అండగా నిలుస్తాను. మన హామీలన్నీ ప్రజల్లోకి వెళ్లేలా కార్యకర్తలు పని చేయాలి. గడపగడపనా మన హామీలు వివరించాలి.

### పెరిగిన ధరలతో ప్రజలు భయపడుతున్నారు

నిత్యావసర వస్తువుల ధరలు గతంలో ఎంత ఉన్నాయి. ఇప్పుడెంతున్నాయి. కిరాణా షాపుకెళ్తే పేదలు భయపడిపోతున్నారు. ధరలు పెరిగుతున్నప్పుడు నియంత్రించాల్సిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. రూ.60 ఉన్న క్వార్టర్ మద్యం ఇప్పుడు రూ.200 చేశాడు. పెరిగిన రూ.140 ఎవరి జేబుల్లోకి పోతున్నాయి. గతంలో కొద్దో గొప్పో ఇంటికి వచ్చే సొమ్మును ఈ జగన్ రెడ్డి గుంజుకుంటున్నాడు. కల్తీ మద్యం కారణంగా 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారు.

ఈ దుర్మార్గుడు తన ధన దాహం కోసం వేలాది మంది మహిళల మాంగళ్యాలు తెంచాడు. ఈ నాసిరకమైన మద్యాన్ని అరికట్టే బాధ్యత నాది. జే బ్రాండ్లు కనిపించకుండా చేస్తా. దోచుకున్న డబ్బు మొత్తాన్ని కక్కిస్తాను. ఢిల్లీ లిక్కర్ స్కాం కంటే ఏపీలో జగన్ రెడ్డి చేస్తున్న లిక్కర్ స్కాం చాలా పెద్దది. ఈ సారా ముఠాను రాష్ట్రం నుండి తరిమికొడదాం. మరోవైపు ఏ కిల్లీ కొట్టుకు వెళ్లినా గంజాయి, డ్రగ్స్ దొరుకుతున్నాయి. మన పిల్లల్ని గంజాయికి అలవాటు చేసి వారి జీవితాలు నాశనం చేస్తున్నాడు. ఇలాంటి పార్టీ మనకు అవసరమా? బిడ్డల భవిష్యత్తే తల్లిదండ్రులకు ముఖ్యం. కానీ, జగన్ రెడ్డి చేస్తున్న ఈ అరాచకం నుండి మీ బిడ్డల్ని కాపాడే బాధ్యత నేను తీసుకుంటానని ప్రమాణం చేస్తున్నా.

### నేనొస్తే కరెంట్ ఛార్జీల పెంపు ఉండదు

జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచాడు. నేనొస్తే కరెంటు ఛార్జీలుండవ్. తిరిగి కరెంటు మిగులు చేసేలా ప్రోత్సహిస్తా. ఆ కరెంటును అమ్మి సొమ్ము చేసుకునే ప్రణాళికలు నావి. తన కమిషన్ల కోసం బయట మార్కెట్లో కరెంటు కొని జలగలా రాష్ట్రాన్ని పీల్చడం జగన్ రెడ్డి తెలివితేటలు. ఆర్టీసీ ఛార్జీలు పెంచాడు. చెత్తపై పన్ను వేశాడు. నేను అధికారంలోకి రాగానే చెత్త పన్ను రద్దు చేస్తా. ఈ గాలి మనుషుల్ని రాష్ట్రం నుండి తరిమికొడదాం. ఐదేళ్లలో ఎవరికైనా ఉద్యోగాలొచ్చాయా?

ఉద్యోగాల గురించి అడిగితే మటన్ షాపులు, ఫిష్ మార్టుల్ని చూపిస్తున్నాడు. వాలంటీర్ ఉద్యోగాలంటున్నాడు. నేను లక్షల రూపాయల ఐటీ ఉద్యోగాలు కల్పిస్తే.. జలగ వచ్చి రూ.5వేల వాలంటీర్ ఉద్యోగాలు అంటున్నాడు. జాబు కావాలంటే బాబు కావాలి. మన ప్రభుత్వం వస్తేనే యువతకు ఉద్యోగాలొస్తాయి. అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీపై పెడతాను. జాబ్ క్యాలెండర్ ఇస్తా. పరిశ్రమలు తీసుకొస్తా. ప్రతి ఒక్కరికీ మెరుగైన ఉపాధి కల్పించే బాధ్యత నేను తీసుకుంటాను. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలిచ్చి, అంత వరకు నిరుద్యోగ భృతి అందిస్తా. యువతను నైపుణ్యాభివృద్ధికి వీలుగా జనగణన నిర్వహించాలి. వారు ఎంపిక చేసుకున్న రంగంలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించే బాధ్యత నేను తీసుకుంటాను. యువత భవిష్యత్తు బంగారు మయం కావాలంటే.. కూటమి అధికారంలోకి రావాలి.

### ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ

డోన్‌లో అన్ని రకాల ఉద్యోగులున్నారు. వారిలో ఏ ఒక్కరికైనా గత ఐదేళ్లలో న్యాయం జరిగిందా? ఉద్యోగుల పాలిట రాక్షసుడిలా జగన్ తయారయ్యాడు. ఏ ఉద్యోగికి స్వేచ్ఛ లేదు. సీపీఎస్ రద్దు హామీ ఏమైంది జగన్ రెడ్డీ? నేను హామీ ఇస్తున్నా.. సీపీఎస్ విషయంలో ప్రత్యేక విధానం రూపొందించి ఉద్యోగులకు న్యాయం చేస్తాను. డీఏ సకాలంలో ఇచ్చిన దాఖలాలు లేవు. పోలీసులకు డీఏ గానీ, పీఆర్సీ గానీ ఇచ్చారా? 2014లో విభజన సమయంలో ఎన్నో ఆర్థిక కష్టాలున్నా తెలంగాణతో సమానంగా 43శాతం ఫిట్ మెంట్ ఇచ్చాం.

కానీ, జగన్ రెడ్డి ఐదేళ్లుగా ఫిట్ మెంట్ ఇవ్వకపోగా ఎగ్గొట్టాడు. రివర్స్ పీఆర్సీ తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఉద్యోగులంతా సమైక్యంగా ఉండాలి. టీచర్లను మద్యం షాపుల దగ్గర కాపలా పెట్టిన జగన్ రెడ్డికి బుద్ధి చెప్పాలి. పీఆర్సీ ఇచ్చి ఉద్యోగులకు న్యాయం చేసే బాధ్యత నేను తీసుకుంటాను. ప్రతి ఒక్కరూ గౌరవ ప్రదంగా పని చేయడానికి అవసరమైన వాతావరణం కల్పిస్తాను. పెన్షనర్లకు గత ఐదేళ్లలో ఎప్పుడైనా ఒకటో తేదీన పెన్షన్ వచ్చిందా? ఉద్యోగులకు రూ.25 వేల కోట్లకు పైగా బకాయిలు పెట్టాడు. ఉద్యోగులందరికీ న్యాయం చేసే బాధ్యత నాది. పీఆర్సీ, పెన్షన్ సకాలంలో ఇచ్చి అండగా నిలుస్తాను. సంపద సృష్టించడం నాకు వెన్నతో పెట్టిన విద్య. ఆ సంపదను అందరికీ పంచే బాధ్యత నేను తీసుకుంటాను.

### ఐదు కోట్ల మందికి న్యాయం చేసే బాధ్యత తీసుకుంటా

నాకు విశ్వసనీయత లేదని, నేనేమీ చేయలేదని ఈ జగన్ రెడ్డి చెబుతున్నాడు. మిస్టర్ జగన్ రెడ్డీ.. ఒకసారి హైదరాబాద్ వెళ్లి అడిగి చూడు. నా విశ్వసనీయత ఏంటో నా విజన్ ఏంటో. ప్రజా వేదిక వద్దకో, పోలవరం వద్దకో అమరావతి వద్దకో పోయి అడుగు నీ విశ్వసనీయత ఏంటో. నీ విజన్ ఏంటో. నీ విధ్వంసపు పాలన గురించి చెబుతారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేస్తే సిగ్గేయడం లేదా? ప్రతి వ్యక్తికీ ఒక పేరు ఉంటుంది. అడ్రస్ ఉంటుంది. మరి మన రాష్ట్రానికి అడ్రస్ ఏదంటే సమాధానం లేదు.

రాజధాని లేని రాష్ట్రంగా మార్చిన దుష్టుడు ఈ జగన్ రెడ్డి. ఐదు కోట్ల మందికి అండగా నిలిచి, న్యాయం చేసే బాధ్యత నేను తీసుకుంటాను. బీసీలు తెలుగుదేశం పార్టీకి కంచుకోట. జయహో బీసీ నినాదంతో ముందుకు వెళ్తున్నా. బీసీలందరికీ న్యాయం చేసే బాధ్యత నాది. బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ ప్రకటించాను. ఐదేళ్లలో రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేసి బీసీలకు స్వయం ఉపాధఇ కల్పిస్తాను. స్వయం ఉపాధి రుణాలు, ఆదరణ పథకంతో ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తాను.

చేతి వృత్తుల్లో ఆధునిక పద్ధతులు తీసుకొచ్చి ఆర్థికంగా సస్థిరపడేలా ప్రోత్సహిస్తాను. కర్నూలు పార్లమెంటు అభ్యర్థిగా కురుబ వర్గానికి చెందిన వ్యక్తిని నిలబెట్టాను. ఇద్దరు ఎమ్మెల్యేలుగా బోయలు, ఒక ఈడిగ సోదరుడు, ఒక లింగాయత్ వర్గాలకు అవకాశం కల్పించాను. మాదిగలకు రెండు ఎమ్మెల్యే



సీట్లు కేటాయించి సామాజిక న్యాయానికి పెద్దపీట వేశాను. కానీ, జగన్ రెడ్డి సామాజిక విధ్వంసానికి తెరలేపాడు. కోట్ల కుటుంబం నుండి, బైరెడ్డి కుటుంబం నుండి అభ్యర్థులుగా ఉన్నారు. అన్ని వర్గాలకు అండగా నిలిచాం.

### నన్ను నమ్మినవాళ్లను వదులుకోను

మొన్నటివరకు పని చేసిన ధర్మవరం సుబ్బారెడ్డికి అనివార్య కారణాలతో సీటు ఇవ్వలేకపోయాను. కానీ, సుబ్బారెడ్డికి అండగా నిలిచి న్యాయం చేసే బాధ్యత నాది. సూర్యప్రకాశ్ గెలుపు కోసం సుబ్బారెడ్డి వర్గం పని చేయాలి. నాతో కలిసి పని చేసిన వ్యక్తిని ఎప్పుడూ వదులుకోను. ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు ప్రతి ఒక్కరినీ కలవండి. దళితులకు జగన్ రెడ్డి చేసిన అన్యాయాన్ని వివరించండి. ఏ, బీ, సీ, డీ వర్గీకరణతో మాదిగలకు న్యాయం చేసే బాధ్యత నేను తీసుకుంటాను.

సమయం లేదు మిత్రమా.. గడపగడపకూ వెళ్లాలి. జగన్ రెడ్డి చేసిన దగాను వివరించండి. ప్రతి దళిత సదరుడికి అండగా నిలుస్తా. మాల మాదిగలకు న్యాయం చేసితీరుతాను. రాయలసీమలో బలిజలకు న్యాయం చేసింది కూటమి మాత్రమే. జగన్ రెడ్డి హడావుడి చేయడం తప్ప ఒక్క సీటు ఇవ్వలేదు. బలిజలు అధికంగా ఉండే తిరుపతి, రాజంపేట సీట్లు బలిజలకే ఇచ్చిన ఘనత కూటమిది. సామాజిక న్యాయానికి పెద్దపీట వేసింది కూటమే. సామాజిక వర్గాలకు న్యాయం చేసిన కూటమిని గెలిపించుకోవాలి. కర్నూలు ఎంపీ సీటును వైశ్య సోదరుడికి ఇచ్చాం. మన కూటమి అభ్యర్థులు గెలవాలి. లేకుంటే వారికి కప్పం కట్టడానికి మన ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితి దాపురిస్తుంది.

### సూపర్-6 పథకాలతో మారనున్న జీవితాలు

నేను ఎప్పుడూ ఆడబిడ్డల పక్షపాతిని అని చాలా మంది చెబుతారు. ఆస్తిలో సమాన హక్కు కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ. చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వకుండా మెడపట్టి గెంటేసిన నాయకుడు ఈ జగన్ రెడ్డి. తల్లికి అన్నం పెట్టకుండా తరిమేసినోడు ఈ జగన్ రెడ్డి. గతంలో డ్వాక్రా పెట్టాం. ఉద్యోగాలు, విద్యలో రిజర్వేషన్లు కల్పించాను. మహాశక్తి పథకంలో భాగంగా మహిళలకు 4 కార్యక్రమాలు రూపొందించాను. ఆడబిడ్డ నిధితో ప్రతి ఆడబిడ్డకూ నెలకు రూ.1500 చొప్పున ఏటా రూ.18 వేలు ఎంత మంది ఉంటే అందరికీ ఆర్థిక సాయం అందిస్తాను. తల్లికి వందనం కింద ప్రతి బిడ్డకూ రూ.15 వేలు చొప్పున అందిస్తాను.

ఎంత మంది పిల్లలున్నా అందరినీ చదివించే బాధ్యత నేను తీసుకుంటాను. గతంలో దీపంతో ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చాను. అధికారంలోకి రాగానే ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తాను. ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తాను. మా ఆడబిడ్డల్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లే వాహనానికి నేడే డ్రైవర్. ప్రతి మహిళ తాను ఆర్థికంగా స్థిరపడేలా చేసే బాధ్యత నాది. డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తాను. ప్రతి ఆడబిడ్డ ఆ ఇంటికి ఆర్థిక మంత్రిగా ఉండాలి.

### ముస్లింలకు అండగా ఉంటా

డోన్‌లో ముస్లిం మైనార్టీ సోదరులు ఎక్కువగా ఉన్నారు. బీజేపీతో కలిలి మసీదులు కూల్చేస్తానని బుగ్గన కథలు చెబుతున్నాడు. మైనార్టీలకు న్యాయం చేసింది నేనే. ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు చేసింది, ఉర్దూను రెండో భాషగా గుర్తించింది తెలుగుదేశం పార్టీ. దుకాన్ మకాన్, దుల్హన్ లాంటి పథకాలు తెచ్చింది తెలుగుదేశం పార్టీ. రంజాన్ తోఫా ఇచ్చి అండగా నిలిచాను. ఈ పథకాలన్నీ జగన్ రెడ్డి రద్దు చేసి మైనార్టీలను ఉద్ధరించానంటున్నాడు.

పార్లమెంటులో సీఏఏ, ఎన్‌ఆర్సీ బిల్లులకు మద్దతిచ్చి ఇక్కడ డ్రామాలాడుతున్నాడు. ముస్లిం మైనార్టీ సోదరులందరికీ నిత్యం అండగా నిలిచింది తెలుగుదేశమే. నంద్యాలలో వైసీపీ నాయకుల వేధింపులతో అబ్దుల్ సలాం అనే మైనార్టీ సోదరుడు తన కుటుంబంతో కలిసి రైలు కింద పడి చనిపోయారు. నందికొట్కూరులో మసీదుకు వెళ్లి వస్తున్న మహిళ బురఖా ఎత్తి అవమానించిన వారిని ప్రశ్నిస్తే చెప్పులతో కొట్టారు. అదే నేనుంటే అలాంటి వెధవల్ని మక్కెలిరగ్గొటేవాడిని.

### ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు

ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందిస్తాం. తాగు, సాగు నీటి సమస్యల్ని పరిష్కరించి చూపిస్తాను. పెన్షన్ ప్రారంభించింది తెలుగుదేశమే. రూ.200 ఉన్న పెన్షన్ రూ.2000 చేసింది నేనే. కానీ, జగన్ రెడ్డి ఐదేళ్ల పాటు ముక్కుతూ మూలుగుతూ రూ.1000 పెంచాడు. ఏప్రిల్ నుండే పెన్షన్ పెంచి రూ.4000 ఇస్తాను. మొత్తం కలిపి అందిస్తాను. కానీ, ఈ జగన్ రెడ్డి ఏమన్నాడో తెలుసా.. ఎప్పుడో ఐదేళ్ల తర్వాత రూ.500 పెంచుతాడంట. ప్రతి అవ్వ తాతకు అండగా నిలుస్తాను. పెద్ద కొడుకుగా నేనుంటాను.

ప్రతి పెన్షన్ దారుడికి ఏటా రూ.48 వేలు పెన్షన్ రూపంలో అందిస్తాను. దివ్యాంగులకు నెలకు రూ.6000 చొప్పున సంవత్సరానికి రూ.72 వేలు అందిస్తాను. సంపద సృష్టించి ఆ సంపదను ప్రజలకు పంచుతా. అంతేగానీ, ఈ జగన్ రెడ్డిలా అప్పులు చేయబోను. ప్రతి ఒక్కరిలో మనో ధైర్యం ఉన్నపుడు ఎంతటి వైకల్యమైనా మన ముందు దిగదుడుపే. దివ్యాంగులకు అవసరం మేరకు ఎలక్ట్రికల్ మోటార్ వాహనాలు అందిస్తాను. ప్రతి ఒక్కరికీ రెండు సెంట్ల ఇళ్ల స్థలం ఇచ్చి ఇళ్లు కట్టిస్తాను. పిచ్చుక గూళ్లు కట్టించి ఊళ్లు కట్టానంటూ కథలు చెబుతున్నాడు. టిడ్కో ఇళ్లకు రంగులేసుకోవడం తప్ప పేదలకు పంచకుండా పాడుబెడుతున్నాడు.

అధికారంలోకి రాగానే వాటిని పంచిపెడతాను. రోడ్లకు మహర్దశ కల్పిస్తాను. ఇసుక అందుబాటులో ఉంచి నిర్మాణ రంగాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తాను. బుగ్గన ఆర్థిక మంత్రో అప్పుల మంత్రో అర్థం కావడం లేదు. ఎప్పుడూ నియోజకవర్గంలో ఉండడూ.. సచివాలయంలోనూ ఉండడు. అప్పుల కోసం చిప్ప పట్టుకుని ఢిల్లీలో తిరుగుతుంటాడు. రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి.. తాను మాత్రం మైనింగ్ లో వేల కోట్లు వెనకేసుకున్నాడు. గజేంద్ర రెడ్డి అనే బంధువు ఏనుగులా కనిపించిన ప్రజల ఆస్తులన్నీ మింగేస్తున్నాడు. మైనింగ్, క్రషింగ్ యూనిట్లను కబ్జా చేశాడు. కర్ణాటక మద్యం తీసుకొచ్చి అమ్ముకుంటున్నాడు. డోన్ లో దోచుకున్న డబ్బుతో దేశంలో ఎక్కడెక్కడో ఆస్తులు కూడబెట్టుకుంటున్నాడు.

### మైనింగ్ వ్యాపారులకు అండగా ఉంటా

హంద్రీనీవా నీరు నియోజకవర్గానికి తీసుకొచ్చి సాగు నీటి సమస్య పరిష్కరిస్తా. సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ అందించి హార్టీకల్చర్ ను ప్రోత్సహిస్తాను. అరటికి హబ్ గా డోన్ ను మారుస్తాను. పంటలకు గిట్టుబాటు ధరలు పొందేలాచర్యలు తీసుకుంటాను. కలర్ స్టోన్ పాలిషింగ్ పరిశ్రమకు రాయల్టీ తగ్గిస్తా. వేధింపులు లేకుండా చేసి చూపిస్తాను.

ధర్మవరం సుబ్బారావు హామీ మేరకు ప్రతి ఒక్కరికీ సెంటున్నర స్థలం కేటాయించి ఇల్లు కట్టిస్తాను. జల దుర్గాన్ని మండలంగా చేస్తాను. యువగళంలో ఇచ్చిన హామీ మేరకు గుండాల లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేస్తాను. అధికార పార్టీ నేతల కాల్ మనీ వ్యాపారాలను అరికడతాను. 600 మంది పాణ్యం సిమెంటు కార్మికులు ఉపాధి లేక రోడడ్డున పడ్డారు. వారందరికీ అండగా నిలుస్తాను. 13వ తేదీన మనం నొక్కే బటన్ నొక్కుడుకు జగన్ రెడ్డికి దిమ్మతిరిగిపోవాలి. సూర్యప్రకాశ్ రెడ్డి కోసం ఒక బటన్, బైరెడ్డి శబరి కోసం మరో బటన్ నొక్కాలి. వీరి గెలుపు చూసి జగన్ రెడ్డికి వెన్నులో వణుకు పుట్టాలి." అని చంద్రబాబు నాయుడు అన్నారు.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144